పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)   మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01   సంచిక : 114   CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)   ఆదివారం 26-7-2026   పేజీలు 12   వెల 5/-

## నల్లగొండ చెరువుగట్టులో భారీ అగ్నిప్రమాదం..

### 10కి పైగా దుకాణాల దగ్ధం



**నల్లగొండ, జూలై 25: మీడియా టుడే**
జిల్లా పరిధి చెరువుగట్టు ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుట్ట కింద ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు మరింత తీవ్రరూపం దాల్చి.. 10కి పైగా దుకాణాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు చేపట్టారు. ప్రారంభంలో చిన్న స్థాయిలో కనిపించిన మంటలు కొద్ది నిమిషాల్లోనే సమీపంలోని దుకాణాలకు వ్యాపించాయి. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతో మంటలు మరింత ఉద్ధృతంగా మారాయి. సిలిండర్ల పేలుడు శబ్దాలతో స్థానికులు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో దుకాణాల్లో ఉన్న సరుకులు, ఫర్నిచర్, ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోవడంతో వ్యాపారులకు భారీగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. అయితే ప్రమాద సమయంలో దుకాణాల్లో ఉన్నవారు వెంటనే బయటకు రావడంతో ప్రాణనష్టం తప్పింది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు, అధికారులు విచారణ ప్రారంభించారు.

# గత పది రోజులుగా ఎంతో కలత చెందాను

### యువత దుష్ప్రచారాల వలలో పడొద్దు

### దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వొద్దనే రాజీనామా.. ఎక్స్‌లో ప్రధాన్

### ఎక్స్‌లో యువతకు ధర్మేంద్ర ప్రధాన్ బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ, జూలై 25 మీడియా టుడే**
కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి ?రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన భావోద్వేగాలను దేశ యువతతో పంచుకున్నారు. ఈ మేరకు వారిని ఉద్దేశిస్తూ రాసిన లేఖను ట్విటర్ ద్వారా పంచుకున్నారు. గత 10 రోజులుగా జరుగుతున్న పరిణామాలను చూసి తన మనసు తీవ్రంగా కలత చెందిందని ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు. రాజీనామా తన వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేశారు. దేశ యువతను అపోహలు, దుష్ప్రచారాల వలలో చిక్కుకోనివ్వనని, ఇదే తన సంకల్పమని ప్రకటించారు. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా ఏర్పడిన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ ప్రయోజనాలకు వినియోగించుకోకుండా చూడాలన్న ఉద్దేశంతో, దేశ ఐక్యత నిలకడగా ఉండాలనే ఆకాంక్షతో, దేశంలోని ఒక్క విద్యార్థి భవిష్యత్తు కూడా చట్టపరమైన చిక్కుల్లో పడకూడదనే లక్ష్యంతో,విద్యార్థులు తమ సమయాన్ని చదువుకే కేటాయించి, కెరీర్ నిర్మాణంపై దృష్టి పెట్టాలన్న ఆలోచనలతో మంత్రి పదవికి రాజీనామా చేశానని వివరించారు. దేశ ప్రజాస్వామ్య శక్తిపై ఎల్లప్పుడూ అచంచలమైన విశ్వాసం కలిగి ఉన్నానని తెలిపారు. దేశ యువత ఆశయాలు, కలలు, ఆకాంక్షల పట్ల తనకు అపార గౌరవం ఉందన్నారు. యువత కేవలం దేశ భవిష్యత్తు మాత్రమే కాదని, వికసిత భారత్ నిర్మాణానికి వారే ప్రధాన శిల్పులని చెప్పారు. యువశక్తే భారత్‌కు అసలైన బలమన్నారు. మే 3న జరిగిన నీట్ పరీక్షలో అక్రమాలు బయట పడ్డాయని, కేంద్రం వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తును సీబీఐకి అప్పగించిందని చెప్పారు. నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్ష తేదీని ప్రకటించి, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో జూన్ 21న నీట్‌ను నిర్వహించామని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్షను సీబీటీ విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నీట్ లీకేజీ ఘటనకు మొదటి రోజు నుంచే బాధ్యత వహించానన్నారు. ఈ పరిస్థితి నుంచి ఎప్పుడూ వెనకడుగు వేయలేదని స్పష్టం చేశారు. జూలై 16న ప్రకటించిన నీట్ ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని, అనేక మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులు విజయం సాధించారని చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా విద్యా సంస్కరణల కోసం అంకితభావంతో పని చేశానని ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు. ప్రధాని మోదీ తనపై ఉంచిన విశ్వాసం, నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దేశానికి సేవ చేసేందుకు ఎప్పటికీ అంకితభావంతో సిద్ధంగా ఉంటానని ప్రకటించారు.



# మోదీ దిగిపోయే సమయం వచ్చింది

## విద్యార్థులు ధైర్యంగా నిలిచి పోరాడారు

### దాడులపై మోదీ క్షమాపణ చెప్పాల్సిందే!

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జూలై 25: మీడియా టుడే**
దేశంలో విద్యావ్యవస్థ పునర్నిర్మాణం దిశగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో అడుగు పడిందని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, మోదీ ప్రభుత్వాన్ని దింపేసే సమయం వచ్చిందని వ్యాఖ్యానించాయి. ప్రజల ముందు ప్రభుత్వం తల వంచాల్సిందేనని స్పష్టం చేశాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన దాడుల పట్ల ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశాయి.

**విద్యార్థుల పోరాటం గొప్పది..**
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కేవలం ప్రారంభం మాత్రమేనని, అయినా దేశ విద్యావ్యవస్థను పునర్నిర్మించుకునే దిశగా పెద్ద అడుగు అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం కోసం దేశ భవిష్యత్తు కోసం ధైర్యంగా నిలబడి పోరాడారని విద్యార్థులను అభినందించారు. అణచివేత, ఒత్తిళ్ల మధ్య కూడా వారు వెనక్కి తగ్గకుండా నిలబడటం గొప్ప విషయమన్నారు. విద్యార్థులపై దాడి చేసినవారిపై చర్యలు చేపట్టడం, విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పడమనే రెండు డిమాండ్లు పెండింగ్‌లోనే ఉన్నాయని చెప్పారు. విద్యార్థులపై హింసకు, పెల్లెట్ గన్స్ వంటి ప్రాణాంతక ఆయుధాల వినియోగానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షానే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడారు. "విద్యార్థుల ఉద్యమం బీజేపీ-ఆర్ఎ?సఎ?సలకు గట్టి హెచ్చరిక. దేశాన్ని సొంత జాగీరులా పాలించాలనే ధోరణిని ప్రజలు సహించరు. అలా చేస్తే ఇప్పటి ఆందోళన కంటే పది రెట్లు పెద్ద స్థాయిలో ఉద్యమాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఒకప్పుడు భారత విద్యా వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. కానీ ఇప్పుడు దానిపై దాడి జరుగుతోంది. చెదపురుగులు చెక్కను లోపలి నుంచి తొలిచేసినట్టు ఆర్ఎ?సఎస్ మన దేశ విద్యావ్యవస్థను తొలిచేసింది. విద్యార్థుల నిరసనలు కేవలం ప్రశ్నపత్రం లీక్‌కే పరిమితం కాదు. ప్రతిపక్షం తరఫున కూడా ప్రభుత్వానికి ఒక హెచ్చరిక. మోదీ ప్రభుత్వం అణచివేసిన ప్రతి రైతు, కార్మికుడు, పేదలు, మధ్యతరగతి ప్రజలు.. అన్ని వర్గాలు కూడా ధైర్యంగా నిలబడాలి. మోదీ అనేది గతం.. విద్యార్థులు దేశ భవిష్యత్తు. గతం ఎప్పుడూ భవిష్యత్తుపై విజయం సాధించలేదు" అని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ విధ్వంసానికి, అవినీతికి, అసమర్థతకు ప్రతీకగా నిలిచిన ధర్మేంద్ర ప్రధాన్ వెళ్లిపోవడం మంచి పరిణామమని వ్యాఖ్యానించారు.

**తప్పు చేస్తే తలవంచాల్సిందే: ఖర్గే**
ఏ ప్రభుత్వమైనా సరే తప్పు చేస్తే ప్రజల ముందు తలవంచాల్సిందేనని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. విద్యార్థుల తరఫున, అవినీతి ప్రభుత్వం వల్ల పిల్లలను కోల్పోయిన కుటుంబాల తరఫున, యువత తరఫున పార్లమెంటులో, బయటా గళం విప్పిన ప్రతిపక్షాలు, ధైర్యంగా పోరాడిన విద్యార్థులు సాధించిన విజయమిదని వ్యాఖ్యానించారు. మోదీ ఇన్‌స్టాలో వీడియోలు పెట్టడం, ఫాలోవర్లు పెరిగినందుకు కృతజ్ఞతలు చెప్పడం వంటివి పక్కనపెట్టి.. మొదట విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ డిమాండ్ చేశారు.

**ఇది ప్రజాస్వామ్య విజయం: కేజ్రీవాల్**
విద్యార్థుల ఆందోళనకు మోదీ ప్రభుత్వం దిగిరావడం, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయమని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ విజయం సాధించిన యువతను అభినందించారు. ఇక ఆర్జేడీ నేత తేజస్వియాదవ్, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా తదితరులు విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ అణచివేతపై ఇది గొప్ప విజయమని అభివర్ణించారు.



**విద్యార్థులకు బాలీవుడ్ ప్రముఖుల అభినందనలు**
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నేపథ్యంలో బాలీవుడ్ ప్రముఖులు విద్యార్థులను, సీజేపీని అభినందిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. హీరోయిన్ సోనాక్షి సిన్హా.. ప్రధాన్ రాజీనామా, దీప్కే స్పందన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేస్తూ.. చప్పట్లతో కూడిన ఎమోజీని, 'భాయ్ చాలా బాగా చేశారు' అనే క్యాప్షన్‌ను జత చేశారు. ప్రియాంకా చోప్రా, విజయ్‌వర్మ, వీర్ దాస్, మలైకా అరోరా, డయానా పెంటీ తదితరులు కూడా విద్యార్థులను అభినందిస్తూ పోస్టులు పెట్టారు.

## నేడు జూరాలను తాకనున్న కృష్ణమ్మ..!

### ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి కొనసాగుతున్న వరద



**హైదరాబాద్ జూలై 25 మీడియా టుడే**
మహారాష్ట్రలోని పశ్చిమ కనుమల్లో వర్షాలతో ఎగువ కృష్ణా నదిలో వరద ప్రవాహం స్థిరంగా వస్తోంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల గేట్లను ఇప్పటికే ఎత్తగా.. శనివారం ఉజ్జయిని గేట్లు కూడా తెరుచుకున్నాయి. ఈ పరిణామాలతో రాష్ట్రంలోని జూరాల ప్రాజెక్టుకు ఆదివారం వరద చేరే అవకాశముంది. ఆల్మట్టికి ఇన్‌ఫ్లో 84,888 క్యూసెక్కులు ఉండగా.. శనివారం మధ్యాహ్నం వరకు 67,500 క్యూసెక్కుల అవుట్‌ఫ్లోను కొనసాగించిన అధికారులు సాయంత్రానికి 35 వేల క్యూసెక్కులకు తగ్గించారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 108.660 టీఎంసీలున్నాయి. దిగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టుకు 65 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతుండగా.. 8 గేట్ల ద్వారా 24,560 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 33.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 31.96 క్యూసెక్కులున్నాయి. ఇటు మహారాష్ట్రలోని బీమా నదిపై ఉన్న ఉజ్జయిని ప్రాజెక్టుకు 54,249 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో.. గేట్లను ఎత్తి 900 క్యూసెక్కులను స్పిల్‌వే ద్వారా వదులుతున్నారు. దిగువనున్న జూరాల ప్రాజెక్టుకు ఆదివారం వరద చేరే అవకాశముంది. జూరాల జలాశయంలో 9.650 టీఎంసీలకు ప్రస్తుతం 5.042 టీఎంసీల నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి వరద భారీగా వస్తేనే ఎత్తిపోతల పథకాలతో పాటు కాలువలకు నీరు విడుదలయ్యే అవకాశముంది. ఇటు కృష్ణా ఉప నది తుంగభద్రపై కర్ణాటకలో ఉన్న తుంగభద్ర జలాశయం సామర్థ్యం 105.79 టీఎంసీలు కాగా, నిలకడగా 14,281 క్యూసెక్కుల వరద వస్తుండడంతో నిల్వలు 30.38 టీఎంసీలకు చేరాయి.

**మేడిగడ్డకు 1.22 లక్షల క్యూసెక్కులు..**
మేడిగడ్డ బ్యారేజీకి ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం వరకు 22 వేల క్యూసెక్కులున్న ఇన్‌ఫ్లో శనివారం సాయంత్రానికి 1.22 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతోందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 2.7 మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవాహం ఉన్నట్టు వెల్లడించారు.

## కుటుంబానికి అమ్మే సీఈవో

### మంచి పుస్తకాలే వ్యక్తిత్వ వికాసానికి పునాది: గవర్నర్ శుక్లా

**హైదరాబాద్, జూలై 25 మీడియా టుడే**



కుటుంబాన్ని సమర్థవంతంగా నడిపించే తల్లే కుటుంబానికి నిజమైన సీఈవో అని గవర్నర్ శివప్రతాప్ శుక్లా వ్యాఖ్యానించారు. ఇదే భావనతో రచయిత భోగాడి ఉదయమూర్తి రాసిన 'ద సీఈవో షీ నెవర్ న్యూ షీ వాజ్' పుస్తకం సమాజానికి స్ఫూర్తినిచ్చే ఆలోచనను ముందుకు తెచ్చిందని కొనియాడారు. లోక్‌భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఆ పుస్తకావిష్కరణ కార్యక్రమంతో పాటు హైదరాబాద్ స్టార్టప్ ఎకో సిస్టమ్స్ అవార్డ్స్-2026 ప్రధానోత్సవంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి పుస్తకాలు వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచనల పరిపక్వతకు దోహదపడతాయన్నారు. పుస్తకం హస్తభూషణం అనే భావనను నేటి తరం అలవరచుకోవాలని, సోషల్ మీడియాలో చెడు వైపు వెళ్లే బదులు మంచి పుస్తకాలను చదవాలని సూచించారు. హైదరాబాద్ స్టార్టప్ ఎకో సిస్టమ్స్ అవార్డ్స్‌లో భాగంగా... వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 16 మందికి గవర్నర్ అవార్డులు అందజేశారు.

# 21 ఏళ్లకే చట్టసభలకు!

- జెన్ జీకి పోటీ చేసే అవకాశం కల్పించాలి.. వారి గళం చట్టసభల్లో వినిపించాలి - అసెంబ్లీలో తీర్మానం చేసి పంపుతాం
- వచ్చే సమావేశాల్లోనే దీనిపై చర్చిస్తాం - బిల్లును పార్లమెంటులో ఆమోదించేలా కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది
- ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమే - కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం రేవంత్

**హైదరాబాద్, జూలై 25 మీడియా టుడే**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. యువతకు సంబంధించి ఓ కీలక ప్రకటన చేశారు. దేశంలో 21 ఏళ్లు నిండిన యువతకు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం కల్పించాలని అన్నారు. వారిని చట్టసభలకు పంపించే బా?ధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ మేరకు 21 ఏళ్లు నిండిన యువతకు చట్టసభల్లో అవకాశం కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ఆగష్టు మొదటివారంలో అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటుచేసి.. ఈ అంశంపై చర్చించి, తీర్మానం చేసి ప్రధాని మోదీకి పంపిస్తామన్నారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన దాడి, కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శనివారం రాత్రి నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంఘీభావ కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. "మీ సమస్యలను మీరే చెప్పుకొనేందుకు, మీ గళం వినిపించేందుకు, సమస్యలను లేవనెత్తేందుకు లోక్‌సభ, రాజ్యసభలో యువత కు అవకాశం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేస్తాం.



# శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరం లో 28న గురు పౌర్ణమి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జులై 25 :** ఆర్మూర్ పట్టణంలో ఈనెల 28వ తేదీ మంగళవారం రోజున గురుపౌర్ణమి సందర్భంగా సుప్రసిద్ధ దేవస్థానం సిద్దులగుట్ట ఆర్మూర్ వద్ద నిర్మించిన తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరం వద్ద అత్యంత ఘనంగా గురు పౌర్ణమి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని పి.ఎస్.ఎస్.ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డి తెలిపారు.మంగళవారం ఉదయం 7 గంటల నుండి బుధవారం ఉదయం 7 గంటల వరకు 24 గంటల పాటు అఖండ ధ్యాన జ్ఞాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వాములు మహనీయుల యొక్క ధ్యాన జ్ఞాన సందేశాలు, అఖండ ధ్యానము, గురుపౌర్ణమి వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు సీనియర్ మాస్టర్ల ధ్యాన అనుభవాలు నిర్వహించడం జరుగుతాయని ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి జ్ఞాన దాతలుగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ కేదానంద స్వాములు, గీత విజన్ వ్యవస్థాపకులు శ్రీ స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి స్వాముల వారు, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సెక్రెటరీ బ్రాహ్మణ రత్న శ్రీ మారం శివప్రసాద్, బ్రహ్మర్షి ప్రేమ్ నాథ్, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు దామోదర మహస్వామి, ఆర్మూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి మరియు ఇతర మాస్టర్లు హాజరవుతున్నారని ఈ కార్యక్రమాన్ని సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వచ్చిన వారందరికీ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం ధ్యానామృతం సాయంత్రం అల్పాహారం అందించడం జరుగుతుందని సాయి కృష్ణారెడ్డి తెలిపారు.

# ఆయుధ నైపుణ్యంతో ప్రజల భద్రతకు మరింత భరోసా కల్పిద్దాం

## వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 25**

వార్షిక ఫైరింగ్‌లో సిబ్బందితో కలిసి ఆయుధ నైపుణ్యాన్ని పరీక్షిం చుకున్న ఎస్పీ జిల్లాలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ఫైరింగ్‌లో ప్రతిభ కనబర్చిన అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆయుధాల వినియోగంపై సంపూర్ణ అవగాహన, నైపుణ్యం అత్యంత అవసరమని, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, వృత్తిపరమైన నైపుణ్యాలతో సేవలందించడం ద్వారానే పోలీసుశాఖ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి 10వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లో వనపర్తి జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన రెండు రోజుల వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని అదనపు ఎస్పీ, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఆయుధాలతో ఫైరింగ్ నిర్వహించి తమ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు.శిక్షణలో భాగంగా విధుల్లో వినియోగించే ఆయుధాలతో ప్రతి పోలీసు అధికారి, సిబ్బందికి పది రౌండ్ల ఫైరింగ్ చేసే అవకాశం కల్పించారు. ఫైరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో కూడా ఇదే నైపుణ్యాన్ని కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ వద్ద ఉన్న ఆయుధాల పనితీరు, వినియోగ విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఆయుధాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ సక్రమ స్థితిలో ఉంచాలని ఆదేశించారు.విధి నిర్వహణలో శారీరక దృఢత్వం ఎంతో కీలకమని, అందుకే ప్రతి పోలీసు ప్రతిరోజూ వ్యాయామాన్ని జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. మంచి ఆరోగ్యం, మానసిక స్థైర్యం, అప్రమత్తతతో పనిచేస్తేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలమన్నారు.చెడు వ్యసనాలు, చెడు స్నేహాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, పోలీసుశాఖ గౌరవానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. ప్రతి పోలీసు నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వ్యక్తిగత, కుటుంబ, విధి నిర్వహణ లేదా ఆరోగ్య సంబంధిత సమస్యలు ఎదురైనా వాటిని దాచిపెట్టకుండా



వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అలాగే ప్రతి పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, తెలంగాణ పోలీసుశాఖకు, వనపర్తి జిల్లా పోలీసులకు మరింత మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో సేవలందించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వినోద్, జిల్లా పోలీసు అధికారులు, ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జరిగే" జైల్ భరో"ను జయప్రదం చేయండి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి : మాటూరి బాలరాజు






**మీడియా టుడే వలిగొండ జూలై : 25** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10వ తేదీన జరుగు "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు. శనివారం రోజు మండల కేంద్రంలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి ల అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ విధానాలు-పర్యవసనాలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ లో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా ,కార్మిక,రైతు, కూలీలకు వ్యతిరేకంగా విధానాలను అనుసరిస్తుందన్నారు. అందులో భాగంగానే లేబర్ కోడుల అమలు కు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసిందని, విద్యుత్ సవరణ బిల్లు 2025 విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారన్నారు. రోజువారి పని దినాన్ని ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చిందన్నారు, సమ్మె హక్కును కాలురాస్తూ ఆంక్షలు విధించారని కార్మిక సంఘాల గుర్తింపు రిజిస్ట్రేషన్ కష్టతరం చేశారని ఉద్యోగ భద్రతను పాత్ర వేశారని విమర్శించారు. భారతదేశంలో ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ లకు వస్తుండగా కనీస మద్దతు ధరలు అమలు జరుపకపోవడం వల్ల రైతులకు ఏటా రూపాయలు 4 లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని అనేక సంవత్సరాలు నుంచి కొట్లాడుతున్న కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో ఏర్పడిన మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా పథకం పేరును మారుస్తూ రాష్ట్రాలపై 40% నిధుల భారాన్ని మోపుతుందన్నారు. ఇలాంటి కార్మిక, రైతు ,వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమాన్ని ఆగస్టు 10వ తేదీన నిర్వహించడం జరుగుతుందని , ఆగస్టు 6న వలిగొండలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, కలుకూరి రామచంద్రర్, ఐద్వా మండల కార్యదర్శి బూడిద మనమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, సిఐటియు వివిధ రంగాలకు చెందిన నాయకులు హమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు జన్ని జంగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి, మండల నాయకులు చేగురి నగేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మల్ల బీరప్ప, పోలెపాక శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కల్వూరి ముత్యాలు, మద్దెల శంకరయ్య, కొండూరు సత్తయ్య, గంగాపురం వెంకటేశం, ఉండాడి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం, ఆర్థిక భద్రతపై పోలీస్ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలి

## అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**మెదక్ మీడియా టుడే జూలై 25:**

పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్‌తో పాటు ఆర్థిక భద్రతపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పరేడ్‌లో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి పోలీస్ ఉద్యోగి రోజూ కనీసం 30 నిమిషాల సమయాన్ని ఆరోగ్యం, శారీరక దృఢత్వం కోసం కేటాయించాలని సూచించారు. విధుల్లో సమర్థవంతంగా పనిచేయాలంటే ఫిట్‌నెస్ అత్యంత అవసరమని పేర్కొన్నారు.బెట్టింగ్ యాప్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని హెచ్చరించిన అదనపు ఎస్పీ, వాటి వల్ల ఆర్థికంగా తీవ్ర నష్టాలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత, కుటుంబ, ప్రయాణ వివరాలు వంటి సున్నితమైన సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. ఇలాంటి సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు నకిలీ గుర్తింపులతో (ఇంపర్సనేషన్) సహా వివిధ సైబర్ నేరాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని తెలిపారు.హోంగార్డు సిబ్బందికి కూడా కొన్ని బ్యాంకుల ద్వారా ప్రమాద బీమా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ, పోలీస్ శాలరీ ప్యాకేజీలు, బీమా పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.కష్టపడి సంపాదించిన ఆదాయంలో కొంత మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్స్ వంటి సరైన పెట్టుబడి మార్గాల్లో పెట్టుబడి పెట్టి,



ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ కుటుంబ భవిష్యత్తును భద్రపరచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి విద్య లక్ష్యంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల

## నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 25:** విద్యకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే స్థాయి విద్యను అందుకునేలా అన్ని చర్యలు చేపడుతున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.శనివారం రామా యంపేట పట్టణంలో సుమారు ?200 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పాఠశాల నిర్మాణ మ్యాప్‌ను



పరిశీలించి, నిర్మాణ విధానాలు, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేలాది మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేసేలా ఆధునిక వసతులతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతోందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ఏమాత్రం రాజీ పడకుండా, అవసరమైతే అదనపు కార్మికులను నియమించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు.అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో భవన నిర్మాణ పనులు చేపట్టి, పటిష్ట కార్యాచరణతో వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ పరిశీలనలో (జుÕ×ణజ) విద్య మరియు సంక్షేమ మౌలిక సదు పాయాల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, రామాయంపేట తహసీల్దార్ రజని, సీఎంఓ రాజు, గణాంక అధికారి నవీన్, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏఈ సఫీ తదితరులు పాల్గొన్నారు.

# పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 25 న్యూస్**

ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి రుక్మమ్మ అకాల మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రుక్మమ్మ గారి భౌతికకాయానికి నివాళులర్పించిన అనంతరం పట్నం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్‌బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, ఉప్పుగూడ గ్రామ సర్పంచ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "శ్రీమతి రుక్మమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి మరణం పట్నం కుటుంబానికి తీరని లోటు. ఈ విషాద సమయంలో మహేందర్ రెడ్డి గారు, నరేందర్ రెడ్డి గారు మరియు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

# డొమినిక్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ మండల్ ( మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 25 న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని నాదరగుల్‌లో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న డొమినిక్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా డొమినిక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు ధైర్యం చెప్పడంతో పాటు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు బంగారి అశోక్, నిరుడు శ్రీరాములు, వెంకటేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలనలోనే దేశాభివృద్ధి

## బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్ రెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 25 న్యూస్,**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన చట్టాలు, తీసుకున్న నిర్ణయాల వల్లే దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్ రెడ్డి కొనియాడారు. దేశ వ్యతిరేక శక్తులు అప్రజాస్వామికంగా మోదీ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని, ఇవి సిగ్గుచేటని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. భారతదేశ నవనిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ సమగ్ర వికాసానికి బీజేపీ డబల్ ఇంజన్ ప్రభుత్వం ఎంతైనా అవసరమని శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ రక్షణకు, నిరంతర ప్రగతికి బీజేపీ ప్రభుత్వమే శ్రీరామరక్ష అని, దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు సత్యప్రకాశ్ సింగ్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండ్యాల గ్రామంలో పర్యటించిన కిచ్చెన్న

## SIR - ఎన్యుమరేషన్ ఫారమ్స్ జాబితా పరిశీలన

## BLA\ నుంచి ఓటర్ల అప్ డేట్ ప్రక్రియను తెలుసుకున్న KLR

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 25 న్యూస్,**



ఆగస్టు 3న ూ×= ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ ముగుస్తున్నందున్న ప్రతీ గ్రామాన్ని జల్లెడపతున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ూ×=లో 100శాతం ఓటర్ల జాబిత అప్ డేట్ కావాలని దీూలకు, పార్టీ నూతన అధ్యక్షులకు, సర్పంచ్ లకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఖూ= పలు సూచనలు చేశారుగత ప్రభుత్వ హయాంలో చేసిన దొంగఓట్లను ఏరిపారేయాలని పిలుపునిచ్చారు. పట్టణం -- సొంతూరులో ఏదోఒక చోట మాత్రమే ఓటు ఉండాలని మరోసారి సూచించారు. చనిపోయిన వారి వివరాలను సైతం నమోదు చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ఓట్లు తొలగించేందుకు దీజీూ కుట్రలుతెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సజావుగా కొనసాగుతుందని కిచ్చెన్నగారు చెప్పారు. ఓట్లను అస్త్రంగా చేసుకుని... హస్తం పార్టీ నేతలు, కార్యకర్తల ఓట్లను తొలగించేందుకు బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రజాస్వామ్యానికి. సంక్షేమ పథకాలకు... ఓటే వజ్రాయుధం అన్నారు. కావున ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును కాపాడుకోవాలన్నారు. మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలంటే ఇప్పుడు జరుగుతున్న ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణలో పాల్గొని దీూలకు సహకరించాలని లక్ష్మారెడ్డి -dxకోరారు.

# పట్నం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 25 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారి మాతృమూర్తి శ్రీమతి పట్నం రుక్కమ్మ గారు అనారోగ్యంతో కన్నుమూయడంతో, శాబాద్‌లోని పట్నం వారి స్వగృహానికి చేరుకున్న తీగల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రుక్కమ్మ గారి మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని పట్నం మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# గడ్డం మైక్ భద్రయ్య మృతి బాధాకరం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్**



నడిగూడెం, జూలై 25(మీడియా టుడే)–: గ్రామానికి చెందిన గడ్డం మైక్ భద్రయ్య మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు మండల కేంద్రం ని చెందిన గడ్డం మైకు భద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందిన భద్ర య్య మృతదేహం పై పూలమాల వేసి నివాళి అర్పించారు తన వృత్తిగా మైకులను పెళ్లిలకు ఇతర శు భకార్యాలకు పెడుతూ ఎంతోమందికి మైకు భద్రయ్య గా అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటారని పేద కుటుంబానికి చెందిన భద్రయ్య కుటుంబానికి అందరూ అండగా ఉండాలని కోరారు అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గడ్డంనారాయణ గడ్డం మల్లేష్ కొమరయ్య శ్రీను నాగరాజు గోపి రిక్కీ విజయ్ వెంకన్న గ్రామస్తులు తదితరులు నివాళులర్పించారు.

# అమీన్పూర్‌లో రూ.80 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఆర్ఆర్ హోమ్స్, ఎస్ఎస్ అపార్ట్‌మెంట్, దుర్గా హోమ్స్ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన**

**ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే లక్ష్యం.. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని వెల్లడి**



**అమీన్పూర్, జూలై 25 (మీడియా టుడే):**
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కాలనీల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అమీన్పూర్ డివిజన్‌లోని ఆర్ఆర్ హోమ్స్, ఎస్ఎస్ అపార్ట్‌మెంట్, దుర్గా హోమ్స్ కాలనీల్లో రూ.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పైప్‌లైన్ విస్తరణతో పాటు డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, సీసీ రోడ్ల నిర్మాణాన్ని దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి, అమీన్పూర్‌ను ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ చంద్రకళ గోపాల్, కృష్ణ, ప్రమోద్ రెడ్డి, జగదీష్, బిజిలి రాజు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, దాసు, యువ నాయకుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన సదస్సు

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా జూలై 25 :** ఆర్మూర్ పట్టణంలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ కేజీబీవీ జూనియర్ కాలేజ్ లో మత్తు పదార్థాలు (డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు తెలంగాణ కేజీబీవీ జూనియర్ కాలేజ్ లో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాల కార్యక్రమాలపై షి టీమ్ అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్, షీ టీం విగ్నేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల సాగే మేలు : AEO రమేష్

**మీడియా టుడే వలిగొండ జూలై : 25**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం రోజు రైతులకు ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై మరియు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ాజూ రమేష్ మాట్లాడుతూ రైతులు ఒక ఎకరా వరి పండించే నీటితో మూడు నాలుగు ఎకరాలు ఆరుతడి పంటలు పండించవచ్చునని తెలియజేశారు. వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, ఆముదం పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న దగ్గర వరికి బదులుగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఒక ఎకరా వరి పంటకు కావాల్సిన నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల భద్రతకు 'పోలీస్ అక్క' అండ

**పెద్ద శంకరంపేట కేజీబీవీలో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 25:**
విద్యార్థినుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి విద్యార్థినికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. పెద్ద శంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థినులు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా 'పోలీస్ అక్క'ను సంప్రదించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ నేరాలు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. పెద్ద శంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధికి కానిస్టేబుల్ గౌతమిని 'పోలీస్ అక్క'గా నియమించి, ఆమె ఫోన్ నంబర్‌ను విద్యార్థినులకు అందజేశారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్--112, సైబర్ మోసాలకు గురైతే 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలిపారు. 'పోలీస్ అక్క' కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ, వారి సమస్యలు, లక్ష్యాలను తెలుసుకుని మార్గదర్శకత్వం అందిస్తామని చెప్పారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ భద్రతపై అవగాహన కల్పించి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఎలాంటి సమస్యనైనా దాచిపెట్ట కుండా వెంటనే 'పోలీస్ అక్క'కు తెలియజేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రేణుక, సందీప్‌రెడ్డి, ఎస్ఐలు శంకర్, ప్రవీణ్‌రెడ్డి, పోచయ్య, 'పోలీస్ అక్క' గౌతమి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల. చిన్నారెడ్డి

**వనపర్తి జిల్లా మీడియా టుడే**
**ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 25**

వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపురం లో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు సిద్ధం కావాలి : రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిలెల్ల చిన్నారెడ్డి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం రైతులకు ప్రయోజనకరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జయన్న తిరుమలాపూర్ గ్రామ రైతు సభలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిలెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిలెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామంలో ఎల్‌నినో ప్రభావం, పంట మార్పిడి పై నిర్వహించిన రైతు గ్రామసభలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిలెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. డా. జిలెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం కారణంగా సంప్రదాయ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రైతులు కేవలం దిగుబడినే కాకుండా పెట్టుబడి, నీటి లభ్యత, మార్కెట్ అవకాశాలను కూడా దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం తీసుకుంటున్న అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి ద్వారా నష్టాలను తగ్గించుకోవడంతో పాటు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఏ సందేహం వచ్చినా అధికారులను సంప్రదించాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులు వినియోగిస్తే సాగు వ్యయం తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు. వర్షపు నీటిని ప్రతి గ్రామంలో సంరక్షించుకోవడం భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడుతుందని, రైతులు ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంటలు, సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా విజయవంతంగా ఎదుర్కోవచ్చని ఆయన అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు వరి కాకుండా కందులు, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయం, ఉద్యాన శాఖ అధికారుల సలహాలు తీసుకొని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని, అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. నీటి వృథాను నివారించి ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని, విద్యుత్ వినియోగంలో కూడా పొదుపు పాటించాలని సూచించారు. పంట పండించడంలో రైతులు ఎరువుల వినియోగాన్ని కూడా తగ్గించాలని, అధికంగా ఎరువుల వినియోగం వల్ల భవిష్యత్తులో భూముల సారం పై ప్రభావం పడే అవకాశం ఉందని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణం సమతుల్యత పెరిగి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, రాష్ట్ర ఎల్‌నినో కమిటీ చైర్మన్‌గా డా. జిలెల్ల చిన్నారెడ్డి ఎంపిక కావడం జిల్లాకు ఎంతో గొప్ప విషయమని అన్నారు. జిల్లాలో ఈ సారి సుమారు 34 శాతం మేర కరవు పరిస్థితులు ఉన్నాయని, సంబంధిత మండలంలో అది 40 శాతం వరకు నమోదైందని తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో వర్షాధార సాగు చేసే రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జయన్న తిరుమలాపూర్ గ్రామంలో సుమారు 3 వేల ఎకరాల్లో సాగు జరుగుతుండగా, అందులో 700 ఎకరాలు పూర్తిగా వర్షాధారంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల కంటే తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం రైతులకు ప్రయోజనకరమని సూచించారు. రాబోయే పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, సందేహాలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సూచనల మేరకు సాగు చేపట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మండల ప్రత్యేక అధికారి, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, స్థానిక గ్రామ సర్పంచ్ గోపాల్, నాయకులు యాదయ్య, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు




# సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వనమహోత్సవం



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే,**
**స్టాఫ్ రిపోర్టర్: జూలై 25.**

ఏకకాలంలో 1500 మొక్కలు నాటిన పోలీస్. కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటిన జిల్లా కలక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక కార్యక్రమాలలో పోలీస్ పాల్గొనడం అభినందనీయం. ఎల్–నినో ప్రభావంతో తక్కువ వర్షాపాతం దృష్ట నీటిఎద్దడి తట్టుకునే పంటలవైపు రైతు ఆలోచన చేయాలి. జిల్లా కలక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్.– పోలీస్ సామాజిక బాధ్యతతో పని చేస్తున్నాం.– చెట్లు, అడవుల పెంపకం వాతావరణ పరిస్థితులను అనుకూలం చేస్తాయి. ప్రజల రక్షణ, భద్రత మా ప్రథమ లక్ష్యం.లి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ఏకకాలంలో జిల్లా పోలీసు సిబ్బంది 1500 మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై, మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో ఏకకాలంలో సామూహికంగా 1500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. చెట్లు, అడవులు పెంచడం వల్ల పర్యావరణ రక్షణకు, సమృద్ధిగా వర్షాలు కురవడానికి ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి, నాటిన ప్రతి ఒక్క మొక్కను మహా వృక్షంలా ఎదిగేలా బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. పోలీసులు అత్యంత ప్రాదాన్యమైన శాంతిభద్రతల విధులతో పాటు సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయ మన్నారు. ప్రస్తుతం ఎల్–నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదు అవు తుందని నీటి ఎద్దడిని తట్టుకొని పండే పంటలవైపు రైతులు ఆలోచన చేయాలని అన్నారు. జిల్లా యంత్రాంగం లో పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖ అని పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా పనిచేస్తుంది అని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై అనేక ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి శాంతి భద్రతల రక్షణలో నిరంతరంగా కృషి చేస్తూన్నారు అన్నారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా ఎస్పీ కృషి చేస్తున్నారని జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో పోలీస్ క్యాంటీన్, పరేడ్ గ్రౌండ్, జిమ్ లాంటి వసతులు ఏర్పాటు చేశారని, ఆహ్లాదకరమైన వాతావరణ కల్పన కోసం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది అని తెలిపారు.లి జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒకేసారి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం జరిగిందని వివరించారు. జిల్లా పోలీసు శాఖ అధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటుతున్నారు అన్నారు. శాంతి భద్రతల పరరక్షణలో నిరంతరం కృషి చేస్తున్నాము అని తెలిపినారు. చెట్లు పెంచడం అడవులు పెంచడం వల్ల వాతావరణ పరిస్థితులు అనుకూలించి మంచి వర్షపాతం నమోదవు తుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువగా వర్షపాతం నమోదవు తుందని దీనికి అనుగుణంగా తక్కువ నీటితో పండే పంటలు రైతులు పండించాలని దీనిపై పోలీస్ శాఖ రైతులకు అవగాహన కల్పిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, దసఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, సిఐ లు రాజశేఖర్, వెంకటయ్య ఆర్ఎస్ఐలు సురేష్, ఎమ్. అశోక్, సాయిరాం, రాజశేఖర్, కె. అశోక్, అన్వర్, అఖిల్, ఎస్ఐ లు యాదవేందర్, మహేష్, మౌనిక, మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు



# ఉపాధ్యాయురాలిగా మారిన కలెక్టర్ ప్రతిమా సింగ్

**లికేజీబీవీ విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలు పరిశీలన**

**అన్ని కేజీబీవీల్లో కిచెన్, గార్డెన్ ఏర్పాటు చేయాలని ఆదేశం**



**మెదక్ జిల్లా మీడియా టుడే జ జూలై 25:**
విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవాటు చేసుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం చేగుంట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించి, వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ముందుగా 6వ, 7వ తరగతి విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించిన కలెక్టర్, వారు 8 వరకు గుణకార పట్టికలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న అన్ అకాడమీ తరగతులను పరిశీలించి, ఫాస్ట్ మ్యాథ్స్, గెట్ ఇట్ రైట్ పుస్తకాల ప్రాధాన్యతను వివరించారు. పోటీ పరీక్షల్లో గణితానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని, ఫాస్ట్ మ్యాథ్స్ పుస్తకంలోని అంశాలను క్రమం తప్పకుండా సాధన చేస్తే గణితంపై మంచి పట్టు సాధించవచ్చని సూచించారు. యూట్యూబ్ వీడియోల కంటే అన్ అకాడమీ తరగతులు మరింత ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. పాఠశాలలో కొన్ని కంప్యూటర్లు పనిచేయకపోవడం గమనించిన కలెక్టర్, వాటిని వెంటనే మరమ్మతు చేసి విద్యార్థులందరికీ అన్ అకాడమీ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వంటగదిని సందర్శించి, వంట సరుకులు, సిద్ధం చేసిన భోజనం, డైట్ చార్ట్ అమలు తీరును పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్యాన్ని పాటించాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజూ చదవడం ద్వారా తెలియని విషయాలపై పట్టు సాధించవచ్చని, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా అన్ని అంశాలను విద్యార్థులకు బోధించాలని సూచించారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, బీడబ్ల్యూఓ హేమాభార్గవి, ఎంపీడీవో చెన్నారెడ్డి, గణాంక అధికారి నవీన్, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో సత్యం ముదిరాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోంది: సాయిని పాపన్న**



**జగిత్యాలమీడియా టుడే జూలై 25**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే దివంగత సత్యం ముదిరాజ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సాయిని పాపన్న మాట్లాడుతూ, సత్యం ముదిరాజ్ సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బీసీ బిడ్డల సామాజిక, రాజకీయ సాధికారత కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది బీసీ యువతను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దుతూ, బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో బీసీల హక్కుల సాధన కోసం మరింత ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలగాని శ్రీనివాస్, జిల్లా యువజన అధ్యక్షులు పేరాల ధీరజ్, పెగడపల్లి మండల అధ్యక్షులు గొనె మధుకర్, ఆరె శేఖర్, జీవన్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సత్యం ముదిరాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు. ఈ మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

# ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - అమీన్ పూర్ లో రూ.80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రథమ ప్రాధాన్యత**



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియాటుడే, జూలై 25 :**
అమీన్ పూర్ పరిధిలోని ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్ పూర్ డివిజన్‌లోని ఆర్ఆర్ హోమ్స్, ఎస్ఎస్ అపార్ట్‌మెంట్, దుర్గా హోమ్స్ కాలనీలలో రూ. 80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అమీన్ పూర్ లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పైప్‌లైన్ విస్తరణ పనులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను దశలవారీగా చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతులను కల్పించి, అమీన్పూర్‌ను ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు పాల్గొని.. తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. స్థానికంగా నమోదు చేసుకునే ప్రతి ఓటు అభివృద్ధికి పునాది లాంటిదని తెలిపారు. పటాన్చెరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు చంద్రకళ గోపాల్, కృష్ణ, ప్రమోద్ రెడ్డి, జగదీష్, రాజు, చంద్రశేఖర్, రుశ్వంత్ రెడ్డి, దాసు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# విద్య, మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యం

**- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, జూలై 25:(మీడియా టుడే):**
పినపాక నియోజకవర్గంలో విద్యా సంస్థల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు మండలంలోని పలు ప్రాంతాల్లో మొత్తం రూ. 40 లక్షల అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా సమితి సింగారం అశోక్‌నగర్‌లో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న పీఎంహెచ్ హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. అనంతరం హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, వసతి గదులు తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని, హాస్టల్ నిర్వహణను మరింత మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రహరీ గోడ నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. తర్వాత మణుగూరు డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న గ్రౌండ్ లెవెలింగ్, ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన తాగునీరు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఆశ్రమ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న వసతులపై అధికారులను అడిగి తెలుసుకొని, పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు . అనంతరం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాలు, కాలనీల్లో రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా కృషి కొనసాగుతుందని చెప్పారు. సీసీ రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతతో, గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, గుమస్తాల సంఘం ప్రతినిధులు, 12వ, 14వ టైర్ యూనియన్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 25 :**
అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని మహిమ మినిస్ట్రీస్ అనాధ ఆశ్రమంలో అమీన్ పూర్ డివిజన్ బీఆర్ఎస్ యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దేవేందర్ రెడ్డి, ఆర్కల నిఖిల్ రెడ్డి, జయసూర్య, మహేష్, బోయిని సందీప్, బశెట్టి నాని, కొల్లూరి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## విట్టలేశ్వర ఆలయాలను దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే



**నిజామాబాదు జులై 25 (మీడియా టుడే ప్రతినిధి):**
ఆషాడశుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) పురస్కరించుకుని నగరంలోని నాందేవ్ వాడ, బ్రహ్మపురి లో గల విఠలేశ్వర ఆలయాలను శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహావిష్ణువు రూపం విట్టలేశ్వరుడు అన్నారు. ఏకాదశి నుంచి మహావిష్ణువు యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. హిందూ సాంప్రదాయంలో తొలి ఏకాదశికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఉపవాసం చేసి మహావిష్ణువును ఆరాధిస్తే పాపాలు తొలిగి, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు కలుగుతాయని విశ్వాసం అన్నారు. మహారాష్ట్ర లో విఠలేశ్వరుడు, రుక్మిణి దేవి ను అత్యధికంగా కొలుస్తారని, ఇందూరులోనూ మహారాష్ట్ర సాంప్రదాయం పాటిస్తారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్కాయి మహేందర్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, తదితరులు

## నేడు ములుగు జిల్లా పెరిక కుల సంఘం సర్వసభ్య సమావేశం నూతన అధ్యక్షుని ఎన్నిక

**ములుగు జిల్లా కేంద్రం ములుగు జిల్లా జులై25(మీడియా టుడే)**
ములుగు జిల్లా పెరిక కుల సంఘం (రి.నెం 766/2014) సర్వసభ్య సమావేశం ఆదివారం (ది. 26.07.2026) ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్, మసీదు పక్కన గల సన్ రైసర్స్ హైస్కూల్‌లో నిర్వహించనున్నారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు ములుగు జిల్లా కోఆర్డినేటర్ శ్రీ కీత విజయ్ కుమార్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ సర్వసభ్య సమావేశంలో ములుగు జిల్లా పెరిక కుల సంఘం నూతన అధ్యక్షుని ఎన్నికను పారదర్శకంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఘటిక విజయ్ కుమార్, వారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం పదాధికారులు హాజరుకానున్నారు. కావున ములుగు జిల్లా పరిధిలోని పెరిక కుల బాంధవులు, అభిమానులు మరియు స్వజాతీయులందరూ భారీ సంఖ్యలో, సరైన సమయానికి విచ్చేసి ఈ సర్వసభ్య సమావేశాన్ని, నూతన అధ్యక్షుని ఎన్నికను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా పెరిక కుల సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 25**
రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బండమీది ప్రభాకర్ తల్లి అకాల మరణం చెందడంతో, ఆ కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అండగా నిలిచారు. రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు బానప్పగారి నర్సారెడ్డి ఈ విషాద సంఘటనను తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నాయకుల ద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ నాయకులు, పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తుడుం శ్రీనివాస్, స్వామి, ఎర్ర సత్తయ్య, జీవన్ కుమార్, సీహెచ్ పోచయ్య, కర్రే అశోక్, బండమీది స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోరాడితే సాధించవచ్చు

**విద్యార్థుల నిరసనలతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన 'నీట్' పోరాటం**

**బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మొర్రిరాజు యాదవ్**



**జేడి మల్లంపల్లి జులై 25,(మీడియా టుడే )**
నీట్ పేపర్ లీకేజీలపై విద్యార్థులు అలుపెరుగక చేసిన నిజాయితీ పోరాటమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసిందని, లాఠీచార్జీలు, నిర్బంధాలను ఎదుర్కొని సాధించిన ఈ విజయం నిజాయితీగా పోరాడితే ఏదైనా సాధించవచ్చని నిరూపించిందని బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ మొర్రిరాజు యాదవ్ పేర్కొన్నారు; కేంద్ర ప్రభుత్వం ఇకనైనా భవిష్యత్తులో లీకేజీలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ ఘటనల వల్ల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకుని పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థులు అధైర్యపడి ప్రాణాలు తీసుకోవద్దని, నిలబడి కొట్లాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

## రింగ్ రోడ్ సెంటర్ అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్.



**అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు (మీడియా టుడే )**
అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రింగ్ రోడ్ సెంటర్‌లో జరుగుతున్న వాటర్ పైప్‌లైన్ పనుల నాణ్యతను, పనుల పురోగతిని అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పరిశీలించారు. అలాగే రింగ్ రోడ్ సెంటర్‌లో త్వరలో ఏర్పాటు చేయనున్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ స్థాపనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా రింగ్ రోడ్ సెంటర్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నాణ్యతా ప్రమాణాలతో, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, మిండా హరిబాబు, నక్క సత్యనారాయణ, బూసి పాండురంగ, అల్లాడి వెంకట రామారావు, కర్నాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## SIR ప్రక్రియలో ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన సామిడి గోపాల్ రెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 25 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్-58 పరిధిలో గల పోలింగ్ స్టేషన్లు నం. లి185, 186, 187 (లెనిన్ నగర్ -- సిర్లహిల్స్)లిలో జరుగుతున్న SIR (Special Intensive Revision) ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ఙాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T) గుమ్మల రవీందర్ రెడ్డి, సామిడి చరణ్ రెడ్డి, మట్ట సత్యనారాయణ, గండి కోట అంజయ్యతో పాటు బూత్ లెవల్ అధికారుల (BLO\T)తో కలిసి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల నుంచి పూర్తిచేసిన ఫారాల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు కావడానికి ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సమర్పించాలని ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి సూచించారు. ာ×= ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసేందుకు BLA\T, BLO\T సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు.

# అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్‌లో వివరాలను నమోదు చేసుకోండి

## తెల్లాపూర్‌లో ఎస్ఐఆర్ అవగాహన ర్యాలీకి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**తెల్లాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 25 :** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే బలమైన పునాది అని, అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ (సర్ ) ప్రక్రియలో పాల్గొని పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఏలియన్స్ స్పేస్ స్టేషన్ అపార్ట్మెంట్ సమీపంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన ర్యాలీతో పాటు ప్రచార రథాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా ఉండేలా చూసుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో ఎలాంటి అపోహలు లేకుండా..ప్రతి ఒక్కరికీ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రచార రథాలు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదు... ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల భవిష్యత్తు, సంక్షేమానికి ప్రతి ఓటు ఎంతో విలువైనది. అందుకే ప్రతి అర్హుడైన ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామి కావాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్..బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలి

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు డిమాండ్. వైరా ప్రాజెక్టు ఆయ కట్టుకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ హాజరైన రైతులు ముందుగా మధిర రింగ్ రోడ్డు నుండి ప్రదర్శనగా వచ్చి నీటిపారుదల శాఖ ఆఫీసు వద్ద రైతులు ధర్నా నిర్వహించి ప్రాజెక్టు డి ఈ నాగబ్రహ్మం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం వైరా రూరల్, టౌన్ కమిటీల పిలుపులో భాగంగా హాజరైన రైతులను ఉద్దేశించి సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాజెక్టుకు సీతారామ కాలువల ద్వారా నీరు వస్తుందని చెప్పి హడావుడిగా ప్రాజెక్టు ఆయకట్టుకు వరి పంట సాగుకు నీటిని అరకొరగా విడుదల చేసిన ప్రభుత్వం, అధికారులు, తదనంతరం ఎన్నినో ప్రభావంతో వర్షాలు పడవని చెప్పి అర్థాంతరంగా నీటిని నిలిపివేయడం వల్ల ప్రాజెక్టు పరిధిలో గల 25 వేల ఎకరాలు బీడు భూములుగా మారే పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారుల ముందుచూపు లేని అనాలోచిత నిర్ణయాల మూలంగా రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని వారు ఆవేదన వెలబుచ్చారు. ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 16. 6 ఆరుగా ఉందని, ప్రస్తుతం సీతారామ కాలువల ద్వారా నీరు కూడా ప్రాజెక్టులో వస్తున్నది కనుక ప్రభుత్వం అధికారులు స్పందించి వైరా ప్రాజెక్టు ఆయకట్టుకు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రాజెక్టులు 10,12 అడుగులు నీళ్లు ఉన్నా రాయకట్టుకు నీరు విడుదల చేసి పంటలు పండించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం సీతారామ కాలువల ద్వారా నీరు వస్తున్నది గనుక సాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదని ఆయకట్టు రైతాంగంఅభిప్రాయపడుతున్నారు కనుక సాగునీటిని విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే సాగునీటిని విడుదల చేయని పక్షంలో ఆయకట్టు పరిధిలోని వివిధ పార్టీలు రైతు సంఘాలను సమీకరించి ఉద్యమం, పోరాటాలు చేయవలసి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలా చేయని పక్షంలో రైతంగమే కదిలి స్వయంగా కాలువలకు నీటిని విడుదల చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ప్రధాన అనంతరం జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత




వహించవలసి ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, అష్ట గుర్తి సర్పంచ్ కంచర్ల అనిత సిపిఎం నాయకులు తోట నాగేశ్వరావు, మచ్చ మణి, తోట కృష్ణవేణి, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబ శివరావు,ఎస్ వెంకటరెడ్డి, ద్రోణాదుల నాగేశ్వరరావు, చిత్తారు నాగరాజు, కంచర్ల నాగేశ్వరరావు,వీసీ సత్యనారాయణ, మొత్తం మాల విజయరాజు, బాణాల కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లోగా భగత్ నగర్ దొంగలను పట్టుకోవాలి

## లేదంటే సీపీ కార్యాలయం ఎదుట ధర్నా -మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర ఆగ్రహం



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

**మీడియా టుడే , జూలై 25 :** కరీంనగర్ నగరంలో శాంతిభద్రతలు మరుగున పడ్డాయని, వరుస దోపిడీలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోక పోవడం వారి చేతగానితనానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నగరంలోని భగత్ నగర్ చౌరస్తాలో ఇటీవల దోపిడీకి గురైన మున్నాభాయ్ కుటుంబాన్ని ఆయన శనివారం పరామర్శించారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం పోలీసుల వైఫల్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా నిందితులను అరెస్ట్ చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కమిషనరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.?అప్పుడే స్పందిస్తే ఈ గతి పట్టేది కాదు, ?జూన్ నెలలోనే తమ కారు చోరీకి గురైందని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితులు ఎమ్మెల్యే గంగుల ఎదుట వాపోయారు. అప్పుడే స్పందించి కారు దొంగలను గుర్తించి ఉంటే, ఇప్పుడు ఈ భారీ దోపిడీ జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కారు ఎత్తుకెళ్లిన దుండగులే పథకం ప్రకారం ఇంటికి వచ్చి, కుటుంబ సభ్యులపై దాడి చేసి సుమారు 62 తులాల బంగారం, రూ. 25 లక్షల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితులు అనుమానిస్తున్న వ్యక్తుల సీసీటీవీ ఫుటేజీ ఫోటోలను అందించినప్పటికీ పోలీసులు నిందితులను పట్టుకోవడంలో విఫలమయ్యారని గంగుల విమర్శించారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరో ముందడుగు

## - పీహెచ్‌సీలో నూతన సౌకర్యాల ప్రారంభం- పాఠశాల సమస్యలపై ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో సమీక్ష

**భద్రాచలం/దుమ్ముగూడెం, జూలై 25(మీడియా టుడే):** మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్యా రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలం నరసాపురంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.మొదట నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఐటీసీ మిషన్ సునేహ్రా కల్ (మీఖ) ఆధ్వర్యంలో నిర్మించిన నూతన మరుగుదొడ్ల బ్లాక్‌తో పాటు వైద్య పరికరాలను ప్రారంభించి ఆసుపత్రి అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ఐటీసీ మిషన్ సునేహ్రా కల్ సంస్థ ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం, సమగ్ర గ్రామాభివృద్ధి రంగాల్లో అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో నరసాపురంలోని సూదిరెడ్డి నాగిరెడ్డి--ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మొక్కలు నాటారు. పాఠశాల మౌలిక వసతులను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు బాలుర మరుగుదొడ్ల మరమ్మతులు, తాగునీటి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా, మిషన్ భగీరథ ద్వారా నేరుగా నీటి కనెక్షన్, బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో అవసరమైన చర్యలు చేపడతామని హామీ



ఇచ్చారు.కార్యక్రమంలో నరసాపురం సర్పంచ్ కనక రత్నం, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శ్రీధర్, పీహెచ్‌సీ వైద్యాధికారి డా. శరత్, ఐటీసీ మిషన్ సునేహ్రా కల్ ప్రాజెక్ట్ మేనేజర్ జయప్రకాశ్, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ గీత ప్రవల్లిక, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ పూజారి రత్నకుమారి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తపస్ ధర్నాను విజయవంతం చేద్దాం

## వొడ్నాల.రాజశేఖర్ TPUS రాష్ట్ర అధ్యక్షులు

**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 25...** తెలంగాణ రాష్ట్రంలో పేరుకుపోయిన విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆగస్టు 1వ తేదీన ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన చలో హైదరాబాద్ మహాధర్నా ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగసమస్యల పరిష్కారం కొరకు మండల స్థాయిలో నిరసనలు,జిల్లా కేంద్రాలలో ధర్నాలు రాష్ట్రవ్యాప్తంగా చేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి సానుకూల పరిష్కారాలు దొరకనందున ఆగస్టు 1వ తారీఖున ఇందిరాపార్క్ వద్ద ధర్నాను చేయనున్నామని శనివారం ఇందూరు జిల్లా కేంద్రానికి వచ్చిన



సందర్భంగా చెప్పారు. ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సి, ఆరు డిఏలు, 2003 డిఎస్సి వాళ్ళకు,అలాగే మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా సిపిఎస్ రద్దు, అపరిమిత వ్యయంతో కూడిన హెల్త్ కార్డులు,317 జీవో బాధితులకు సొంత ప్రాంతాలకు బదిలీలు,సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత,పని భారం తగ్గింపు, బదిలీలు, పదోన్నతులు, పెండింగ్ బిల్లుల విడుదల,పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల గ్రాడ్యుటీ చెల్లింపులు.జీవో నెంబర్ 25 ద్వారా సర్దుబాటు చేసే ఉపాధ్యాయుల వల్ల ప్రాథమిక పాఠశాలలకు ఇబ్బందులు , జి.ఓ.190 అమలు మొదలైన విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు ఒకటవ తేదీన ఇందిరాపార్కు వద్ద ధర్నాను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నల్ల కిషన్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు రామకృష్ణారెడ్డి, వరప్రసాద్,శోభ, జిల్లా బాధ్యులు రాజేష్, నారాయణ,శ్యాం ప్రసాద్,సాయిరెడ్డి, దయాసాగర్, కవిత,మీన రాథోడ్,స్వప్న, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు,వెంకట్, రవికుమార్, రమణ,సందీప్, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.వివిధ మండల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# తొలి ఏకాదశి నాడు కోటి లింగేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 25**

కొత్తకోట మండలం లో కోటి లింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీమన్నారాయణుని దివ్యాశీషులతో ప్రజలంతా సౌభాగ్యంగా సుభిక్షంగా ఉండాలి.తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ శ్రీ కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు. తొలి ఏకాదశి పండుగ సందర్భంగా గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు కానాయపల్లి కోటిలింగేశ్వర స్వామినీ దర్శించుకొని అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆ శ్రీమన్నారాయణుడు ప్రజల జీవితాలలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టాయిశ్వర్యాలతో సౌభాగ్యంగా సుభిక్షంగా ఉండే విధంగా ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.

# సోలార్ పంపు సెట్ పని తీరును పరిశీలించిన ఖమ్మం జిల్లా కలెక్టర్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని గార్లపాడులో వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సోలార్ పంప్ సెట్ పనితీరును శనివారం రైతు డిస్కం , రెడ్కో వైస్ చైర్మన్ ఀ ఎండీ ముషారఫ్ ఫరూఖి, ఐఏఎస్ , ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర, ఐఏఎస్, టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్, పరిశీలించారు. నేరుగా రైతుతో మాట్లాడుతూ పనితీరును తెలుసుకొని సోలార్ పంప్ సెట్ వలన కలిగే లాభాలను వివరించారు. ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. రైతు మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేస్తూ అనంతరం రావినూతల గ్రామంలో ఇంటిపై ఏర్పాటు చేస్తున్న రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ పనితీరును నేరుగా లబ్ధిదారుని తో మాట్లాడి , ఉచిత విద్యుత్ తో పాటు అదనపు ఆదాయం సమకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వం వలన చాలా సంతోషముగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో రెడ్కో ఉన్నతాధికారులు ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ కాలనీ డివిజన్ నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్‌కు దేప భాస్కర్ రెడ్డి శుభాకాంక్షలు



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 25 న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ శనివారం టీపీసీసీ మెంబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి నూతన అధ్యక్షుడు ధన్‌రాజ్ గౌడ్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని, పార్టీ కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం ధన్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ, తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి సహా పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ చిక్కుళ్ల శివప్రసాద్, డివిజన్ జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలీ, యూత్ ప్రెసిడెంట్ యూనుస్, సీనియర్ నాయకులు షఫీ భాయ్, జనార్దన్ గౌడ్, కరీం, రాజశేఖర్, అప్పారావు, మహిళా అధ్యక్షులు అరుణ, సుశీల, రవళితో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

## డీజీపీ కార్యాలయం నుంచి రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్.




**నిర్మల్ జూలై 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** గోదావరి పుష్కరాలు--2027 సందర్భంగా భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై డీజీపీ కార్యాలయం నుంచి రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ రాష్ట్రంలోని పుష్కర జిల్లాల పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు.సమీక్ష సమావేశంలో పుష్కర ఘాట్‌ల వద్ద వాచ్ టవర్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, సీసీటీవీ నిఘా వ్యవస్థలు, డ్రోన్ సర్వైలెన్స్, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర స్పందన బృందాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఏడీజీపీ అధికారులను ఆదేశించారు.నిర్మల్ జిల్లాలోని బాసర, సోన్, సావర్గాం ప్రాంతాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పుష్కరాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భైంసా అదనపు ఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, కృష్ణ, సత్యనారాయణ, దీపక్, రవీందర్, ఆర్ఐ రామ్‌నిరంజన్, సబ్ ఇన్‌స్పెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, జూలై 26, 2026

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఆశాడి ఉత్సవాల ఆహ్వానం



**మర్క్యూక్ జూలై 25మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లా మర్క్యూక్ మండలం భావనందాపూర్‌లో తెలంగాణ పండరీపురం గా పేరుగాంచిన పాండురంగ ఆశ్రమంలో చారిత్రక ఆశాడి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగాభక్తోత్సవముగా జరిగే ఆషాడి ఉత్సవాలకు విచ్చేయాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను భావానందపూర్ గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ ఆహ్వానించారు.

## నల్లమల్లలో ప్రకృతి ఒడిలో వెలసిన శ్రీ లొద్ది మల్లయ్య

**స్వామి దర్శనం నల్లమల్ల అడవుల నడుమ.**
**ప్రకృతి అందాల మధ్య కొలువై ఉన్న శ్రీ లొద్ది మల్లయ్య స్వామి ఆలయం సందర్శన ఒక్క రోజు అనుమతి.**
**లొద్ది మల్లయ్య స్వామి వారి దర్శనానికి అటవీ శాఖ మంత్రి కొండాసురేఖ, డిఎఫ్ఓ,ఫారెస్ట్ ఉన్నతాధికారులతో మాట్లాడి అనుమతి మంజూరు చేయించిన ఎమ్మెల్యే.**





**మీడియా టుడే అచ్చంపేట (జూలై 25):**
నల్లమల్ల అడవుల్లోని ప్రసిద్ధ లొద్ది మల్లయ్య (లొద్ది మల్లన్న) స్వామి దర్శనానికి ఈ ఒక్కరోజు వరకు అనుమతి ఏర్పాటు చేయడమైనది.లొద్ది మల్లయ్య స్వామి వారి దర్శనానికి మూడు రోజులపాటు ఉత్సవాలు జరుపుకొనుటకు అనుమతులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం అనిటూరిజం డెవలప్మెంట్ లో భాగంగా ప్రాంతంలో ఉన్నటువంటి శివాలయాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.

## రాబోయే గోదావరి పుష్కరాలు -2027 సమగ్రంగా సమీక్ష

**ఏర్పాట్లపై రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, వీడియో కాన్ఫరెన్స్**




**నిజామాబాదు జులై 25 (మీడియా టుడే ప్రతినిధి):**
రాబోయే గోదావరి పుష్కరాలు--2027ను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా , ప్రశాంతంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, గోదావరి పరివాహక ప్రాంతాల ఎస్పీలు , పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు , ట్రాఫిక్ నియంత్రణ , భక్తుల రద్దీ నిర్వహణ , అత్యవసర సేవల సమన్వయం , విపత్తు నిర్వహణ , కమ్యూనికేషన్ వ్యవస్థల బలోపేతం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రెంజల్ , మెండోరా , ఏర్గట్ల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న పుష్కర ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించారు.భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక పోలీస్ అవుట్‌పోస్టుల ఏర్పాటు , ఆధునిక సౌకర్యాలతో కమాండ్ అండ్ కంట్రోల్ హాల్ నిర్మాణం , సీసీటీవీ కెమెరాల విస్తరణ , డ్రోన్ నిఘా , పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ , బ్యారికేడింగ్ , పార్కింగ్ ప్రణాళిక , ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు , మహిళలు, చిన్నారులు , వృద్ధుల కోసం ప్రత్యేక సహాయక కేంద్రాల ఏర్పాటుపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.అదేవిధంగా పుష్కరాల సమయంలో భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్ నిర్వహణ , విపత్తు నిర్వహణ బృందాల సిద్ధత , అగ్నిమాపక, వైద్య , ఎన్‌డీఆర్ఎఫ్ /ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం , తాగునీరు , లైటింగ్ , పారిశుద్ధ్యం , తప్పిపోయిన వారి కోసం ప్రత్యేక కేంద్రాలు , సమాచార వ్యవస్థల బలోపేతం వంటి అంశాలపై కూడా విస్తృతంగా చర్చించారు.ప్రతి పోలీస్ యూనిట్ ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని , అన్ని శాఖలతో సమన్వయం పెంచుకొని భక్తులకు సురక్షితమైన , సౌకర్యవంతమైన పుష్కరాలను అందించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫిడెన్స్ లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ ఎన్. శుభం ప్రకాశ్ , నిజామాబాద్ , ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ప్రకాష్ , వెంకటేశ్వర రెడ్డి , శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ధర్ రెడ్డి , మల్లేష్ , నిజామాబాదు గోదావరి పారివాక ప్రాంతంలోని సిఐలు , ఎస్సైలు , ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వి.బి.జి రామ్ జి పథకాలపై అవగాహన సదస్సు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 25 :**
ఆర్మూర్ మండల కార్యాలయంలో నందు రాష్ట్ర ప్రభుత్వము చేప్పట్టిన జల సిరి మరియు విబిజి రామ్ జీ పథకలపై ఆర్మూర్ డివిజినల్ స్థాయిలో అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్మూర్ మరియు బాల్కొండ నియోజకవర్గ క్లస్టర్ ప్రత్యేక అధికారి సాయ గౌడ్, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జెడ్ పి పి నిజామాబాద్ బి శివాజీ, ఎంపీడీవో ఎంపీపీ ఆర్మూర్ మరియు13 మండలల పరిషత్ అభివృద్ధి అధికారులు ఏపీవో, ఏపీఎం, వివో, వివో ఏ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విబి, రాంజీ కింద రానున్న 15 రోజులలో ఆర్మూర్ డివిజినల్ పరిధి లో 13 మండలలకు సంబంధించిన అన్ని గ్రామ పంచాయతీల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రతి మండలంలో ఫార్మ్ పాండ్లు నిర్మాణం, పర్కొలేషన్ ట్యాంక్ ఏర్పాటు. మ్యాజిక్ సోక్ పిట్ నిర్మాణం కమ్యూనిటీ సోక్ పిట్ ఏర్పాటు ప్రతి మండలములో రూఫ్‌టాప్ వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం ఏర్పాటు కమ్యూనిటీ వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు నిర్మాణం. ఈ లక్ష్యాలను త్వరగ పూర్తి చేసి, భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణ, నీటి వనరుల సుస్థిర నిర్వహణ మరియు మండలాల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఈ సమావేశంలో అధికారులు సూచించారు. ఈ కార్యక్రమాల అమలులో అందరు మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఇందూరు యువత సేవలను అభినందించి ఆశీర్వదించినబ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 25.**
ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందూరు యువత ద్వారా నిర్వహిస్తున్న అనాథ మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం నిరంతర అన్నదాన సేవ విధివంచితులకు సపర్యసేవలు వంటి సేవలను బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు హృదయపూర్వకంగా అభినందించారు.ప్రత్యేకంగా అనాథ మృతదేహాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించడం అశ్వమేధ యాగంతో సమానమైన మహోన్నత సేవ అని పేర్కొంటూ, ఇటువంటి సేవ ప్రతి ఒక్కరి వల్ల సాధ్యం కాదని, సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ సేవలను నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఇందూరు యువత సభ్యులందరికీ తన ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ ఉంటాయని సాయిబాబు తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసి సేవలు చేయడం గొప్ప విషయం అన్నారుఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గ శాసన సభ్యులు ధన్పల్ సూర్యనారాయణ ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్: మధుకూరి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్, కోశాధికారి రాచర్ల రాజేష్ శర్మ,ఈసీ సభ్యుడు మద్ది గంగాధర్,కార్యవర్గ సభ్యులు కొండ నాగేందర్, పసునూరి వినయ్ కుమార్,అమృత్ ప్రసాద్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వీక్లీ పరేడ్‌తో పోలీసులకు ఫిట్నెస్‌పై ఎస్పీ దిశానిర్దేశం

**- ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**- ఫిట్నెస్, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచనలు.**

**నిర్మల్, జూలై 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
పోలీస్ సిబ్బంది శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటేనే విధులను సమర్థవంతంగా నిర్వహించగలరని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌లో సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్‌ను ఎస్పీ పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, వారానికొకసారి నిర్వహించే పరేడ్ వల్ల పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెంపొందడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విధుల మధ్య లభించే సమయంలో వ్యాయామాన్ని అలవాటు చేసుకుని ఫిట్నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు.పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని, వ్యక్తిగత, ఆరోగ్య లేదా విధులకు సంబంధించిన సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. చెడు వ్యసనాలు, చెడు స్నేహాలకు దూరంగా ఉండి పోలీస్ శాఖ ప్రతిష్టను కాపాడాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.అలాగే వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగంగా చేసుకుని, కుటుంబ సభ్యులతో సమయం గడపడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి



కిరణ్, ఐపీఎస్, డీఎస్పీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, రవీందర్, సత్యనారాయణ, దీపక్, కృష్ణ, సమ్మయ్య, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావు, శేఖర్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరాధ్య దైవం ఏకలవ్య విద్యతోనే ఎరుకుల జాతి అభివృద్ధి సాధ్యం

**- దేగాం గ్రామంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేయండి జిల్లా అధ్యక్షుడు బాలయ్య.**

**- గ్రామంలో ఎరుకల సంఘం భవనం ఏర్పాటు చేస్తా విఠల్ రెడ్డి.**

**- గ్రామంలో రాజకీయ అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్న గ్రామ సర్పంచ్.**




**భైంసా జూలై 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
ఎరుకుల జాతికి ఆరాధ్య దైవమైన ఏకలవ్య జయంతిని భైంసా మండలం దేగాం గ్రామంలో తొలిసారిగా ఎరుకుల జాతి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కలసిఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఏకలవ్య సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ విద్య ద్వారానే ఎరుకుల సమాజం అభివృద్ధి చెందుతుందని, యువత ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.ఏకలవ్య ధైర్యానికి, గురుభక్తికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని అన్నారు. గతంలో ఎరుకుల సమాజం విద్యకు దూరంగా ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి మారాలని, ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ప్రస్తుతం చాలా మంది ఇంటర్ వరకు మాత్రమే చదివి ఆగిపోతున్నారని, ఆ ధోరణిని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగం వల్ల మహిళలు కూడా విద్యను అభ్యసించి దేశ పరిపాలనలో కీలక స్థానాల్లో నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఎరుకుల సమాజంలో ఇంకా విద్యాపరంగా వెనుకబడిన వారు అధికంగా ఉన్నారని, వారందరికీ విద్యపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు .ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎరుకుల జాతికి ప్రాధాన్యత ఇవ్వాలని, బ్యాంకు రుణాలు అందించి సంప్రదాయ వృత్తులను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సహకారంతో ఎరుకుల జాతి అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో తొలిసారిగా ఏకలవ్య జయంతిని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహనీయులను ఎన్నటికీ మరువకూడదని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామానికి చెందిన పోశెట్టికి ఇందిరమ్మ ఇల్లు మంజూరవడం సంతోషకరమని, ప్రభుత్వం అన్ని విధాలుగా పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామంలో పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, గ్రామాభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ ఎరుకుల సంఘ సభ్యులకు ఏకలవ్య జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఏకలవ్య పేద కుటుంబానికి చెందినప్పటికీ గురుభక్తి, పట్టుదలతో గొప్ప వ్యక్తిగా చరిత్రలో నిలిచాడన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు అభ్యసించాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్లు విద్య ద్వారానే సమాజంలో గౌరవం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అంబేద్కర్, అన్నాభావు సాటే, ఛత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను నిర్వహించినట్లే ఏకలవ్య జయంతిని కూడా ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఎరుకుల సంఘ భవనం మంజూరు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువత బాగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.వీడీసీ చైర్మన్ లక్ష్మణ్ మాట్లాడుతూ, గ్రామానికి చెందిన వారు కష్టపడి చదివి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారిగా విధులు నిర్వహిస్తున్న రవిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని అన్నారు.లింగన్న మాట్లాడుతూ ఏకలవ్య యోగ పురుషుడని కొనియాడారు. అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్‌గా సేవలందిస్తున్న రవి మాదిరిగా యువత చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. జాన్ డియర్ ట్రాక్టర్ కంపెనీలో ఉన్నత స్థాయిలో పనిచేస్తున్న నరేందర్ను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఎరుకుల యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఏకలవ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సభ ముగింపులో "జై భీమ్ జై ఏకలవ్య" నినాదాలతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో ఎరుకుల సంఘ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**విద్యార్థుల పోరాట స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు చేపడతాం**

**మాల సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు గంపల శివకుమార్**



**మీడియా టుడేఏటూరు నాగారం జూలై 25**
నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల పోరాట విజయమని మాల సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు గంపల శివకుమార్ పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన ఉద్యమాలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చాయని అన్నారు. విద్యార్థుల ఆందోళనల ఫలితంగానే మంత్రి రాజీనామా జరిగిందని పేర్కొన్నారు. పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, పరీక్షా వ్యవస్థపై నమ్మకం దెబ్బతిన్నదని అన్నారు. లీకేజీలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఇటువంటి ఘటనలను అరికట్టవచ్చని సూచించారు. నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించాలని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను ఏకం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో మరిన్ని ఉద్యమాలు కొనసాగిస్తామని గంపల శివకుమార్ తెలిపారు.

## విద్యార్థులపోరాటఫలితమే కేంద్రవిద్యా శాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**రాష్ట్రయువజనకాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతులఅంజని**



**నేలకొండపల్లి జూలై 25 మీడియాటుడే ప్రతినిధి**
కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశవ్యాప్తంగా విద్యార్థులు,యువత సాగించిన ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతులఅంజని చెప్పారు. న్యాయమైనడిమాండ్ల కోసం లాఠీచార్జీలు,నిర్బంధాలను ఎదుర్కొంటూ పోరాడిన విద్యార్థుల ధైర్యసాహసాలకు అంజనిఅభినందనలు తెలిపారు.ఏఉద్యమం అయినాయువత ఐక్యంగా పోరాడితే మార్పు సాధ్యమేనని మరోసారి రుజువైందని అంజని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించి విద్యా వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.యువతకు, విద్యార్థులకుఅండగానిలిచిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకిఅంజనిహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మీడియా టుడే
ఆదివారం, జూలై 26, 2026

# ఆకులవారి ఘనపురం 'వై జంక్షన్' వద్ద మృత్యుపాశం

## రోడ్డుపైనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం

రద్దీగా ఉండే 'వై జంక్షన్' లో కరెంట్ ట్రాన్స్‌ఫార్మరా?..

అధికారులారా, ఇదేం నిర్ణయం?చిన్నారులు, పశువుల ప్రాణాలతో చెలగాటం..

ఆకులవారి ఘనపురం వై జంక్షన్ వద్ద ప్రమాదకర నిర్మాణం

సర్పంచ్ గారు, విద్యుత్ అధికారులారా.. ఆకులవారి ఘనపురం వై జంక్షన్ సమస్యపై వెంటనే స్పందించండి

రోడ్డు పక్కనే హై-వోల్టేజ్ ముప్పు.. వై జంక్షన్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ స్థలాన్ని మార్చాలని ప్రజల డిమాండ్




ఏటూరునాగారం మండలం జులై25(మీడియా టుడే)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురం వై జంక్షన్ వద్ద అత్యంత ప్రమాదకరమైన రీతిలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం చేపట్టడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వాహనాల రాకపోకలతో, ప్రజల సంచారంతో రద్దీగా ఉండే వై జంక్షన్ ప్రధాన రహదారికి నుకుని ఈ ట్రాన్స్‌ఫార్మర్ కోసం సిమెంట్ ఇటుకలతో పిల్లర్ నిర్మాణం చేపట్టారు.నివాస గృహాలకు అత్యంత సమీపంలో, నిత్యం చిన్నపిల్లలు ఆడుకునే ప్రాంతంలో మరియు పశువులు తిరిగే ఈ వై జంక్షన్ వద్ద ఇలాంటి భారీ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు. భవిష్యత్తులో జరగబోయే ఘోర ప్రమాదాలను ముందే ఊహించి, అధికారులు తక్షణమే పునరాలోచించాలని కోరుతున్నారు.కావున మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గారు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఆకులవారి ఘనపురం వై జంక్షన్ వద్ద జరుగుతున్న ఈ నిర్మాణాన్ని పరిశీలించాలి. ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న ఈ స్థలం నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే వేరే సురక్షిత ప్రాంతానికి మార్చడం ద్వారా స్థానిక గ్రామస్తులకు న్యాయం చేయాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యేపై బీజేపీ ఫిర్యాదు

భైంసా, జూలై 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ భైంసా మండల శాఖ నాయకులు శనివారం భైంసా గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా అధ్యక్షుని ఆదేశాల మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ సబ్ ఇన్‌స్పెక్టర్ సుప్రియకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై, అలాగే వారిని ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.ఈ కార్యక్రమంలో భైంసా మండల అధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయినాథ్, నాయకులు అశోక్, మహేందర్, గంగాప్రసాద్, నాగన్న, దత్తు పటేల్, రామకృష్ణ, నాగరాజు, అఖిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైనవిద్యార్థులనిర్వహించినఅవేర్నెస్ ప్రోగ్రాం







నేలకొండపల్లి జూలై 25 మీడియా టుడే ప్రతినిధి

ఎవర్గ్రీన్ స్కూల్లో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం శనివారం జరిగింది. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆక్ట్ కేస్ట్ర అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి-ఖమ్మం అఖిల గౌడ్. కోర్టుసూపర్డెంట్ అరుణ. లీగల్ అథారిటీ కౌన్సిల్ అడ్వకేట్ కళ్యాణి ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు వారి హక్కులు,బాధ్యతలు, ప్రాథమిక విధులువిద్యార్థుల హక్కుల గురించి వివరించారు. గుడ్ టచ్.బ్యాడ్ టచ్, సోషల్ మీడియా ఖుఎుఅఫ్ కావద్దని పోక్సో కేసు యొక్క ప్రముఖ్యత విద్యార్థులకువివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ , సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్గరుంచి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎవర్గ్రీన్ ప్రిన్సిపల్ ప్రసాద్ మేనేజ్మెంట్ ప్రగతి,భార్గవి. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో డి ఎల్ పి ఓ నర్సరీ పరిశీలన



మండలంలోని నారాయణపురం గ్రామంలో శనివారం కోదాడ డి ఎల్ పి ఓ పార్థసారథి నర్సరీని పరిశీలించారు. పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. నర్సరీలో ఎన్ని మొక్కలు పెంచారు అనే విషయమై అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య నిర్మూలన చర్యలను చేపట్టాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో 13 ఏళ్ల బాలుడు అదృశ్యం

- మధ్యాహ్నం నుంచి కనిపించని మల్లేష్ కోసం గాలింపు
- ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

ఉప్పల్, జూలై 25 (మీడియా టుడే ప్రతినిధి):



ఉప్పల్‌లో 13 ఏళ్ల బాలుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన బాలుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.అదృశ్యమైన బాలుడు మల్లేష్, తండ్రి నాగప్ప. ఉప్పల్‌లోని గాంధీ విగ్రహం సమీపంలో నివాసం ఉంటున్నాడు. శనివారం మధ్యాహ్నం నుంచి బాలుడు కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలిబాలుడు ఎక్కడైనా కనిపించినా లేదా అతడి ఆచూకీపై ఏదైనా సమాచారం తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. బాలుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

# ఏటూరునాగారంలో ఘనంగా అభివృద్ధి పనుల శంకుస్థాపన



ములుగు జిల్లా ఏటూరునాగారం జులై25(మీడియా టుడే)

ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 3వ మరియు 6వ వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రజల సౌకర్యార్థం నూతన డ్రైనేజీలు, కల్వర్టులు, మరియు కొత్త రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. వార్డుల్లోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, ఎండి వలీ బాబా, తాడూరి రఘు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, శ్రీరాములు పాల్గొన్నారు. అలాగే వార్డు మెంబర్లు బట్టు మానస గోపి, ఉమ్మనేని రమేష్ (6వ వార్డు), కొండాయి చిన్ని (5వ వార్డు) లతో పాటు మాధురి మధు, ఎస్.కె బాబా, గోగు వెంకన్న, మెరుగు వెంకటేశ్వర్లు, బట్టు కొమురయ్య, ప్రమీల, ఎర్రల సారయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పంచాయతీ అధికారులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతరాలు లేని సమాజం కోసం పోరాడుదాం

## కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)సంగారెడ్డి జిల్లా సామజిక ఉద్యమ శిక్షణ తరగతులు నారాయణ ఖేడ్ ప్రారంభం అయ్యాయి ఈ సందర్బంగా సంఘం జండాను జిల్లా కార్యదర్శి పి. అశోక్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ మాట్లాడుతుకుల వివక్ష, అంటరానితనం, పేదరికం, నిరుద్యోగం తదితర అనేక అసమానతలతో కూడిన అంతరాలను రూపుమాపడానికి పోరాడుదామన్నార ుదేశంలోని సగం సంపద 200 మంది చేతుల్లో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా అట్టడుగు వర్గాలకు అందాల్సిన సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్నదని విమర్శించారు. బీజేపీ పాలనలో కోటీశ్వరుల సంపద మరింత పెరగగా.. అదే స్థాయిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండే వారి సంఖ్య కూడా పెరిగిందని చెప్పారు. హిందువులందరూ బంధువులని పదే పదే చెప్పే ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు హిందూ దళితులపై కొనసాగుతున్న దాడులు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 150 కుల దురహంకార హత్యలు, సాంఘిక బహిష్కరణలు, దళితుల మీద దాడులు జరిగినా సర్కారుకు చలనం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ ను అమలు చేయడం లేదని వెంటనే అమలు చేయాలనీ 27 వేల పాఠశాలలను నాలుగు వేలకు కుదించి పేదలకు, దళితులకు విద్యను దూరం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కుల వివక్ష అంటరాని తనానికి వ్యతిరేకంగా అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సామజికోద్యమా నాయకులు కాన్షిరాం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నర్సింలు న్యాయవాది సుభాష్ జిల్లా సహాయ కార్యదర్శిలు గణపతి దాసు జయరాం జిల్లా నాయకులు సంతోష్, సుధాకర్, గంగారాం, మోహన్,సురేష్,ప్రవీణ్, విజయ్, దత్తా సాయి తదితరులు పాల్గొన్నారు




# వాహనాల తనిఖీలలో గూగుల్ పే



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 25 :

నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ తనిఖీల సందర్భంగా కొందరు ట్రాఫిక్ పోలీసుల వ్యవహారశైలిపై వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ కూడలిలో మధ్యాహ్నం సమయంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా కొంతమంది వాహనదారులకు ఆపి వాహనాల తాళాలు తీసేయడం, బైక్‌లను పక్కకు నెట్టించడం వంటి చర్యలు చేపట్టినట్లు అక్కడ ఉన్న స్థానికులు తెలిపారు. అంతేకాకుండా, తమ వద్ద నగదు లేదని చెప్పిన వాహనదారులకు గూగుల్ పే చేయండి అంటూ జరిమానా చెల్లించాలని సూచించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి మహిళలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలను కూడా ఆపి, కొందరిని జరిమానా విధించకుండా హెచ్చరించి పంపించడం కనిపించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటనను చిత్రీకరిస్తున్న సమయంలో అక్కడ ఉన్న ట్రాఫిక్ సీఐ మీరు ఎవరు అని ప్రశ్నించగా, తాను మీడియా ప్రతినిధినని చెప్పిన వెంటనే అక్కడి సిబ్బంది వెళ్లిపోయినట్లు సమాచారం. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడం పోలీసుల బాధ్యతే అయినప్పటికీ, వాహనం నడుస్తున్న సమయంలో తాళాలు తీసేయడం లేదా బలవంతంగా పక్కకు నెట్టించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

భక్తి శ్రద్ధలతో నిర్వహణ సుందరగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ...

మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం

చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , జూలై 25



చిగురుమామిడి మండలంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. మండలంలోని ఆలయాలన్నీ తెల్లవారుజామునే భక్తులతో కిటకిటలాడగా, గోవింద నామస్మరణలు, విష్ణు సహస్రనామ పారాయణాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ముఖ్యంగా సుందరగిరి గ్రామంలోని కోర మీసాల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 5 గంటల నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అర్చకులువేద మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, భక్తులు "గోవింద... గోవింద..." నామస్మరణతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణమంతా భక్తి భావంతో నిండిపోయింది.మండలంలోని ఇతర విష్ణు ఆలయాలు, గ్రామ దేవాలయాల్లో కూడా తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, విష్ణు సహస్రనామ పారాయణాలు నిర్వహించారు. ఏడాదిలో అత్యంత విశిష్టమైన ఏకాదశిగా భావించే ఈ పర్వదినం సందర్భంగా పలువురు భక్తులు నిర్జల, ఫలాహార ఉపవాస దీక్షలను ఆచరించారు. మరికొందరు సంప్రదాయ పద్ధతిలో పిండి వంటలు తయారు చేసి కుటుంబ సభ్యులతో కలిసి భుజిస్తూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.తొలి ఏకాదశి సందర్భంగా గ్రామాల్లో భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికత కలగలిసి కనిపించగా, ఆలయాల్లో శాంతి, సౌభాగ్యం, సకల జనుల ఆయురారోగ్యాల కోసం, సమృద్ధిగా వర్షాలు పడాలని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మొత్తం మీద చిగురుమామిడి మండలంలో తొలి ఏకాదశి పర్వదినం భక్తి ప్రపత్తులతో ఘనంగా జరిగింది.

# యువత అగ్రహ జ్వాలకు మోకరిల్లిన నిరంకుశత్వం!

-ప్రజాస్వామ్య పోరాటంలో విద్యార్థి యువత ఐక్యతదే విజయం - పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్

"అణచివేత ఎంత తీవ్రంగా ఉంటే... తిరుగుబాటు అంత ప్రతిధ్వనిస్తుంది! ఐక్యమైన విద్యార్థి శక్తి ముందు ఏ నిరంకుశత్వమైనా తలవంచాల్సిందే!"



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం కేవలం ఒక పదవీ త్యాగం మాత్రమే కాదని, అది కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిరంకుశ, అణచివేత వైఖరిపై భారత విద్యార్థి, యువజన లోకం సాధించిన చారిత్రక విజయమని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రాకేష్ స్పష్టం చేశారు. విద్యార్థుల నెత్తుటి త్యాగాలు, మడమ తిప్పని సమరశీల పోరాటమే కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి ఈ రాజీనామా బాట పట్టేలా చేసిందని ఆయన ఉద్ఘాటించారు.?విద్యాశాఖలో పేరుకుపోయిన తీవ్ర అవినీతి, నిరుద్యోగంపై యువత సల్పిన ఆగ్రహ పోరాటం ముందర అణచివేతలు, బుల్డోజర్ సంస్కృతి మరియు కార్పొరేట్ శక్తుల బలం నిలబడలేవని ఈ ఉద్యమం మరొకసారి రుజువు చేసింది. రాజ్యాంగ విలువల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, రాజ్య వ్యవస్థలతో కుమ్మక్కైన తీరుపై విద్యార్థి లోకం 'చలిచీమల దండు'లా ఏకమై కడిగిపారేసింది. తమ హక్కుల కోసం, విద్యా-ఉపాధి కోసం ప్రశ్నించే ప్రతి విద్యార్థిని, పౌరుడిని 'దేశద్రోహులు'గా చిత్రీకరించే బీజేపీ ప్రభుత్వ కుట్రలకు ఈ ఉద్యమ విజయం ఒక బలమైన చెంపపెట్టు లాంటిది.?ఈ సమరశీల విద్యార్థి ఉద్యమం అందించిన స్ఫూర్తితో దేశంలో ప్రతి విద్యార్థి, యువకుడు ఒకే తాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం నేటి జెన్ జెడ్ (జెన్ జెడ్ ) తరం ఐక్యమై ముందుకు కదలాలన్నారు. దేశంలో నిరంకుశ ధోరణులను శాశ్వతంగా పాతరేసే వరకు, విద్యా హక్కులను కాపాడుకునే వరకు ప్రతి విద్యార్థి ఈ స్ఫూర్తితో మరొక స్వాతంత్ర్య సంగ్రామంలా ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఎన్ వి రాకేష్ కోరారు.

## టీఎన్ జి ఓ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన శాతవాహన బోధనేతర సంఘం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 25 :**
నూతనంగా ఎన్నికైన శాతవాహన యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ (రెగ్యులర్) అసోసియేషన్ సభ్యులు శనివారం కరీంనగర్ టి.ఎన్.జి.ఓస్ భవన్ లో రాష్ట్ర టి.ఎన్.జి.ఓస్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ని, కరీంనగర్ జిల్లా టి.ఎన్.జి.ఓస్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించగా అయన మాట్లాడుతూ అందరం కలిసి ఏకతాటిగా సమస్యలపై పోరాటం చేసి మన న్యాయభద్ధమైన హక్కులను సాధించుకుందామన్నారు.ఇందులో శాతవాహన యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ (రెగ్యులర్) అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వై.కిషోర్, అధ్యక్షుడు ఆర్. భీమయ్య, జనరల్ సెక్రటరీ టీ.రాజేశ్వరి, వైస్ ప్రేసిసెంట్ సి హెచ్. నర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. రమేష్ , జాయింట్ సెక్రటరీ ఆర్.సాయి, పబ్లిక్ సెక్రటరీ కే. శ్రీకాంత్ , ట్రేజరర్ ఎస్.సంతోష్ కుమార్, ఎక్సక్యూటివ్ మెంబెర్స్ ఎ.యోజన, ఎండి.ఖాజానూరుద్దీన్, ఎండి.ఫసియుద్దిన్, జి.లచయ్య లు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన లక్ష్మీనరసింహస్వామి ఆలయం

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర జూలై 25**
శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం హరినామస్మరణతో మారుమ్రోగింది. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి పంచామృత నవకలశాభిషేకం, అనంతరం ఆలయ ఫౌండర్ ఢ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ చేతుల మీదుగా తులసి లక్ష పుష్పార్చన, సప్త హారతులు నిర్వహించారు. జంటనగరాల పరిసర ప్రాంతాల నుండి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి దర్శించుకొని వారి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.00

## జమలాపురం ఆలయానికి పోటెత్తిన భక్తులు

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. దేవస్థానం అర్చకులు వేద పండితులు స్వామివార్లకు ప్రాతఃకాల అర్చనలు నిత్య కళ్యాణం జరిపించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు పొంగలి పొంగించి స్వామివారికి నివేదించారు అనంతరం గోత్రనామాలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవశర్మ, ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నిక డా,,డి. కిషన్

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జూలై 25: రామన్నపేట,ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డి. కిషన్ శనివారం రోజు జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరు గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా,జిల్లా కార్యదర్శిగా పనిచేసి మూడవ పర్యాయం మళ్లీ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అభినందిస్తూ నిరంతరం సభ్యుల సమస్యల పరిష్కారం చేయడంలో ముందుండాలని,ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.ఈ సందర్భంగా అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది కిషన్ ను అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తాపీ మేస్త్రీల సంఘం

**మీడియా టుడే వలిగొండ జూలై : 25**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణానికి చెందిన సోమనబోయిన వలయ్య (తాఫి మేస్త్రి) శనివారం రోజు మృతి చెందారు. పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం మేస్త్రి లందరూ వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున 20,00/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ మృతుడి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్రేసియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మలగ బీరప్ప పోలేపాక శంకర్, మండల మాజీ అధ్యక్షులు సింగారం వెంకటయ్య, పల్లెర్ల రాజు, పట్టణ మాజీ అధ్యక్షులు మైసోళ్ళ నరసింహ బూడిద నరసింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ మండల ప్రధాన కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి చేవూరు నగేష్ తదితరులు పాల్గొన్నారు.


## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తాపీ మేస్త్రీల సంఘం

**మీడియా టుడే వలిగొండ జూలై : 25**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణానికి చెందిన సోమనబోయిన వలయ్య (తాఫి మేస్త్రి) శనివారం రోజు మృతి చెందారు. పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం మేస్త్రి లందరూ వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున 20,00/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ మృతుడి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్రేసియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మలగ బీరప్ప పోలేపాక శంకర్, మండల మాజీ అధ్యక్షులు సింగారం వెంకటయ్య, పల్లెర్ల రాజు, పట్టణ మాజీ అధ్యక్షులు మైసోళ్ళ నరసింహ బూడిద నరసింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ మండల ప్రధాన కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి చేవూరు నగేష్ తదితరులు పాల్గొన్నారు.


# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

## అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 25:**
మెదక్ జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం మాసాయిపేట మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని భూ రీ సర్వే ప్రాముఖ్యతను వివరించారు.భూముల సర్వే, రీ సర్వే ద్వారా భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు తలెత్తకుండా రికార్డులను క్రమబద్ధీకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. పట్టాదారుల వివరాలు, రికార్డులు, మోకా తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలోని భూముల హద్దులను స్పష్టంగా నిర్ధారించడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు భూములపై పూర్తి స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. పట్టా ఉన్నా మోకాలో లేని భూములు, మోకాలో ఉన్నా పట్టా లేని భూముల విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సర్వే ప్రక్రియలో భాగంగా సమగ్ర మ్యాపింగ్ నిర్వహించి భూముల వివరాలను నమోదు చేయడం జరుగుతుందని, దీంతో భూ వివాదాల పరిష్కారం మరియు న్యాయపరమైన చర్యలు సులభతరం అవుతాయని తెలిపారు. పారదర్శకంగా మ్యాపింగ్ నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని చెప్పారు.అనంతరం పోతంశెట్టిపల్లి గ్రామంలోని చెరువు శిఖం భూమిని పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొంటూ సంబంధిత తహసీల్దార్లకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, మాసాయిపేట తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా పని చేయాలి

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 25**
: క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పని చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. శనివారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ , సివిల్, హోమ్ గార్డ్ సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్ కి జిల్లా ఎస్పీ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు కనీసం అరగంట నడక చేయడం, బయట ఆహారాన్ని వీలైనంత వరకు నివారించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎస్పీ గారు సూచించారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని,సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేవచ్చాన్నారు ఈపరేడ్ లో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్,ఆర్.ఎస్.ఐ లు రాజు,శ్రవణ్ యాదవ్, దిలీప్,



సాయి కిరణ్, ఆర్మ్డ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది,హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు,03 లీటర్ల మద్యం స్వాధీనం - సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 25**
జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొక్కుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను (సస్పెక్ట్స్) తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి ఉపాధి చేస్తున్నారు, ఎక్కడ నివాసం ఉంటున్నారు,అనే వివరాలను సేకరించి, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం (ావఅంవ శీట ావఎబతీఱఎ) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాలనిలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు ఈకార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు నాగరాజు, గణేష్, రంజిత్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంగ్టి ట్రైబల్ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జూలై 25:**
కంగ్టి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన తరగతి గదులు, వసతి గృహాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యా బోధన, భోజనం, వసతి, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# 50 ఏళ్లు నిండిన గీత పని వారలకు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

## గీత పని వారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జూలై 25:రామన్నపేట,ప్రతినిధి**
గీత పనివారలు 20 ఏళ్లు నిండిన దగ్గర నుండి తాళ్ళెక్కుతూ తమ వృత్తిలో భాగంగా 50 ఏళ్ళు వచ్చేసరికి శరీరం పటుత్వం కోల్పోతుందని,నరాలు బలహీనపడి ఇతర పనులు చేసుకోవడానికి కూడా సహకరించవని అందు కోసమే 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని డిమాండ్ ను గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో గతంలోనే సాధించుకోవడం జరిగిందని,ఆ జీవో యొక్క విలువను గుర్తించి ప్రభుత్వం 50 ఏళ్లు నిండిన గీత పనివారలకు పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని గీత పని వారల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా జీవో నెంబర్ 560 ప్రకారం గీత పనివారలకు తాటి చెట్లు ఈత చెట్ల వనం పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా గీత పనివారల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో గీత పని వారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య,సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం, లగ్గోని యాదయ్య, బాలగోని మల్లయ్య, కూనూరు కృష్ణ,బాలగోని నరసింహ,భూపతి నరసింహ,గోపగోని సహదేవ్ బాలగోని శంకర్, కూనూరు నరసింహ, చెరుకు శివరాజ్ గుణగంటి కన్నయ్య, ఆకిటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
మీడియా టుడే
ఆదివారం, జూలై 26, 2026

# తహసీల్దార్ ఎంపీడీఓ లను మర్యాద పూర్వకంగా కలిసిన పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలకమండ

## సన్మానించిన అధ్యక్షుడు పొడుగు వెంకటేశం పాలకవర్గ సభ్యులు



**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం శనివారం రోజు పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లావణ్యని , ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో రాములు నాయక్ ని పాలక వర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు . ప్రభుత్వ పాలన పరంగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు . చేనేత కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటె మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , రాపోలు శ్వేత వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు .

# ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం



**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:** "మరణం లేని నీ జ్ఞాపకాలకు సేవా రూపంలో మా నివాళి" నినాదంతో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో అమరజీవి పవన్ కళ్యాణ్ జన్మదిన స్మరణార్థం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు పాల్గొని అమరజీవి పవన్ కళ్యాణ్ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేసి అండగా నిలవడం ద్వారా సేవానిరతిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ కూతురు వేదాన్షి ఫ్రెండ్స్ గంగసాని నవీన్ రెడ్డి ఎండి బాబా మంగళపల్లి శివకుమార్ మాదాని నవీన్ చెన్న రాజేశ్ ఎర్ర రాజేష్ కాముని శివకుమార్ రావుల నరేష్ ఆడెపు భరత్ కంకల లింగస్వామి గడ్డమీద సాయినాథ్ పర్స నరేశ్ శరత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లగూడెంలో అడవి పంది దాడిలో గాయపడిన ఎలగందుల చక్రపాణి



**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామానికి చెందిన ఎలగందుల చక్రపాణిపై ఇంటి పరిసరాలలో అడవి పంది దాడిచేసి అతని ఎడమ వేలు పూర్తిగా ఇరిగినది మరియు పొట్ట లోపలి భాగంలో గాయాలు కాగా ఎంజీఎం ఆసుపత్రికి తరలించడం జరిగింది.కావున గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండగలరని గ్రామ సర్పంచ్ అన్నారు.

# బీసీ బిల్లుపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

## బీసీ నేత సాయిలి ప్రభాకర్ ధ్వజం



**మీడియా టుడే, జూలై 25, గీసుకొండ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం,రాష్ట్రపతి కార్యాలయం తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం నాయకులు సాయిలీ ప్రభాకర్ మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బీసీల స్థితిగతులు,హక్కుల పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ బిల్లును ఏకగ్రీవంగా తీర్మానం చేసి, గవర్నర్ ద్వారా రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన విషయాన్ని గుర్తుచేశారు.బిల్లు పంపి ఇన్ని రోజులవుతున్నా కేంద్ర ప్రభుత్వం,రాష్ట్రపతి కార్యాలయం దానిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమన్నారు.బీసీలపై చర్చ లేకపోవడం దారుణమన్నారు.ఈ బిల్లుపై కేంద్ర స్థాయిలో ఎటువంటి చర్చ జరగకపోవడం, పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావనకు తేక పోవడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు.బీసీల పట్ల వివక్ష తగదని దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న బలహీన వర్గాల హక్కుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య వైఖరికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని విమర్శించారు.ఎలాంటి రాజకీయ వ్యూహాలు లేకుండా,తెలంగాణ బీసీల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్రపతి తక్షణమే ఈ బిల్లుకు ఆమోదముద్ర వేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేకపోతే రాబోయే రోజుల్లో ఢిల్లీ వేదికగా దేశ వ్యాప్త బీసీ ఉద్యమాలను తీవ్రతరం కాక తప్పదని సాయిలి ప్రభాకర్ హెచ్చరించారు.

# ఆత్మకూరు(ఎం)మండల సీనియర్ సిటిజన్స్ ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## సీనియర్ సిటిజన్స్ మండల కమిటీ అధ్యక్షుడు లోడి శంకర్ గౌడ్



**మీడియా టుడే, జూలై 25/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని సీనియర్ సిటిజన్ల మండల కమిటీ అధ్యక్షుడు లోడి శంకర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ తమకు తమ కుటుంబ సభ్యుల నుంచి ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా పారాలీగల్ వాలంటీర్ గా నియమించబడి ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న కానుగంటి శ్రీశైలం(రిజిస్ట్రేషన్ నెం:దీ1/1/3/ఞూూూ/2023)ని కలిసి ఇబ్బందులు పడుతున్న సీనియర్ సిటిజన్లకు కుటుంబ, ఆస్తి, భరణం, వేధింపులు, పెన్షన్, ప్రభుత్వ పథకాలు లేదా ఇతర న్యాయపరమైన సమస్యలు ఏవైనా ఉంటే, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఉచిత న్యాయ సహాయం అందించడానికిగాను సిద్ధంగా ఉంటారని మండల సీనియర్ సిటిజన్స్ కమిటీ అధ్యక్షుడు శంకర్ అన్నారు. ఈమొబైల్ నంబర్ కు: 9866835445 కాల్ చేసి తమ సమస్యలను తెలపవచ్చునని అన్నారు. సీనియర్ సిటిజన్స్ ఈ ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల కమిటీ అధ్యక్షుడు లోడి శంకర్ గౌడ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# 56 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

## - నలుగురు అరెస్ట్.. కారు, ఐదు సెల్‌ఫోన్లు సీజ్.



**భద్రాచలం,జూలై 25(మీడియా టుడే):** భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో భారీ మొత్తంలో ఎండు గంజాయి పట్టుబడింది. శనివారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో అనుమానాస్పదంగా వేగంగా వెళ్తున్న జీూ 03 చీ= 5892 నంబరు గల ఎర్టిగా కారును అడ్డగించి తనిఖీ చేయగా, అందులో ఉన్న ఆరు బ్యాగుల్లో మొత్తం 101 కిలోల ఎండు గంజాయి లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న ఐదు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారిలో సత్తిపాపా (కర్ణాటక), రాజేంద్ర ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్), హర్బజ్ హుస్సేన్ (కర్ణాటక), గుల్జార్ (కర్ణాటక) ఉన్నారు. స్వాధీనం చేసుకున్న 101 కిలోల ఎండు గంజాయి విలువ రూ. 50.50 లక్షలు, ఐదు సెల్‌ఫోన్ల విలువ రూ. 50 వేలు, ఎర్టిగా కారు విలువ రూ. 5 లక్షలు కాగా, మొత్తం రూ. 56 లక్షల విలువైన ఆస్తులను అధికారులు సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌ను ఖమ్మం డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి పర్యవేక్షణలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎ. శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఏపీఈఎస్ ట్రైనీ అధికారులు నిలోఫర్ అజ్మీ, సూచిత భూపతి, లక్ష్మణ్ ఆనంద్ పర్యవేక్షణలో భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నిసా, ఎస్ఐ సీతారామరాజుతో పాటు సిబ్బంది కరీం, సీతారాం, భద్రం, రాకేష్, రవికుమార్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. నిందితులపై సంబంధిత ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, గంజాయి సరఫరా నెట్‌వర్క్, గమ్యం తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.

# చైన్ స్నాచింగ్ నిందితుడు అరెస్ట్



**మిర్యాలగూడ, జులై 25 (మీడియా టుడే):** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్నెఆర్, పివిఆర్ గార్డెన్స్ వెనుక హౌసింగ్ బోర్డ్ కాలనీలో మహిళా మెడ నుంచి బంగారు పుస్తెలతాడు, పసకర్ల బంగారు తాడు, నల్లపూసల బంగారు చైన్లను మొత్తం తొమ్మిది తులాల బంగారపు నగలను బలవంతంగా లాక్కొని స్నాచింగ్ చేసుకొని పారిపోయిన దొంగను అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్న మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు. మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ జి.రమేష్ వివరాలు వెల్లడించారు. నిందితుడు యాక్టివా స్కూటీ పై టోపీ, ముఖానికి కర్చీఫ్ ధరించి మహిళ ఇంటి మూల దగ్గర ఆగి, ఆమె గేటు వేసి ఇంటి ముందర ప్రాంతంలోని చెట్టుకు కరివేపాకు తెంపుతుండగా అతడు గేటు తీసుకుని లోపలికి వచ్చి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడు, పసకర్ల తాడు, నల్లపూసల చైన్లను, తొమ్మిది తులాల బంగారం నగలను బలవంతంగా లాక్కొని స్నాచింగ్ చేసుకుని పరారు అయ్యాడు. సంఘటన జరిగిన వెంటనే వచ్చిన సమాచారం మేరకు మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలానికి వెళ్లి అక్కడే ఫిర్యాదు వద్ద కంప్లైంట్ తీసుకొని ఎఫ్ఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగింది. నేరస్థుడు తలకు టోపీ, ముఖానికి కర్చీఫ్ నెంబర్ ప్లేట్ లేని యాక్టివా స్కూటర్పై నేరం చేశాడు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాలతో నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీ, డిఎస్పి రవి పర్యవేక్షణలో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగభూషణరావు మిర్యాలగూడ వన్ టౌన్ సిబ్బంది లు రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు కావడం జరిగింది. మిర్యాలగూడ టౌన్ లో నేరం జరిగిన ప్రదేశం నుండి సీసీ కెమెరాలు పరిశీలించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుడు నారాయణపూర్ గ్రామం దాచేపల్లి మండలం పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షేక్ నాగుల్ మీరాగా గుర్తించారు. ఆంధ్ర, కర్ణాటకలో సుమారు ఎనిమిది స్నాచింగ్ కేసులు, రెండు రాబరీ కేసులు, రెండు మర్డర్ కేసులుపై నిందితుడు పలుమార్లు జైలుకు వెళ్లి రిలీజ్ అయ్యి తిరిగి అదే విధంగా చైన్ స్నాచింగ్ లకు చేస్తున్నాడు. నిందితుడి వద్దనుండి 9 తులాల బంగారు నగలు,ఒక యాక్టివా స్కూటీ, నేరం చేసేటప్పుడు గుర్తుపట్టకుండా వాడిన టోపీ, కర్చీఫ్, రెడ్మీలైట్, స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై పలు రాష్ట్రాల్లో ఇప్పటివరకు పలు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ కేసును చేదించడంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన వన్ టౌన్ సిఐ నాగభూషణం రావు, ఎస్సై ప్రవీణ్ కుమార్, పిఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాజా రామ్, కానిస్టేబుల్ నల్లగంతుల శ్రీను వెంకటేశ్వర్లు, గద్దల హుస్సేన్, బి.వీరబాబు, జి.నరసింహ, బి.ప్రసాద్ లను అడిషనల్ ఎస్పీ రమేష్ ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు.

# నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని సందర్శించిన కేంద్ర ఎన్ఆర్ఎల్ఎం బృందం




**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా సంఘాల బలోపేతం, మహిళా సాధికారత మరియు స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని కేంద్ర బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి కేంద్ర బృందం సభ్యులకు భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలింపజేసి, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణ పనులు, భవనంలో ఏర్పాటు చేయనున్న వివిధ సౌకర్యాలు మరియు జిల్లా మహిళా సమాఖ్య కార్యకలాపాలకు ఈ భవనం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే, నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాలు మరియు నాణ్యతతో పూర్తి చేసే విధంగా తీసుకుంటున్న చర్యలను కూడా కేంద్ర బృందానికి వివరించారు. కేంద్ర బృందం సభ్యులు భవన నిర్మాణ పనులను పరిశీలించి, మహిళా సంఘాల కార్యకలాపాలకు అనుకూలంగా భవనాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రాధాన్యతను సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ, సమావేశాలు, సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇతర మహిళా సాధికారత కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా మహిళా సమాఖ్య భవనం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్శనలో రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ నవీన్, నేషనల్ రిసోర్స్ పర్సన్ గిరీష్ ప్రధాన్,మిషన్ మేనేజర్ మహ్మద్ హసన్,అడిషనల్ డిఆర్డిఓ జంగారెడ్డి,డీపీఎంలు స్వర్ణలత,కరుణాకర్ మరియు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుని కోపాన్ని శాంతింపజేసిన నేరేడు చెట్టు

**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:** ప్రకృతి వైవిధ్యంతో నిండిన ఈ భూమిపై అనేక వృక్షాలు మన జీవితాలతో విడదీయరాని బంధాన్ని కలిగి ఉన్నాయి. వాటిలో "నేరేడు చెట్టు"ఒక ప్రత్యేక స్థానం కలిగిన వృక్షం. నలుపు–ఊదా రంగులో ఉండే రసభరితమైన పండ్లను అందించే ఈ చెట్టు కేవలం ఆహారానికి మాత్రమే పరిమితం కాకుండా, ఆరోగ్యం, సంస్కృతి మరియు పౌరాణిక విశ్వాసాలకు కూడా ప్రతీకగా నిలిచింది. నేరేడు పండ్లు సాధారణంగా వేసవి కాలం చివరలో, వర్షాకాలం ప్రారంభ సమయంలో లభిస్తాయి. వాటి తీపి–పులుపు రుచి మరియు ప్రత్యేకమైన సువాసన ప్రజలను ఆకర్షిస్తాయి. దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఈ చెట్లు సహజసిద్ధంగా పెరుగుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో నేరేడు చెట్టును దేవవృక్షంగా గౌరవించే సంప్రదాయం కూడా ఉంది. హిందూ పురాణాలలో నేరేడు చెట్టుకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన ప్రస్తావనలు కనిపిస్తాయి. ముఖ్యంగా నరసింహ అవతారంతో ముడిపడిన ఒక జానపద గాథ దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందింది. పురాణాల ప్రకారం, హిరణ్యకశిపుని సంహరించిన తరువాత నరసింహ స్వామి ఉగ్రరూపంతో భూమిపై సంచరించాడని చెబుతారు. ఆయన కోపాన్ని శాంతింపజేయడానికి దేవతలు, ఋషులు ప్రార్థనలు చేశారు. ఆ సమయంలో నరసింహుడు ఒక దట్టమైన అరణ్యంలో ఉన్న నేరేడు చెట్టు నీడలో విశ్రాంతి తీసుకున్నాడని జానపద కథనం చెబుతోంది. ఆ చెట్టు పండ్లను తిన్న తరువాత ఆయన ఉగ్రత తగ్గి, శాంత స్వరూపాన్ని ధరించాడని విశ్వాసం. అందుకే నేరేడు చెట్టును"శాంతికి ప్రతీక"గా భావిస్తారు. కొన్ని ప్రాంతాల్లో నరసింహ స్వామి ఆలయాల సమీపంలో నేరేడు చెట్లను నాటే ఆచారం కూడా ఉంది. మరో విశ్వాసం ప్రకారం, నేరేడు పండ్ల నలుపు రంగు విష ప్రభావాలను నిరోధించే శక్తికి సంకేతమని చెబుతారు. నరసింహుని ఉగ్రతను శాంతింపజేసిన చిహ్నంగా దీనిని ప్రజలు భావిస్తారు. నేరేడు చెట్టు భారతదేశానికి చెందిన ప్రాచీన వృక్షాలలో ఒకటి. ప్రాచీన ఆయుర్వేద గ్రంథాలలో దీని ప్రాముఖ్యతను విపులంగా వివరించారు. సంస్కృతంలో దీనిని "జాంబు" అని పిలుస్తారు. రామాయణం మరియు మహాభారత కాలాల్లో కూడా ఈ పండుకు సంబంధించిన ప్రస్తావనలు కనిపిస్తాయి. పురాణాల ప్రకారం భారతదేశంలోని ఒక ప్రాంతాన్ని "జంబూద్వీపం" అని పిలిచేవారు. దాని అర్థం "నేరేడు చెట్ల దేశం" అని. ఇది నేరేడు చెట్టు ప్రాచీనతను తెలియజేస్తుంది. మొఘల్ కాలంలో నేరేడు పండ్లు రాజవంశీయుల ఆహారంలో కూడా ఉపయోగించబడేవి. వాటి రసంతో శీతల పానీయాలు తయారు చేసేవారు. ఆంగ్లేయులు భారతదేశానికి వచ్చిన తరువాత నేరేడు చెట్టును ఇతర ఉష్ణమండల దేశాలకు పరిచయం చేశారు. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండి, రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అందువల్ల మధుమేహంతో బాధపడేవారికి ఇవి ఎంతో ప్రయోజనకరంగా భావిస్తారు. నేరేడు గింజలను ఎండబెట్టి పొడి చేసి ఔషధంగా ఉపయోగిస్తారు. అలాగే దీని ఆకుల్లో కూడా జీవాణు నిరోధక గుణాలు ఉన్నాయి. నేరేడు చెట్టు గురించి ఒక విశేషం ఏమిటంటే, ఇది వంద సంవత్సరాలకు పైగా జీవించగలదు. దీని వేర్లు భూమిని గట్టిగా పట్టుకుని ఉంచుతాయి. అందువల్ల నేల కోతను నివారించడంలో సహాయపడతాయి. నేరేడు చెట్టు పక్షులకు ఆశ్రయం కల్పించే ముఖ్యమైన వృక్షం. దీని పండ్లను కాకులు, చిలుకలు మరియు ఇతర పక్షులు ఎంతో ఇష్టంగా తింటాయి. దీని నీడ దట్టంగా ఉండి,



వేసవిలో చల్లని వాతావరణాన్ని అందిస్తుంది. గ్రామాల్లో నేరేడు చెట్టు కింద ప్రజలు కూర్చొని సంభాషించడం సాధారణంగా కనిపించే దృశ్యం. అందువల్ల ఇది కేవలం ఒక చెట్టుగానే కాకుండా, సామాజిక జీవితంలో భాగంగా కూడా మారింది. నేరేడు పండు కేవలం రుచికరమైన ఫలం మాత్రమే కాదు. అది పౌరాణిక కథల జ్ఞాపకం, చరిత్రకు గుర్తు, ఆరోగ్యానికి రక్షకుడు కూడా. నరసింహుని ఉగ్రతను శాంతింపజేసిన వృక్షమనే విశ్వాసం దీనికి మరింత విశిష్టతను కలిగించింది. ఇలాంటి ప్రకృతి సంపదలను సంరక్షించడం మన బాధ్యత. నేరేడు చెట్లను నాటి పెంచడం ద్వారా మనం పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, మన సంస్కృతి మరియు వారసత్వాన్ని భావితరాలకు అందించగలుగుతాము.

## దేశ విద్యార్థి లోకం సాధించిన చారిత్రాత్మక విజయం

**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:**



నీట్ పరీక్షలో జరిగిన అవినీతి, ప్రశ్నాపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని స్పందించేలా చేసింది. కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇది విద్యార్థుల ఐక్యతకు, యువశక్తికి నిదర్శనం. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి, పారదర్శకమైన పరీక్షల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.ఈ ఉద్యమానికి అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి, అలాగే ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, యువకుడికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఆత్మకూరు(ఎం)పట్టణ ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు లోడి మహేష్ గౌడ్.

## రాజన్న సన్నిదిలో రాయికల్ భజన మండలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 25:**

రాయికల్ వీరాంజనేయ భజనమండలి సభ్యులు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయం ఆహ్వానం మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా భజనమండలి అధ్యక్షులు చెంగలి గంగాధర్ మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా భజనలు చేస్తూ తరిస్తున్న మాకు...రాజన్న సన్నిదిలో భజన చేసే అదృష్టం కలగడం చాలా సంతోషంగా ఉందన్నారు. భజన అనంతరం స్వామి వారి ప్రసాదం పంపిణీ చేశారు. ఉదయం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ కట్కం రవి కొబ్బరికాయ కొట్టి వీరి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మల్లారెడ్డి, జోగ గంగారాజం, అంది శంకర్ శ్రీరాముల లక్ష్మీనారాయణ, సదుల అశోక్, మల్యాల శ్రీహరి, కల్లెడ ధర్మపురి, పిన్నంశెట్టి ఆదిత్య, తన్నీరు వంశీ, వడ్లకొండ గంగాధర్, సుతారి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించే క్విజ్ పోటీలు

విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడం, పోటీతత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా తానూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వారి సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలతో పాటు సాధారణ విజ్ఞానానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు.మొత్తం ఏడు జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా, విశాల్ టీం విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. విజేతలకు అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, జ్ఞాపకశక్తి, పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇమ్రాన్ క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.00

## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి వైభవంగా లక్ష పుష్పార్చన,భక్తులకు అన్నదాన సేవ



**మీడియా టుడే న్యూస్,జూలై 25, గీసుకొండ**

మండలం లోని కొమ్మాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని,శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ స్వామివారికి లక్ష పుష్పార్చన మహోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు,లక్ష పుష్పార్చనను ఘనంగా నిర్వహించగా,ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.స్వామివారి దివ్య దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి మహా ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పి. ప్రసాద్, కొమ్మాల గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్,సూర్య తండ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాందారి రామాచార్యులు, విష్ణు,పవింద్ర, దేవాలయ సిబ్బంది,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సూర్యాపేట పట్టణం 32 వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్ : జూలై 25.**

పట్టణంలోని 32వ వార్డులో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పిఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. మున్సిపల్ వైస్ పర్సన్ నిమ్మల నివేదిత లక్ష్మి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్‌ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డిమాట్లాడుతూ...మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ కుంభం రాజేందర్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, షేక్ జహీర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగిల్ల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో జలసిరీ పారిశుద్ధ్య

## వనమహోత్సవం కార్యక్రమాలపై సమీక్ష సమావేశం



**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో జలసిరి,పారిశుద్ధ్యం మరియు వనమహోత్సవం కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్, డీఎల్పీఓ శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మరియు అడిషనల్ డీఆర్డీఓ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతుకు పంట కుంట, ప్రతి గ్రామానికి ఊట కుంట నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని వేగవంతంగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే జల సంరక్షణ, పారిశుద్ధ్యం మరియు పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ జె.రాములు నాయక్,ఎంపీఓ నారగోని శ్యామ్ కుమార్ గౌడ్, ఏఈ(పంచాయతీ రాజ్),ఏఈ (ఆర్డబ్ల్యుఎస్),విజిజ్ రామ్ జీ ఏపీఓ బి రమేష్ గౌడ్,ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం గోదాసు నరసింహ,టెక్నికల్ అసిస్టెంట్లు ఏ మల్లేశం, డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, డి నిర్మల, సీసీలు కొమురయ్య, హరిబాబు, కంప్యూటర్ ఆపరేటర్లు బి శ్రావణ్ కుమార్,ఎండీ మజీద్, నల్ల చంద్రస్వామి, మండల పరిధిలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు మరియు ఏఫ్ఏలు పాల్గొన్నారు.

## యాదాద్రి డివిజన్ పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం

**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు యాదాద్రి డివిజన్ పోలీసు సిబ్బంది కోసం యాదగిరిగుట్టలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఆర్కే ఆ కామినేని హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వారి 141వ ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పోలీసు సిబ్బందికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ప్రజల రక్షణ కోసం నిత్యం అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సును పరిరక్షించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, ఆర్కే హాస్పిటల్‌కు చెందిన డా. రాజ్‌కుమార్, యాదగిరిగుట్ట సీఐ భాస్కర్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్, ఆలేరు సీఐ యలాద్రి, యాదాద్రి డివిజన్‌కు చెందిన ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు సంక్షేమానికి తోడ్పాటునందిస్తూ ఈ ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్కే ఆ కామినేని హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ప్రతినిధులకు యాదాద్రి భువనగిరి పోలీసులు అభినందనలు తెలిపారు.



## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి -విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం లొంగాల్సిందేనని ఉద్ఘాటన

### లక్షలాది మంది భవిష్యత్తుతో ఆడుకున్న కేంద్రానికి చెంపపెట్టు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**

ఖమ్మం: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం తప్పకుండా లొంగాల్సిందేనని తేల్చిచెప్పారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు, భవిష్యత్తుతో ఆడుకున్న కార్పొరేట్-కాషాయ సర్కారుకు ఈ పరిణామం ఒక బలమైన చెంపపెట్టు అని ఆయన విమర్శించారు. ఈ సువర్ణాక్షర విజయం దేశవ్యాప్తంగా ఉన్న పోరాట శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపిందని పేర్కొంటూ శనివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.?రాహుల్ గాంధీ డిమాండ్ ను పెడచెవిన పెట్టారు?గత పార్లమెంట్ సమావేశాల్లోనే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ జరగాలని లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గట్టిగా డిమాండ్ చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి తప్పు జరగనట్లుగా అహంభావంతో వ్యవహరించిందని ఎంపీ రఘురాం రెడ్డి మండిపడ్డారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఆందోళనలు చేపట్టినా, రాహుల్ గాంధీ స్వయంగా ప్రధానమంత్రి నివాసం ముందు ధర్నా నిర్వహించినా... కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రతిపక్షాలు, ప్రజల డిమాండ్లను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఎట్టకేలకు విద్యార్థులు, రాహుల్ గాంధీ సంయుక్త పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ తొలిసారిగా దిగివచ్చి రాజీనామాను స్వీకరించాల్సి వచ్చిందని గుర్తుచేశారు.కేవలం రాజీనామాతో సరిపోదు.. సమగ్ర చర్చ జరగాలి?కేవలం కేంద్ర మంత్రి రాజీనామాతో ఈ సమస్యకు పూర్తి పరిష్కారం లభించదని, దీనిపై పార్లమెంట్‌లో లోతుగా చర్చ జరగాలని ఎంపీ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజీ ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలన్నింటినీ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా అహంభావాన్ని వీడి ప్రతిపక్ష పార్టీలకు, ప్రజల ఆకాంక్షలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని రఘురాం రెడ్డి హితవు పలికారు.

## డ్యూటీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 25.**

సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇకపై వైద్యులు, సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శనివారం ఆయన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులకు ఆలస్యంగా వచ్చినా, డ్యూటీలో నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాల్సిందే ఆసుపత్రి సిబ్బంది పనివేళలపై జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండాలని 100 శాతం బయోమెట్రిక్ హాజరు ఉండాలని స్పష్టం చేశారు. ఉదయం ఇన్ టైంలో పంచ్ చేయకపోయినా, సాయంత్రం ముందే వెళ్లిపోయినా అడ్మినిస్ట్రేటివ్ చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని, ఐడీ కార్డులు ధరించాలని ఆదేశించారు.ఓపీలో సీనియర్లు దాక్టర్లు ఉండాలి ఓపీ విభాగాల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు క్లినికల్ అవర్స్ లో విధిగా ఉండాలని సూచించారు. జూనియర్ డాక్టర్లపైనే భారం వేయకుండా సీనియర్లు నేరుగా రోగులను పరీక్షించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై స్పెషల్ ఫోకస్ చేయాలి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, మెడికల్ వార్డులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఫీవర్ కేసులు, అడ్మిషన్లు, డిశ్చార్జ్ వివరాలను అప్‌డేట్ చేయాలని చెప్పారు. మందుల కొరత లేకుండా బఫర్ స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సీఎస్ఆర్ నిధులతో కొత్త ఎక్విప్‌మెంట్‌ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, అత్యాధునిక శస్త్రచికిత్సల కోసం లాపరోస్కోపిక్ సెట్స్, అడ్వాన్స్ లాపరోస్కోపీ టవర్స్ కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు లేదా కలెక్టరేట్ గ్రాంట్ ద్వారా సమకూర్చుకోనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్లు జనార్దన్, అనిత, ఉపేందర్, యశ్వంత్, గీత, సంధ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మానవ హక్కుల ఫోరం గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమం



**మిర్యాలగూడ, జూలై 25 (మీడియా టుడే):**

మిర్యాలగూడ పట్టణ కేంద్రంగా పనిచేస్తున్న లివింగ్ హోప్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రపంచ మానవ హక్కుల ఫోరం గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఫోరమ్ తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో పాటు నల్గొండ, మిర్యాలగూడ నుండి వచ్చిన ప్రతినిధులు, భారతదేశం, దక్షిణకొరియా రెండింటిలోనూ జరిగిన మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జీవిత పవిత్రత ప్రతి మానవుని ప్రాథమిక హక్కులైన మానవ హక్కుల పట్ల భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆందోళన, అవగాహన పెరుగుతున్న తరుణంలో వారు హెచ్ డబ్ల్యూ పి ఎల్ చైర్మన్ మన్ హీలీని విడుదల చేయాలని కోరుతూ ఒక విన్నపత్రంపై సంతకం చేసి తమ ఉమ్మడి మద్దతును తెలియజేశారు. లివింగ్ హోప్ ప్రతినిధి ఎలీషా మాతాంగి, రిపబ్లిక్ ఆఫ్ కొరియాలో జరిగినట్లు ఆరోపించబడిన మానవ హక్కుల ఉల్లంఘన కేసును ప్రవేశపెట్టి, ఈ విషయంపై మరింత శ్రద్ధ వహించి, పరిష్కారం కనుగొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం చైర్మన్ మెన్ హీ లీకి 95 ఏళ్లు. ఆయనపై జరుగుతున్న నిర్బంధ విచారణకు ఒక మితిమీరిన చర్యగా పరిగణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన శాంతి దూతగా, ఆయన పారిపోతారని గాని, సాక్ష్యాలను నాశనం చేస్తారని ఎటువంటి ఆందోళనలు లేవు. అంతేకాకుండా ఈ చర్య కొరియా యుద్ధ వీరుడుగా రిపబ్లిక్ ఆఫ్ కొరియాకు ఆయన చేసిన సేవలను, ప్రపంచ శాంతిగా ఆయన చేసిన సేవలను విస్మరిస్తోందని ప్రపంచవ్యాప్తంగా వివిధ వర్గాల నుండి విమర్శలు వెల్లువెత్తాయని పేర్కొన్నారు.

# 'ప్రతి పాఠశాలకు అండగా ఉంటాం'

**బి. విజయేందర్ రెడ్డి**

**- యునైటెడ్ స్కూల్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో భద్రతపై అవగాహన సమావేశం**

**- 136 మందికి పైగా పాఠశాల ప్రతినిధులతో విద్యాసంస్థల రక్షణకు కార్యాచరణపై విస్తృత చర్చ**




**ఉప్పల్, జూలై 25 (మీడియా టుడే ప్రతినిధి):**
పాఠశాలల భద్రత, గౌరవ పరిరక్షణ, విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా యునైటెడ్ స్కూల్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశం విజయవంతంగా జరిగింది. బి విజయేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ పాఠశాలలకు చెందిన 136 మందికి పైగా ప్రతినిధులు పాల్గొని విద్యాసంస్థల భద్రత, చట్టపరమైన అవగాహన, పోలీసు శాఖతో సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశంలో బి విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలల భద్రత, గౌరవం, రక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. పాఠశాల ఎక్కడ ఉన్నా, ఎలాంటి సమస్య ఎదురైనా ప్రతి విద్యాసంస్థకు అండగా నిలిచి పూర్తి సహకారం అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.

### భద్రతే ప్రధాన లక్ష్యం

పాఠశాలలను బ్లాక్‌మెయిల్, వేధింపుల నుంచి రక్షించడం, సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)పై సరైన అవగాహన కల్పించడం, పాఠశాల ప్రాంగణాల్లోకి అనధికార ప్రవేశాలను అరికట్టడం, విద్యాసంస్థలు--పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం వంటి కీలక అంశాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు.

### మాదకద్రవ్యాలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగంపై అప్రమత్తత

ఎస్ఐ మధు విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగం, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు పాఠశాల యాజమాన్యాలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు శాఖ నుంచి పూర్తి సహకారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న ప్రధాన భద్రతా సవాళ్లను అధిగమించేందుకు పోలీసు శాఖ నుంచి నిరంతర సహకారం అందుతుందని తెలిపారు. పాఠశాలల భద్రత, రక్షణ విషయంలో అవసరమైన సమన్వయంతో ముందుకు సాగుతామని భరోసా ఇచ్చారు. పాఠశాల యాజమాన్యాలు, పోలీసు శాఖ, యునైటెడ్ స్కూల్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ పరస్పర సహకారంతో పనిచేస్తే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన, వేధింపులు లేని విద్యా వాతావరణాన్ని కల్పించడం సాధ్యమవుతుందని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. విద్యాసంస్థల రక్షణ కోసం ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలని సమావేశం పిలుపునిచ్చింది.

# విద్యార్థి విజయానికి ప్రతీక ఈ ఉద్యమం

**ఉద్యమానికి అండగా నిలిచిన రాహుల్ గాంధీ**

**ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు**



**మీడియా టుడే మధిర:**
భారత విద్యార్థి యువజన శక్తి మరోసారి ప్రజాస్వామ్యం విజయాన్ని చాటి చెప్పిందని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ఒక సాధారణ చాయ్ వాల ను దేశ ప్రధాని చేసే శక్తి ఉందని అదే రాజ్యాంగాన్ని క్రమశిక్షణ తప్పిన నియంతృత్వ పాలనను శాంతియుతంగా నిలువరించే ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలిగి ఉందని శనివారం ఒక ప్రకటనలు ఆయన పేర్కొన్నారు. అహింస గాంధీ మార్గాన్ని అనుసరిస్తూ విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన లడక్ సామాజిక కార్యకర్త విద్యావేత్త సోను వాంగ్చుంగ్ తో పాటు సిజెపి శ్రేణులు ఈ పోరాటానికి తోడ్పాటును అందించడం హర్షనీయమన్నరు .విద్యార్థుల ఉద్యమ పోరాటానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు తోడుగా అండదండగా నిలిచి వారికి మనోధైర్యంగా ముందు నడిపిన యువ నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన సోదరి ప్రియాంక గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశీర్వాదం ప్రజల కోరిక ప్రజల నిర్ణయం అంతిమ నిర్ణయం అన్నారు. శాంతియుత పోరాటాల ద్వారానే మార్పు సాధ్యమవుతుందని ఈ ఉద్యమం మరోసారి నిరూపించిందని స్పష్టం చేశారు. మధిర ప్రాంతంలో విద్యార్థులు పోరాటానికి సంఘీభావం ప్రకటించిన ప్రజాస్వామ్య వాదులకు, సామాజిక కార్యకర్తలకు, యువతకు ,మరియు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

# బొంద్రేట్‌లో 'తెలంగాణ జలసిరి'పై రైతులకు అవగాహన

**తానూర్ జులై 23 మీడియా టుడే**
ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా తానూర్ మండలం బొంద్రేట్ గ్రామంలో గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పంట కుంటలు, ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలపై వివరించి, పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీవో శివలింగయ్య, సర్పంచ్ రవీందర్ పాటిల్ సిందే, పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డి, టీఏ పోశెట్టి, ఐకేపీ వీవోఏ, సీఏ రాణి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్వి పాఠశాలలో గోరింటాకు సంబరాలు



**తానూర్, జులై 25(**
మండలంలోని ఎల్వి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం గోరింటాకు సంబరాలు ఘనంగా జరిగాయి. మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతూ నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు గోరింటాకు డిజైన్లతో సందడి చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హజారే శంకర్, భూమన యాదవ్, మాధవరావు, సుదర్శన్, రజనీకాంత్, శిరీష్ కుమార్, సుజాత దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ఆకస్మిక పర్యటనతో

# వెలుగులోకి అమీన్ పూర్ మండల ప్రజల సమస్యలు

**ఎస్ఐఆర్‌పై అవగాహన, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 25 :**
అమీన్ పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సూచన మేరకు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మండలంలోని బిరంగూడ, అమీన్ పూర్ డివిజన్ల పరిధిలోని పటేల్‌గూడ, కిష్టారెడ్డిపేట్ గ్రామాల్లోని సిద్ధార్థ కాలనీ, నందన హోమ్స్, బీహెచ్ఎల్ మెట్రో కాలనీ, హరవిల్లు కాలనీ, సుజనా లక్ష్మి ఫేజ్--3, ఫేజ్--4, సూర్యోదయ కాలనీ, భ్రమరాంబిక కాలనీ, వీఆర్సీ హోమ్స్, దుర్గా నగర్, శ్రీ కౌంటి, రెయిన్‌బో, ద్వారకా నగర్ తదితర సుమారు 20 కాలనీలలో శనివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ఉన్నతాధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి కాలనీలలోని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, విద్యుత్, పార్కులు, ప్రభుత్వ పాఠశాల పరిస్థితిని స్వయంగా పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు మాట్లాడుతూ, "ఇంతవరకు ఏ ప్రజాప్రతినిధి మా కాలనీల్లోకి వచ్చి మా సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భం లేదు. ఎన్నో సంవత్సరాలుగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం" అని తమ ఆవేదనను ఎమ్మెల్సీకి వివరించారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "హైదరాబాద్‌కు అత్యంత సమీపంలో ఉన్న ప్రాంతాల్లో కూడా సీసీ రోడ్లు లేకపోవడం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం, మురుగు కాలువలు పొంగిపొర్లడం అత్యంత బాధాకరం. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అత్యవసర పనులను వెంటనే ప్రారంభించాలి. లేకపోతే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను" అని అధికారులను ఆదేశించారు. దీనిపై అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ తో పాటు ఇతర అధికారులు స్పందిస్తూ, కాలనీల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపడతామని ఎమ్మెల్సీ కి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించు కోవాలని, అవసరమైతే దరఖాస్తులు సమర్పించి వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పటేల్‌గూడ గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి , అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత. నేడు నాటిన ప్రతి మొక్క భావితరాలకు జీవనాధారం. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలి" అని పిలుపునిచ్చారు. అమీన్ పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పోరాడటం భారతీయ జనతా పార్టీ లక్ష్యం. ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి పనులు జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. అదే విధంగా ప్రతి అర్హుడి ఓటు నమోదు అయ్యేలా ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహిస్తాం" అని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారమే భారతీయ జనతా పార్టీ ధ్యేయం. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపే పార్టీ బీజేపీ మాత్రమే. అభివృద్ధి, పారదర్శక పాలన, పర్యావరణ పరిరక్షణ, ప్రజాసేవలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుంది. ప్రజల ఆశీర్వాదంతో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధిస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. కాలనీల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి గారికి, అలాగే ఈ పర్యటనను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అమీన్ పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి, జిల్లా జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఏడి వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ, ఎమ్మార్వో వెంకటేష్, ఎంఈఓ సుధాకర్‌తో పాటు బీజేపీ నాయకులు అంజిరెడ్డి, రాజేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజేష్, షణ్ముఖ, శ్రీనివాస్ రెడ్డి, ఈర్ల భాస్కర్ ముదిరాజ్, శ్రీహరి, కృష్ణ ముదిరాజ్, చిన్న రాయల శ్రీనివాస్, రాకేష్, సముద్రాల కుమార్ గౌడ్, వెంకట్, జయ బాలరాజ్, చెక్క వెంకటయ్య, అశోక్, సురేష్, బీరయ్య, వడ్డే రమేష్, వివిధ కాలనీల సొసైటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపు**

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే,**
**స్టాఫ్ రిపోర్టర్: జూలై 25.**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లుతో రైతులపై అదనపు భారం పడుతుందని, వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలను పెంచడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడితేనే ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవచ్చని స్పష్టం చేశారు.ఆగస్టు 10న నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, వివిధ సంఘాల



నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు ఏకలక్ష్మీ, కొప్పుల రజిత, మేదర మెట్ల వెంకటేశ్వరరావు, శీలం శ్రీను, పల్లె వెంకట్ రెడ్డి, పోసనబోయిన హుస్సేన్, వట్టపు సైదులు, దండ వెంకటరెడ్డి, షేక్ సైదా, మిట్ట గనుపుల ముత్యాలు, దుగ్గి బ్రహ్మం, దేవరకొండ యాదగిరి, కడెం కుమార్, పందిరి సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, గుడిపురి వెంకటేశ్వర్లు, చెరుకు సత్యం, లింగారెడ్డి, నెమ్మాది లాజర్, దండ శ్రీనివాస్ రెడ్డి, శివ కృష్ణ, వజ్జా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు విబిజీ రామ్‌జీ ద్వారా

# కరువు ఉపశమన చర్యలు వేగవంతం చేయాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**




**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:**
ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విబిజీ రామ్ జీ పథకం ద్వారా కరువు ఉపశమన చర్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), జెడ్పీ సీఈఓలు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజినీర్లు, ఎంపీడీఓలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జలసిరి, విబిజీ రామ్ జీ,గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు,తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి హామీ పనులను విస్తృతంగా కల్పించాలని మంత్రి సూచించారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ, నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు, కరువు ప్రభావాన్ని తగ్గించే పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో మార్చి 31, 2027 నాటికి 12 కోట్ల వ్యక్తి పనిదినాలు (పర్సన్ డేస్) కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రస్తుతం నిర్దేశించిన 4.5 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామీణ కుటుంబాలకు తక్షణ ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు తగ్గకుండా ఉపాధి అవకాశాలు కల్పించేలా కూలీల సమీకరణ చేపట్టాలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సుమారు 2.26 లక్షల మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్న నేపథ్యంలో, జూలై నుంచి అక్టోబర్ వరకు ప్రతిరోజూ కనీసం 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధి కల్పించడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, చెరువుల అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ, కరువు నిరోధక పనులు మరియు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, పంచాయతీరాజ్ ఏఈలు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏఈలు సమన్వయంతో టీమ్‌గా పనిచేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో ఉపాధి హామీ పనులు, నీటి సంరక్షణ కార్యక్రమాలు, కరువు ఉపశమన చర్యలను వేగవంతం చేసి ప్రజలకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ గుర్రం సురేష్, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీర్ రాకేష్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, విబిజీ రామ్ జీ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



మీడియా టుడే

ఆదివారం, జూలై 26, 2026

## టీజీఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులకు పూల మొక్కలు అందించి, కలెక్టరేట్ కు ఆహ్వానించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
రైతు డిస్కం, రెడ్ కో వైస్ చైర్మన్ అండ్ ఎండి ముషారఫ్ ఫారూఖీ, టిజి ఎన్పిడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వారికి ఘన స్వాగతం పలికారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిబింబించేలా పూల మొక్కలను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థ, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చేపడుతున్న చర్యలు, విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయంపై సంక్షిప్తంగా వివరించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు టీజీఎన్‌పీడీసీఎల్ అందిస్తున్న సహకారాన్ని ఆయన అభినందించారు. ముషారఫ్ ఫారూఖీ, కర్నాటి వరుణ్ రెడ్డి లు జిల్లా యంత్రాంగం చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించేందుకు సంస్థ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందించడం, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## గోమాతను జాతీయ మాతగా ప్రకటించాలని పిట్లంలో సంతకాల సేకరణ ఉద్యమం



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 25:**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలో గోమాతను జాతీయ మాతగా ప్రకటించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సంతకాల సేకరణ ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజల నుంచి సంతకాలు సేకరించి, గో సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, గోమాతకు జాతీయ మాత హోదా కల్పించాలని కోరారు. అనంతరం సేకరించిన సంతకాల కరపత్రాలను కామారెడ్డి జిల్లా గోసేవ ఇన్‌చార్జి భోపాల్ సింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోమాత పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, "గోమాతను జాతీయ మాతగా ప్రకటించాలి" అని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమం చివరలో "జై గోమాత -- జై జై గోమాత, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పిట్లం పట్టణ సభ్యులు అశోక్ రాజ్, మధుసూదన్, శ్రీకాంత్, రాజు, సాయిలు, నారాయణ, బలరాం, శ్రీనివాస్ యాదవ్, రమేష్ గౌడ్, కురుమ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు నూతన సిపిఓ పుష్పగుచ్ఛం అందజేత!

**నూతన సిపిఓగా అదనపు బాధ్యతలు స్వీకరించిన కిష్టయ్య"**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 25:**
జిల్లాకు నూతన సీపీఓగా అదనపు బాధ్యతలు స్వీకరించిన కిష్టయ్య శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు పుష్ప గుచ్ఛాన్ని అందచేశారు.
ప్రస్తుత సీపీఓ జవహర్‌లాల్ ములుగు జిల్లాకు బదిలీపై వెళ్లిన నేపథ్యంలో,స్టాటిస్టికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కిష్టయ్యకు సీపీఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మమాట్లాడుతూజిల్లా అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లినసీపీఓ జవహర్ లాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు జన్మదిన వేడుకలు

**గజ్వేల్ జూలై 25(మీడియా టూ డే**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని అసోసియేషన్ సభ్యులు, మిత్రులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొల్లిబత్తుల నాగరాజు మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ నాయకులకు అసోసియేషన్ సభ్యులకు తోటి మిత్రులకు శ్రేయోభిలాషులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు ఫొటో మరియు వీడియో గ్రాఫర్స్ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగరాజుకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కావేరి యాదగిరి, సీనియర్ ఫొటో గ్రాఫర్లు, ఎల్లంరాజు,అల్వాల శ్రీను, వెన్నెల స్వామి,తౌటి శ్రీను, బండి కిరణ్, నాయిని శ్రీనివాస్, సంజు, నాయకం యాదగిరి, రాకేశ్, సంఘ సభ్యులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## తానూర్‌లో ప్రారంభమైన ఆధ్యాత్మిక శోభ

**-గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు.. హారతులతో స్వాగతం పలికిన మహిళలు**



**తానూర్, జూలై 24**
తానూర్ మండల కేంద్రంలో ఆషాఢ మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై ఆలయ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా సాగగా మహిళలు హారతులతో స్వామివారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆషాఢ మాస ఉత్సవాల ప్రారంభంతో తానూర్ గ్రామంలో భక్తి పారవశ్యం నెలకొని, గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు,యువకులు,భజన మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత సాధించిన విజయం

**ఇది నేటి భారత యువతరం (+జుచ్గీ ) యువత గెలుపు**

**నేటి తరం యువతకు నా అభివందనం -దరిపల్లి ప్రవీణ్ కుమార్**

**నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రియాంక గాంధీ సంఘటన ఆల్ ఇండియా**



**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:**
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువత గెలుపు ప్రియాంక గాంధీ సంఘటన ఆల్ ఇండియా నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను సరిదిద్దాలని గొంతెత్తిన కోట్లాది మంది విద్యార్థులు, యువత సాధించిన విజయమిది. యువత సత్యం ముందు నరేంద్ర మోదీ అహంకారం తలవంచింది. వారి అబద్ధపు రాజకీయాలకు ఇది ఓటమి. అసమర్థుడు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయాల్సిన పరిస్థితిని యువత కల్పించింది. నీట్ ప్రశ్నాపత్రం లీక్ జరిగిన తొలి రోజు నుంచే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీతో పాటు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ యువతకు న్యాయం చేయాలని వీధి పోరాటాల నుంచి పార్లమెంట్ వరకు నిరంతరం పోరాడుతున్నారు. ఈ పోరాటం కేవలం ఒక వ్యక్తి రాజీనామాతో ముగిసేది కాదు. దేశంలోని ప్రతి విద్యార్థికి పారదర్శకమైన, న్యాయమైన, అవినీతి రహిత విద్యా వ్యవస్థను అందించే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా మనం విచారించాల్సిన విషయం ఏంటంటే నీట్ పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రి ధర్మేంద ప్రధాన్ రాజీనామా కోరుతూ విద్యార్థులు చేసిన పార్లమెంటు మార్చ్ లో పోలీసులు ఆరెస్సెస్ ప్రైవేటు గూండాలు చేసిన దాడిలో ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పోలీసుల లాఠీ ఛార్జీలో గాయాలపాలై మరణించిన విద్యార్థినికి జోహార్లు, చదువు కోసం, న్యాయం కోసం పోరాడిన ధీర విద్యార్థిని. నీ ఆత్మకు శాంతి కూరాలి, ఈ అమానుష లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాను అని ప్రియాంక గాంధీ సంఘటన ఆల్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.

# శ్రీ పాండురంగ ఆశ్రమంలో ఘనంగా తొలి ఏకాదశి ఉత్సవాలు

**భక్తజన సంద్రాన్ని తలపించిన పాండురంగ ఆశ్రమం-ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు**



**మర్కూక్ జూలై 25(మీడియా టూ డే )**
మర్కూక్ మండలం భవనందాపూర్ గ్రామంలోని శ్రీ పాండురంగ ఆశ్రమంలో 95వ ఆషాఢి ఉత్సవాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. శనివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తుల తాకిడి మొదలైంది. మధ్యాహ్నానికి క్రమంగా భక్తుల తాకిడి పెరుగుతూ ఆశ్రమం భక్తజన సంద్రాన్ని తలపించింది. ప్రధాన ఆలయ మంటపంలో భక్తులు భజనల్లో మునిగిపోయిమైమరిచిపోయరు. మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాలు విరివిగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి భక్తులకు నిరంతరం ఫలహారం,తేనేటి సేవలను నిర్వాహకులు అందుబాటులో ఉంచారు. సుదూరం నుంచి ఏర్పాటు చేసిన క్యూలైన్ లలో భక్తులు ఓపిగ్గా నిల్చోని పాండురంగ స్వామిని దర్శనాలు చేసుకున్నారు. అనంతరం గురుదేవుల నిరాజనామృతం,ఁంచనకోట లలితామతి శర్మ ఆధ్వర్యంలో చక్రిభజన ,చిన్నారులు సంహిత,అభిజ్ఞ నృత్య ప్రదర్శన,కొడకండ్ల రాధాకృష్ణశర్మ నీరాజన సేవ,తిగుళ్ల వాసుదేవ శర్మ భవానంద స్వామి కథాగానం భక్తజనులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హాజరైన ప్రముఖులు రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరావు,సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,పిఆర్ టియు అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి,జగిత్యాల జిల్లా జడ్జి,మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తదితరులు హాజరై పాండురంగ స్వామిని దర్శించుకున్నారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు తొలుత గురుదేవుల నిరాజనామృతం,చంచనకోట లలితామతి శర్మ ఆధ్వర్యంలో చక్రిభజన చిన్నారులు సంహిత అభిజ్ఞ నృత్య ప్రదర్శన కొడకండ్ల రాధాకృష్ణశర్మ నీరాజన సేవ, తిగుళ్ల వాసుదేవ శర్మ భవానంద స్వామి కథాగానం భక్తజనులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్ ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# పేదల ఇళ్ల కూల్చివేతపై మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆందోళన

**బాధితులకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం**



**నారాయణఖేడ్:** మనూర్ మండలం బేల్లాపూర్ గ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేతను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం బాధితులను పరామర్శించారు. గత ప్రభుత్వంలో నిరుపేదలకు చట్టబద్ధంగా కేటాయించిన ఇంటి స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లను ప్రస్తుత ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అక్రమంగా బుల్డోజర్లతో కూల్చివేశారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి ధ్రువపత్రాలు అందజేశామని, ఇప్పుడు అదే ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని విమర్శించారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సిన ప్రభుత్వం, ఇప్పటికే నివాసం ఉంటున్న వారి గృహాలను నేలమట్టం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ గృహ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే పేదల పక్షాన పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం బాధితుల తరఫున మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సబ్ కలెక్టర్ ఉమాహారతికి వినతిపత్రం అందజేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ (FAC) అధికారిపై సమగ్ర విచారణ చేపట్టాలి

**నో యువర్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్‌కు ఫిర్యాదు**


Know Your Rights Society

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 25:**
నో యువర్ రైట్స్ సొసైటీ (రిజి. నెం. 177/2019) అధ్యక్షులు ఎస్. ఉమేష్ కుమార్ ఈరోజు హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీవీ) డైరెక్టర్‌ను కలిసి, ప్రస్తుతం డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ (ఖీూజ)గా పనిచేస్తున్న శ్రీ వాపర్ల ఆనందరావు సేవా వ్యవహారాలకు సంబంధించిన అభియోగాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులు, న్యాయస్థానాల్లో జరిగిన న్యాయ ప్రక్రియలు మరియు ఇతర సమాచారం ఆధారంగా పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఆయన నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, నోషనల్ ప్రమోషన్లు, ప్రభుత్వ అనుమతి లేకుండా స్వీయ రిలీవింగ్ ఆర్డర్ జారీ చేసుకున్నారనే అభియోగాలు, అలాగే అసాధారణ సెలవు (జు.ౌా.ౌా.) తదితర అంశాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అదేవిధంగా, సంబంధిత న్యాయస్థానాల్లో దాఖలైన కేసులు, ప్రభుత్వ ఉత్తర్వులు, సేవా నియమావళి మరియు శాఖ రికార్డులను పరిశీలించి, నోషనల్ ప్రమోషన్లు నిబంధనలకు అనుగుణంగా మంజూరయ్యాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. నో యువర్ రైట్స్ సొసైటీ అధ్యక్షులు ఎస్. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ ఫిర్యాదు పూర్తిగా ప్రజా ప్రయోజనం, పారదర్శకత, జవాబుదారీతనం మరియు సహజ న్యాయం (Natural Justice) సూత్రాల పరిరక్షణ కోసమే సమర్పించబడిందని తెలిపారు. వాస్తవ నిర్ధారణ అవసరమైన అంశాలన్నింటినీ వినతిపత్రంలో "అభియోగాలు" (Alleged) అనే పదంతోనే పేర్కొన్నామని, ఎవరిపైనా ముందస్తు నిర్ణయానికి రావడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. సంబంధిత అధికార యంత్రాంగం ఈ అంశంపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరిపి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని నో యువర్ రైట్స్ సొసైటీ కోరింది.

# ఢిల్లీ జంతర్ మంతర్ పోరాటం చారిత్రాత్మక విజయం

**బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సంబరాలు**





**మీడియా టుడే : బోధన్ (జూలై 25.) నిజామాబాద్ జిల్లా: .**
కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో శనివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ – ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్, సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు పి. వర్ధయ్య, సిపిఐ (ఎం) పార్టీ నాయకులు జె. శంకర్ గౌడ్, ఎం సిపిఐ (యూ) నాయకులు మోసిన్ మాట్లాడుతూ..ఢిల్లీ జంతర్ మంతర్‌లి వద్ద ఎస్ఎఫ్ఐ నాయకత్వంలోలి విద్యార్థి, యువకులు పోరాడి సాధించినది చారిత్రాత్మకమైన గొప్ప విజయంలి అని అన్నారు. దేశ విద్యార్థి, యువజన ఉద్యమం సాధించిన ఈ విజయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఇకపై ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని, రాజ్యాంగాన్ని గౌరవించాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు, బడా కార్పోరేట్ అనుకూల విధానాలను మానుకొని, కార్మిక వర్గానికి, యువకులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. లేనట్లయితే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి. నాగేశ్వర్, టి. గంగారాం, షేక్ కాజా, షేక్ నిజాం, హనుమాన్లు, శ్రీను, కృష్ణ, రాజు, బాలరాజు, శ్రీనివాస్, సాయి, సల్మాన్, హైమద్, మహమ్మద్ రఫీ, హబీబ్, శివకుమార్, ప్రేమ్ కుమార్ తదితర వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా పిట్లం విఠలేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తజనం



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 25:**
తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పిట్లం మండల కేంద్రంలోని శ్రీ పాండురంగ సహిత రుక్మిణి విఠలేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంత్ పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా శనివారం రాత్రి ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఆదివారం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకలకు పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## ప్రజాస్వామ్యం గెలిచింది ఆందోళనతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



నీట్ ప్రశ్న పత్రాలు లీకేజీ వ్యవహారంలో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా,విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ఏ ప్రభుత్వం మనుగడా సాగదుయువత, విద్యార్థులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ప్రశ్నాపత్రాలు లీకేజీ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించాలిరేపటి భవిష్యత్తు విద్యా వ్యవస్థది.ఇది దేశ యువత, విద్యార్థుల విజయం.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పారదర్శకత వహించాలి.ప్రశ్నాపత్రాలు లీకేజీ వ్యవహారంలో నిందితులను కఠినంగా శిక్షించాలి, అని ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ పేర్కొన్నారు.

## చిన్న కొడప్గల్ గ్రామంలో గడ్డి మందు పిచికారీ కార్యక్రమం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 25**



పిట్లం మండలంలోని చిన్న కొడప్గల్ గ్రామంలో గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో గడ్డి మందు పిచికారీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, ఖాళీ స్థలాలు, కలుపు మొక్కలు అధికంగా పెరిగిన ప్రాంతాల్లో గడ్డి మందు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్, గ్రామ కార్యదర్శి రాము పాల్గొని పనులను పరిశీలించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. గ్రామస్తులు కూడా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఘనంగా లోకల్ కేబుల్ న్యూస్ అంతర్ముఖం సిల్వర్ జూబ్లీ వేడుకలు

**మిర్యాలగూడ, జులై 25 (మీడియా టుడే):**



మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవి గ్రాండ్ హాల్ లో లోకల్ కేబుల్ వార్తలు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అంతర్ముఖం సిల్వర్ జూబ్లీ-2026 వేడుకలు అంతర్ముఖం నిర్వాహకులు, చైర్మన్ మర్రి ఎలియాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఖాజ హామీదుద్దీన్, అస్లాం, నాగయ్య లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అంతర్ముఖం చైర్మన్ ఎలియాస్ లు, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దిరావత్ స్కైలాబ్ నాయక్, డాక్టర్ రాజు, డాక్టర్ మునీర్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మోసిన్ అలీ, తెలంగాణ ఉద్యమకారుడు ప్రభాకర్ కస్తూరి, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, కౌన్సిలర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్ కుమార్, అయూబ్, మహేష్, లక్ష్మణ్, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, నాగరాజు, బంటు సైదులు, ఇటీకాల శివకృష్ణ, రచ్చ కృష్ణప్రసాద్, నల్లగంతుల నాగభూషణం, సైదులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, హెచ్ డబ్ల్యు పి ఎల్ సంస్థ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో ఘనంగా బీరన్న బోనాలు

**మీడియా టుడే న్యూస్, జూలై 25, చెన్నారావుపేట**



మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బీరన్న బోనాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా,కురుమ మహిళలు తమ ఇళ్ల నుండి బోనాలు తీసుకుని, డప్పు చప్పులు, డోలు వాయిద్యాల మధ్య,శివశక్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, నృత్యకారులతో కలిసి బీరన్న ఆలయానికి చేరుకున్నారు.అనంతరం కురుమ మహిళలు బీరన్న, మహంకాళి దేవతలకు నైవేద్యాలు సమర్పించి,కోరిన కోరికలు తీర్చాలని ప్రార్థించారు.బీరన్న బోనాలు సందర్భంగా గ్రామంలో సందడి కనిపించింది. ప్రజలు తమ దేవతలను పూజించి,వారి ఆశీస్సులు పొందడానికి ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక గ్రామంలోని సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం సందర్భంగా,గ్రామంలోని ప్రజలు తమ మతపరమైన సాంస్కృతిక విశ్వాసాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కురుమ పెద్దలు, కుండె కట్టయ్య, కుండె కొమురయ్య,కుండె సురేష్,సారి గొల్ల కుండె రవి, సుధాకర్,పోషాలు, నరిగె జనార్దన్, రవి,శివ,రాజు, భూషబోయిన కొమురయ్య, సతీష్ మరాటి నర్సయ్య,మంగ సదయ్య,ఆరె చిన్న కట్టయ్య,శివయ్య,మహిళలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

### - ఎస్ చిరంజీవి -ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ ఎ




నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేసి అర్హులైన పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, అలాగే అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎస్. చిరంజీవి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పేద కుటుంబాలు సొంత ఇల్లు, ఇంటి స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గ్రామాల్లో జనాభా పెరగడం, నివాస స్థలాల కొరత కారణంగా అనేక కుటుంబాలు ఇరుకైన ప్రదేశాల్లో నివసించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని కొందరు అక్రమంగా ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి కబ్జాలను అరికట్టి, ప్రభుత్వ భూములను పరిరక్షించి, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే నారాయణఖేడ్ పట్టణంలో కూడా ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు జరిగినట్లు పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాలు, పట్టణాల్లోని ప్రభుత్వ భూములను సమగ్రంగా సర్వే చేసి, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇంటి స్థలాలు కేటాయించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు లక్ష్మణ్ సోయల్ సురేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఓటు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకటే ఓటు ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 25**

జిల్లాలో డబుల్ ఓటు లేకుండా ప్రతి ఓటరికి ఒక్కటే ఓటు ఉండేలా చేపట్టిన సర్ ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీల సహకారం చాలా అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఐడిఓసి. కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి అండ్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి యువత ఓటరుగా నమోదు కావాలని, అందుకు రాజకీయ పార్టీలు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ఓటర్ల జాబితాలో పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్ల తొలగింపులను నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లు నియమించుకోవడం ద్వారా ఈ ప్రక్రియ మరింత సమర్థవంతంగా జరుగుతుందని సూచించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలని సూచించారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో కొన్ని వార్డుల్లో నమోదు తక్కువగా ఉన్నందున ఆయా వార్డులపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో డిజిటలైజేషన్ ప్రక్రియ 84.12 శాతం పూర్తి అయిందని అయితే పురపాలక పరిధిలో 70 శాతం జరిగిందని వేగవంతానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. సర్ ప్రక్రియ ఆగస్టు 3వ తేదీతో ముగియనున్నందున అర్హులైన ప్రతి ఓటరు ఎన్యూమరేషన్



ఫారాలు నింపి బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని స్పష్టం చేశారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య,ఎన్నికల విభాగం డిటి అబ్బాస్,నవీన్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని తమ సూచనలు తెలియజేశారు.

# మోడ్రాన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యం లో కబడ్డీ క్రీడాలు ప్రారంభం



**కోదాడ :-జులై 25(మీడియా టుడే )**
మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు కోదాడ ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ మోడరన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు మరియు ప్రధాన కార్యదర్శి కుంభం రామ్ రెడ్డి గారు విచ్చేసి ఈ జిల్లా స్థాయి టోర్నమెంట్ను ప్రారంభించారు ఈ మోడ్రన్ కబడ్డీ అన్ని కబడ్డీ ల కన్నా భిన్నంగా ఉంటుందని అదేవిధంగా ఇందులో ఇందులో మూడు రౌండ్లు ఈ రౌండ్ కు మొదటగా అమర్ ఫామ్ రెండవ జెమినీ ఫామ్ మూడవది సంజీవిని ఫామ్ ఇలా ఆటలు తెలియజేశారు అదేవిధంగా రానున్న కాలంలో ఈ మోడ్రన్ కబడ్డీ గ్లోబల్ కబడ్డీగా అంచలంచల్గా ఎదుగుతుందని ఆయన తెలియజేశారు మరియు నాలుగువజాతీయ స్థాయి పోటీలు తెలంగాణలోని సూర్యాపేట నడిబొడ్డున నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు అదే విధంగా ఈ మోడ్రన్ కబడ్డీ రానున్న రోజులలో నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ మరియు రీజనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ లో ఇంక్లూడ్ కాబోతుందని ఆయన తెలియజేశారు అదేవిధంగా పోటీలను ప్రారంభించారు యొక్క జిల్లా స్థాయి పోటీలకు నలుమూలల మండలాల గ్రామాల నుండి 30 టీమ్స్ విచ్చేసాయని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోదాడ మండల ఎంఈఓ సెలీమ్ షరీఫ్ గారు జాతీయ ట్రెజరర్ తాడం రవికుమార్ మరియు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మరియు మోటార్ కబడ్డీ జిల్లా అధ్యక్షులు రమేష్ గారు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పటేల్ నరసింహారెడ్డి గారు బద్దం భద్రారెడ్డి గారు టీ కే ఆర్ చాకబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ఇతర జిల్లాల నుంచి వచ్చినటువంటి మరియు కోచర్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ కోదాడ మండలంలో సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో మెగా మోడ్రన్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.

# ఎస్‌బిఐ ఆశస్కాలర్షిప్2026 దరఖాస్తులు ప్రారంభం

### విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు

**నేలకొండపల్లిజూలై 25 మీడియా టుడే ప్రతినిధి**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ప్లాటినం జూబ్లీ 'ఆశ'స్కాలర్షిప్-20265 అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు అదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ స్కాలర్షిప్ ద్వారా 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు రూ. 15,000, డిగ్రీ విద్యార్థులకు రూ. 75,000, పీజీ విద్యార్థులకు రూ. 1,50,000, ఐఐటీ విద్యార్థులకు రూ. 2,00,000, ఐఐఎం విద్యార్థులకు రూ. 5,00,000, వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు రూ. 2,00,000, అలాగే విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఏడాదికి రూ. 15 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 75 శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించి, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షల నుంచి రూ. 6 లక్షల లోపు ఉన్న విద్యార్థులు భారతీయ ఈ స్కాలర్షిప్కు అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ మార్కుల మెమో, ఆధార్ కార్డు, ఫీజు చెల్లించిన రసీదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్బుక్ ప్రతితో కలిసి సెప్టెంబర్ 4లోపు



ఒఒఒ.ంఎఅటుుంష్ట్రు ఒఎష్ట్రశ్రీశ్రీఖతీంష్ట్రఅజూ.శీతీస్ర వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అన్ని వర్గాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యాకూబ్ పాషా కోరారు. మరిన్ని వివరాల కోసం 85208 60785 ను సంప్రదించవచ్చని లేదా పై వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

## 95వ ఆషాఢ ఉత్సవాల్లో శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పి ఆర్ టి యు నాయకులు



**మర్కూక్ జూలై 25(మీడియా టూ డే )**
సిద్దిపేట జిల్లా మర్కూక్ ?మండలం భావనందాపూర్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాండురంగ ఆశ్రమంలో అత్యంత వైభవంగా జరుగుతున్న 95వ ఆషాఢ ఉత్సవాలలో భాగంగా శాసన మండలిసభ్యులు శ్రీపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ?ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయనతో పాటు పి ఆర్ టి యు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ?ఉత్సవాల సందర్భంగా ఆశ్రమానికి చేరుకున్న నాయకులకు ఆశ్రమ కమిటీ సభ్యులు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఆదరాశి పల్లి శశిధర్ శర్మ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా అర్చకులు వారికి స్వామివారితీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం గావించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మర్కుక్ మండల అధ్యక్షులు శ్రీ రేవల్లి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్ రామకృష్ణారెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే.నరసింహులు రమణారావు స్థానిక సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే ఓటు హక్కు కోల్పోతారు

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్




**కుమారం భీమ్ ఆసిఫాబాద్, జూలై25 ( మీడియా టుడే ):** ప్రజలెవరూ నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తమ ఎస్ఐఆర్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్ సూచించారు. పట్టణంలోని బజార్ వాడి పరిధిలో శనివారం 'ఎస్ఐఆర్' (ా×=) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్ స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన సమయంలో దరఖాస్తు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, కావున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి, సంబంధిత బిఎల్ఓ (దీూా)లకు త్వరితగతిన అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దూడల అశోక్, సాయి శ్రవణ్, బిఎల్ఓ లక్ష్మీ, మున్సిపల్ సిబ్బంది రామయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం మెడల్ సోలార్ విలేజ్ పనులు వేగవంతం చేయాలి!

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 25**

జిల్లాలోని కాటారం మోడల్ సోలార్ విలేజ్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారంఐడిఓసికార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పి.ఎమ్. సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' కింద మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపికైన కాటారం మండల కేంద్రంలో సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటుపై రెడ్ కో, విద్యుత్తు,పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.టిజిఎన్పిడిసిఎల్ పరిధిలోని క్లస్టర్-3 కింద కాటారం గ్రామంలో మొత్తం 700 గృహాలకు 1,400 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని, ఈ ప్రాజెక్టును కేంద్రీయ భండార్, హైదరాబాద్ సంస్థ 180 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. సాంకేతిక ప్రమాణాలు ప్రాజెక్టు నిబంధనలకు అనుగుణంగా మాడ్యూల్ వినియోగించాలని స్పష్టం చేశారు. ప్రతి మాడ్యూల్‌పై తయారీ వివరాలతో కూడిన ఆర్ ఎఫ్ ఐ డి (=ఖీ×ఱ) ట్యాగింగ్ తప్పనిసరి చేయాలని అన్నారు. గుడిసెలు మరియు ఎత్తైన నిర్మాణాలపై సోలార్ ప్లాంటు ఏర్పాటుకు అనుమతి లేదని తెలిపారు. ప్లాంట్ స్థాపన అనంతరం 5 సంవత్సరాల పాటు ఉచిత నిర్వహణ అందించాల్సి ఉందని, సమస్యలు తలెత్తితే 72 గంటల్లో పరిష్కరించాలని తెలిపారు. పనుల పురోగతిరెడ్ కో మరియు టిజిఎన్ పిడిసిఎల్ నివేదికల ప్రకారం కాటారంలో ఇప్పటివరకు334 గృహాల సర్వే పూర్తి కాగా 110 ఇళ్ల రూఫ్‌టాప్స్ గుర్తించారని,99 గృహాలకు మెటీరియల్ ఏర్పాటు జరిగినట్లు తెలిపారు. సౌర విద్యుత్ వినియోగం ద్వారా ఉచితంగా విద్యుత్ ఇవ్వడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రాజెక్టును విజయవంతం చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రెడ్ కో డిఎం రాజేందర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్, డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కాటారం డివిజన్ పరిధిలో 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ విజయవంతంగా విద్యుత్ సరఫరాకు అనుసంధానం

## విద్యుత్ శాఖఎస్ఈ రమేష్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 25:**
జిల్లాలోని కాటారం డివిజన్ పరిధిలో 33 కేవీఇంటర్‌లింకింగ్ లైన్ విజయవంతంగా విద్యుత్ సరఫరాకు అనుసంధానం చేయబడినట్లు విద్యుత్తు శాఖ ఎస్.ఈ రమేష్ తెలిపారు.ఏఎంఆర్ 4 పోల్స్ డీపీ స్ట్రక్చర్ నుండి 33/11 కేవీ సబ్ స్టేషన్ పెద్ద తుండ్ల వరకు నిర్మించిన ఈ ఇంటర్‌లింకింగ్ లైన్ విజయవంతంగా చార్జ్ చేయబడిందని ఆయన పేర్కొన్నారు.ఈ లైన్ ద్వారా ఏ ఎంఆర్ 33/11 కేవీ తాడిచెర్ల మరియు 33/11 కేవీ పెద్ద తుండ్ల సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరామరింతమెరుగుపడుతుందని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ ద్వారావిద్యుత్‌అంతరాయాలు తగ్గి,వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందనిఎస్.ఈ రమేష్ వివరించారు.ఈ పనులను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులను మరియు సిబ్బందిని ఆయన అభినందించారు.

# నారగుట్టపై మైనింగ్ క్రషర్ మిల్లు ఏర్పాటును రద్దు చేయాలి

## 28 మైనింగ్ క్రషర్ మిల్లు ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

**మీడియా టుడే, జూలై25/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని తోక్మాపురం , గౌస్ నగర్, ఎర్రంబల్లి, నమాత్ పల్లి గ్రామల మధ్యన ఉన్న నారగుట్టపై స్టోన్ క్రషర్ మిల్లును ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వవద్దని వెంటనే మిల్లు ఏర్పాటును రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈనెల 28న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ జిల్లా కలెక్టర్ రద్దు చేయాలని లేకపోతే అన్ని వర్గాల ప్రజలను సమీకరించి అడ్డుకుంటామని ఒక ప్రకటన ద్వారా వారు హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో అధికారిక మరియు అనధికారిక లెక్కల ప్రకారం సుమారు 40 కి పైగా స్టోన్ క్రషర్ మిల్లులు మరియు క్వారీలు వివిధ మండలాల్లో ముఖ్యంగా భువనగిరి, భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్, తుర్కపల్లి, బీబీనగర్ వంటి ప్రాంతాలలో విస్తరించి ఉన్నాయని తెలిపారు. స్టోన్ క్రషర్ మిల్లుల వల్ల స్థానిక ప్రజలు, పర్యావరణ కాలుష్యం ఎదుర్కొంటున్నారని తెలిపారు. తీవ్రమైన వాయు దుమ్ము కణాలు రాళ్లను క్రష్ చేసేటప్పుడు మరియు లారీల ద్వారా రవాణా చేసేటప్పుడు విపరీతమైన మైక్రో ధూళి గాల్లోకి లేస్తుందని క్రషర్ల చుట్టుపక్కల ప్రాంతాలు ఎప్పుడూ దుమ్ము, ధూళితో నిండిపోయి సరిగ్గా దారి కనిపించని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల శ్వాసకోశ వ్యాధులు మరియు నిరంతరం దుమ్మును పీల్చడం వల్ల స్థానిక ప్రజలు, చిన్నపిల్లలు మరియు వృద్ధులు అస్తమా, బ్రాంకైటిస్ వంటి ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాతి ధూళి వల్ల ఊపిరితిత్తులకు వచ్చే ప్రాణాంతకమైన 'సిలికోసిస్' వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారని కళ్లమంటలు, చర్మ అలర్జీలు కూడా వస్తాయని తెలిపారు. భారీ యంత్రాల శబ్దాల వలన క్రషర్ మిల్లుల్లో వాడే భారీ గ్రైండింగ్ మిషన్లు, బ్రేకర్ల వల్ల రాత్రింబగళ్లు విపరీతమైన శబ్ద కాలుష్యం ఏర్పడుతుందని, స్థానికుల్లో నిద్రలేమి, వినికిడి లోపం మరియు మానసిక ఒత్తిడి పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయం కూడా దెబ్బతింటుందని, పంట దిగుబడి తగ్గుతుందని , భూగర్భ జలాలు తగ్గుతాయని, సహజసిద్ధమైన కొండలు , గుట్టలు




కూడా మాయమవ్వడం వల్ల స్థానిక జీవవైవిధ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తంచేశారు. భారీ లోడుతో కూడిన టిప్పర్లు , లారీలు నిరంతరం తిరగడం వల్ల గ్రామీణ రోడ్లు పూర్తిగా ధ్వంసమైపోతాయని, వేగంగా వెళ్లే లారీలు, వాటి నుంచి రోడ్డుపై పడే రాళ్ల ముక్కలు మరియు లేచే దుమ్ము వల్ల ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ఇలాంటి ప్రమాదకరమైన స్టోన్ క్రషర్ నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని నర్సింహ పిలుపునిచ్చారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

- ఉప్పల్ స్కైవాక్‌లో ప్రత్యేక కార్యక్రమం
- మెట్రో స్టేషన్‌లో మాక్‌డ్రిల్ నిర్వహణ




**ఉప్పల్, జూలై 25 ( మీడియా టుడే ప్రతినిధి):**
డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఉప్పల్ స్కైవాక్ వద్ద శనివారం ఉప్పల్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరుపై మాక్‌డ్రిల్ చేపట్టారు.ఈ సందర్భంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో రామలింగారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రజనీకర్, చిరంజీవి, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొని ప్రజలకు భద్రతా సూచనలు, సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే మార్గాలను వివరించారు. అనంతరం ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులను సురక్షితంగా తరలించే విధానం, భద్రతా చర్యలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొన్నారు.




# "ప్రతి నీటి చుక్కను సంరక్షించుకుందాం

## - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" -ప్రజలు కూడా దీనిని తమ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి




ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత: మంత్రి పొన్నం ప్రభాకర్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 25:**
హైదరాబాద్‌లో భూగర్భ జలాలను పరిరక్షించడం, వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షపు నీటి సంరక్షణ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజెక్షన్ పాయింట్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, హార్వెస్టింగ్ బోర్‌వెల్స్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం "ప్రతి నీటి చుక్కను సంరక్షించుకుందాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో మొక్కలు నాటి, వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సైఫాబాద్ సైన్స్ కళాశాల విద్యాబోధనతో పాటు వర్షపు నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలుస్తూ సమాజానికి మార్గదర్శకత్వం వహించడం అభినందనీయమన్నారు.నేటి పరిస్థితుల్లో ప్రతి వ్యవస్థ నీటిపైనే ఆధారపడి ఉందని, కురిసే వర్షపు నీటిని డ్రైనేజీల ద్వారా వృథాగా కాలువల్లోకి వెళ్లనివ్వకుండా భూగర్భ జలాల్లోకి ఇంకేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో రాతి నిర్మాణాలు, సిమెంట్ రోడ్ల విస్తరణ కారణంగా వర్షపు నీరు సహజంగా భూమిలోకి ఇంకే పరిస్థితి తగ్గిపోయిందని, అందువల్ల నగరంలోని ప్రతి ఇల్లు, ప్రతి సంస్థలో ఇంకుడు గుంతలు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.నిజాం కాలం నుంచే హైదరాబాద్‌లో నీటి సంరక్షణ కోసం అనేక చెరువులు నిర్మించారని గుర్తు చేసిన మంత్రి, ఆ సంప్రదాయాన్ని ఆధునిక పద్ధతులతో కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. 2016 నుంచి హైదరాబాద్‌లో భవన నిర్మాణ అనుమతుల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను తప్పనిసరి చేసిన విషయాన్ని గుర్తుచేశారు.గత కొద్ది రోజులుగా నగరంలో రోజువారీ నీటి ట్యాంకర్ల వినియోగం సుమారు 4 వేల నుంచి 12 వేల వరకు పెరిగిందని పేర్కొంటూ, ఇది రాబోయే నెలల్లో నీటి అవసరం మరింత పెరిగే సూచనగా భావించాలన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హైదరాబాద్‌లో ఇప్పటికే 3 వేల నుంచి 4 వేల వరకు బోర్‌వెల్స్ ఎండిపోయాయని, అలాంటి బోర్‌వెల్స్‌కు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఇంజెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తే అవి తిరిగి నీటి నిల్వలను పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం హార్వెస్టింగ్ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నప్పటికీ ప్రజలు కూడా దీనిని తమ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు.కృష్ణా, గోదావరి, నాగార్జునసాగర్, సింగూరు, మంజీరా, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టుల ద్వారా రైతుల అవసరాలను సమన్వయం చేస్తూ హైదరాబాద్ నగరానికి తాగునీరు అందిస్తున్నప్పటికీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటి సంరక్షణే శాశ్వత పరిష్కారమని మంత్రి అన్నారు.2024 అక్టోబర్ 2న రాష్ట్రంలో భారీ స్థాయిలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఈ కార్యక్రమం అమలులో రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉండగా, త్వరలోనే మొదటి స్థానానికి చేరుకునే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.త్వరలోనే మంత్రుల నివాసాలు, కార్యాలయాలు, శాసనసభ, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్‌ను తప్పనిసరి చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం తమ ఇళ్లలోనే కాకుండా బంధువులు, స్నేహితుల ఇళ్లలో కూడా హార్వెస్టింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేసేలా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను ఒక ఉద్యమంగా, సామాజిక బాధ్యతగా తీసుకుని ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టుకోవాలని, తద్వారా భావితరాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించగలమన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) విధానాన్ని అమలు చేస్తోందని, వాహనం కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికీ ఒక మొక్కను అందించే కార్యక్రమాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ అద్దంకి దయాకర్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రియాంక అల, జలమండలి ఎండీ శ్రీ అశోక్ రెడ్డి, సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్య పరిష్కారం



**రాయికల్-మీడియా టుడే-జూలై 25:**
రాయికల్ మండలం మంగ్యానాయక్ తండా, లోక్యానాయక్ తండాలో గత కొద్ది సంత్సరాలుగా లో వోల్టేజ్ సమస్య అధికంగా ఉండేది. గ్రామస్థులు సమస్యను ఏఈ రాజేశం, లైన్ మెన్ ఆంజనేయులు దృష్టికి తీసుకెళ్లగా రెండు 25కేవీ ట్రాన్స్ఫార్మర్లు వేసి అధిక లోడ్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బందిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ సూర్య నాయక్, కార్యదర్శి మౌనిక, ఆశ కార్యకర్త సుమలత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో SIR పురోగతిపై సమీక్షా సమావేశం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 25 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో పోలింగ్ స్టేషన్ల వారీగా Special Summary Revision (SIR) కార్యక్రమ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కందుకూరు మండల ఆర్డీవో, మహేశ్వరం నియోజకవర్గ ఈఆర్వో (ERO) హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సమీక్షా సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని అధికారులతో కలిసి ూ×= ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, పోలింగ్ స్టేషన్ల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొంటూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి ూ×= కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు (BLAs), స్థానిక రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ (=ఔూం) అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, స్వచ్ఛంద సంస్థల (చీ+ూం) ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళసూత్రం లాక్కునేందుకు యత్నం నిందితుడి పట్టివేత

**- బాధితురాలి కేకలతో అప్రమత్తమైన కుమారుడు, స్థానికులు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఉప్పల్ పోలీసులు**

**ఉప్పల్, జూలై 25 ( మీడియా టుడే ప్రతినిధి)**

ఉప్పల్ మెట్రో స్టేషన్ సమీపంలో మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కునేందుకు యత్నించిన వ్యక్తిని బాధితురాలి కుమారుడు, స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.ఉప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం వ్యక్తిగత పనిమీద తన కుమారుడు ధీరజ్‌తో కలిసి కోదాడకు వెళ్లేందుకు నడుచుకుంటూ వెళ్తున్న మహిళను లక్ష్యంగా చేసుకున్న ఓ వ్యక్తి, ఉప్పల్ మెట్రో స్టేషన్ సమీపంలో వెనుక నుంచి వచ్చి ఆమె మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కునేందుకు ప్రయత్నించాడు.బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో ముందుగా నడుస్తున్న కుమారుడు ధీరజ్‌తో పాటు అక్కడే ఉన్న స్థానికులు వెంటనే స్పందించి నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం విచారణలో అతడు బోడ దేవేందర్గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## సర్ మహా సంపర్క్ అభియాన్‌పై 45వ డివిజన్ లో బీజేపీ జిల్లా సమీక్షా సమావేశం

**నిజామాబాదు జులై 25 (మీడియా టుడే ప్రతినిధి):**



సర్ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు 45వ డివిజన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి పోలింగ్ బూత్ అధ్యక్షులు , డివిజన్ ముఖ్య నాయకులతో (ూ×=) సర్‌ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులాచారి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. సర్ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, వంద శాతం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా అత్యంత కీలకమైన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలను.. ప్రతి ఒక్క ఓటరు నుండి సేకరించి కచ్చితంగా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్‌కు (దీూా) సబ్మిట్ చేసేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మోర్చ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణు , సదానంద్, దొంతుల సురేష్ బొబ్బిలి రమేష్ పోలింగ్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి : డిఎల్పిఓ.



**నడిగూడెం, జూలై 25(మీడియా టుడే)-:**

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోదాడ డివిజనల్ పంచాయతీ అధికారి పార్థసారథి అన్నారు. మండలంలోని నడిగూడెం, నారాయణపురం గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయతీలకు సంబంధించిన శానిటేషన్,ఇతర రికార్డులను పరిశీలించారు. నారాయణపురం గ్రామంలో నర్సరీలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం తీసుకోవాలని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు,పంచాయతీ కార్యదర్శులు యలక ఉమారాణి,ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్ వజ్ర రాజు



**మీడియా టుడే న్యూస్,జూలై 25, గీసుకొండ**

మండలం లోని కొనాయమాకుల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వజ్ర రాజు గ్రామంలోని నర్సరీ లోని చెట్లను కుటుంబానికి 6 మొక్కలు చొప్పున 6 రకాల మొక్కలను సర్పంచ్ వజ్ర రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రతి కుటుంబం బాధ్యతగా ఇచ్చిన మొక్కలను సంరక్షించి చెట్లు గా తయారు చేయాలనీ దీని ద్వారా సకాలంలో వర్షాలు పడి పంటలు మంచిగా పండుతాయని కరువు కాటకాల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చని,మంచిగా మొక్కలు పెంచిన కుటుంబాలను గుర్తించి వారికీ గ్రామపంచాయతీ తరుపున సన్మానం చేసి బహుమతులు అందిస్తామని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, ఉప సర్పంచ్ పీసాల రాజేశ్వర్ రావు,వార్డు సభ్యులు పీసాల రాధాబాయి, డోలే స్రవంతి,పోలీస్ విజయ,షాపురం మౌనిక,మార్గం రాజు, మార్గం వెంకటేష్, జహీరుద్దీన్, కారాబర్ రమేష్.ఫీల్డ్ అసిస్టెంట్ రాజమహమ్మద్ మాజి ఉప సర్పంచ్ పీసాల నర్సింగరావు, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ రహీం,తాబేటీ నరేందర్,మాజి వార్డు సభ్యులు పీసాల సుజాత,పోలీస్ వెంకటేష్,పిసాల రాధ,చిప్ప రమ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెక్లెస్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ లైట్ ర్యాలీ

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )**



**జూలై 25 న్యూస్,**

హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాండిల్ లైట్ ర్యాలీలో డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, పున్న గణేష్, లింగస్వామి గౌడ్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగిస్తూ దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో పనిచేస్తాడని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, యువజన కార్యకర్తలు, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఢిల్లీ విద్యార్థులపై పాషవిక దమనకాండకు పాల్పడిన

# పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి

**-నీట్ పేపర్ లీకేజీతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులకు కోటి నష్టపరిహారం ఇవ్వాలి.**

**-కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఐక్య పోరాట విజయకేతనానికి నిదర్శనం.**

**-విద్యార్థి యోధులకు అభినందనలు. - -కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు.**



**మహబూబ్‌నగర్. జూలై25(మీడియా టుడే):-**

విద్యా వ్యవస్థ మూలాలను విధ్వంసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరుపై ఢిల్లీ నడిబొడ్డున శాంతియుతంగా విరోచితంగా పోరాడుతున్న విద్యార్థులపై పాషవిక దమనకాండతో లాఠీ చార్జ్, వాటర్ ఫిరంగు, బాష్పవాయువు గోళాల తో విచక్షణ రహితంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఢిల్లీ దమన కాండ లాఠీ చార్జీల నిరసిస్తూ ఢిల్లీ విద్యార్థుల పోరాటాలకు సంఘీభావంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఏఐటీయూసీ, టియుసిఐ, టిఎప్టియు, ఐఎన్టియుసి, బిఆర్ టియు,టిఎన్టియుసి, తదితర కార్మిక సంఘాల నేతృత్వంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సురేష్, టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్,టిఎప్టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎం.ఖలీల్, ఐఎన్టియూసి జిల్లా కార్యదర్శి మాకం రామ్మోహన్, బిఆర్టియు జిల్లా నాయకులు బాబు మియ్య, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు ధన్వాడ రాములు మాట్లాడుతూ:- పరీక్ష పేపర్ లీకేజీ అంశంపై ప్రారంభమైన విద్యార్థుల విరోచిత పోరాటాని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉక్కు పాదంతో అనచి వేయాలని కుట్రలు చేస్తుందని ఆరోపించారు. శాంతియుత విద్యార్థుల పోరాటం పైన కేంద్ర ప్రభుత్వం క్రూరంగా ధమన కాండను ప్రయోగించడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. విద్యార్థుల ఐక్య పోరాటం పాలక వర్గ పీఠాలను కదిలిస్తుందని దాని నుండి ఉపశమనం కోసమే ప్రధాని మోడీ పోరాటానికి తలొంచి దిగి వస్తున్నారని అన్నారు. ఢిల్లీలో పోరాటమైన విద్యార్థుల పోరాటం గల్లి నుంచి ప్రపంచ స్థాయికి పాకిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల పేరుతో కార్మిక వర్గం ఉసురు తీసే విధానాలను అవలంబిస్తుందని విద్యార్థుల పోరాటం స్ఫూర్తిగా తీసుకొని రైతాంగ కార్మిక వర్గం పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఐక్య పోరాటానికి నిదర్శనమని విద్యార్థి యోధులకు విప్లవ జేజేలు అని అభినందించారు. నీట్ పరీక్షలో మృతి చెందిన బాధిత విద్యార్థి కుటుంబాలకు కోటి నష్టపరిహారం అందించాలని, పోలీస్ దమనకాండకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకుపోయే విధంగా భవిష్యత్తు ఉద్యమ కార్యచరణకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. కార్మిక సంఘాల ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటియుసి, సిఐటియు, టియుసిఐ, ఐఎన్టియుసి,బిఆర్టియు ,టిఎన్టియుసి, ఇతర కార్మిక సంఘాల జిల్లా నాయకులు రాజ్ కుమార్,ఖమర్ అలి,వరద గాలేన్న, వెంకటయ్య,గట్టన్న, పాష,చెన్నయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా వారి మందిరములో

# శ్రీ సాయి లింగేశ్వరునికి రుద్రాభిషేకం







**వనపర్తి జిల్లా మీడియా ప్రతినిధి .రమేష్ రెడ్డి జూలై 25**

వనపర్తి శ్రీ సత్య సాయి మందిరం లో తొలి ఏకాదశి పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు ఓంకారం సాయి గాయత్రి, భజన,7 గంటలకు శ్రీ సాయి లింగేశ్వరునికి ఏకాదశ ద్రవ్య రుద్రాభిషేకం, ఏకవార మహా రుద్రాభిషేకం నిర్వహించినారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు శ్రీ సత్య సాయి సేవాదళ్ సభ్యులు నిర్వహించినారు ఇలాంటి చక్కటి అవకాశం కల్పించినందుకు భక్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ సి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సాయి లింగేశ్వరుడు కృపతో అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడు కృపతో తొందరగా వర్షాలు వచ్చి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని తెలిపినారు

# జలసిరి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.**




**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) జూలై 25, 2026**

జలసిరి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో శనివారం సాయంత్రం జలసిరి కార్యక్రమం, విబిజి రామ్ జి పనులు, గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట, కానీ నినాదంతో భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు ప్రారంభించామని అన్నారు. ప్రతి రైతు తమ పొలాలలో ఫామ్ పాండ్ నిర్మించుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలన్నారు. రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. విబిజి రామ్ జి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులలో దేశంలోనే ముందువరుసలో ఉన్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేద కూలీలందరికీ పని దినాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఈఈ ఆర్డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్‌లో బాల కార్మికుడు

**యజమానిపై కేసు నమోదు**

**- ఆపరేషన్ ముస్కాన్--12 తనిఖీల్లో 14 ఏళ్ల బాలుడి రక్షణ**

**- మల్లాపూర్‌లో చట్టవిరుద్ధంగా పనిలో పెట్టిన యజమానిపై పోలీసుల చర్య**

**ఉప్పల్, జూలై 25 (మీడియా టుడే ప్రతినిధి)**

: “ఆపరేషన్ ముస్కాన్--12” లో భాగంగా నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో మల్లాపూర్‌లోని ఓ చికెన్ సెంటర్‌లో పనిచేస్తున్న 14 ఏళ్ల బాలుడిని అధికారులు రక్షించారు. బాల కార్మికుడిని పనిలో నియమించిన యజమానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ డివిజన్ బృందంతో కలిసి కమ్యూనిటీ సామాజిక కార్యకర్త నిట్టా పద్మ శనివారం ఉదయం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో “ఆపరేషన్ ముస్కాన్--12” కింద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ న్యూ నరసింహ నగర్‌లోని రామ్ రెడ్డి చికెన్ సెంటర్లో సర్ఫరాజ్ (14) అనే బాలుడు సహాయకుడిగా పనిచేస్తున్నట్లు గుర్తించారు.

**బాలుడి వివరాలు వెలుగులోకి**

విచారణలో సర్ఫరాజ్ జార్ఖండ్ రాష్ట్రానికి చెందినవాడని, చికెన్ సెంటర్‌లో సహాయకుడిగా పనిచేస్తున్నట్లు తెలిపాడు. అనంతర విచారణలో బాలుడిని పనిలో నియమించిన వ్యక్తి జరిపోతుల కిషోర్‌గా పోలీసులు గుర్తించారు.

**కేసు నమోదు.. దర్యాప్తు కొనసాగింపు**

బాల కార్మికులను ఉపాధిలో నియమించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ నిట్టా పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాచారం పోలీసులు యజమానిపై కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తును వై. ఫ్రాన్సిస్ చేపట్టారు.

# కవి పండిత బాలకుడు

తెలుగులో రాసేవాళ్ళతో, చదివే వాళ్ళతో సంభాషణ కోసం ఉవ్విళ్ళూరేవారు వేలూరి వెంకటేశ్వరరావు గారు. అలా కవులు కూచుని హస్కు కొట్టుకోడాన్ని ఆయన అనేవారు. 1992లో ఒక వేసంగి. అట్లాంటాలోన.. తెలుగులో రాసేవాళ్ళతో, చదివేవాళ్ళతో సంభాషణ కోసం ఉవ్విళ్ళూరేవారు వేలూరి వెంకటేశ్వరరావు గారు. అలా కవులు కూచుని హస్కు కొట్టుకోడాన్ని ఆయన ్వ-వ అనేవారు. 1992లో ఒక వేసంగి. అట్లాంటాలోన పెమ్మరాజు వేణు గోపాలరావుగారు ఇంట్లో ఒక్కళ్ళే ఉన్నారు. నన్ను "ఏంవండీ రండి... వేలూర్ని కేకేస్తాను! రండి!!" అని పిలిచేరు. వాళ్ళిద్దరూ అలా కేకేస్తే నేను లొట్టలేసుకుంటూ చాల దూరం డ్రైవ్ చేసుకుని వెళ్ళేను. కెరొలీనా, జార్జియా పీచ్ పళ్ళ దుకాణాలు, +ఘంశీశ్రీఅవ 1వి అనే హోర్డింగ్‌లు దాటుకుంటూ. వేణుగోపాలరావు గారింట్లో పెరడు, నడవాలు బొమ్మరిళ్ళలా కళాత్మకంగా తీర్చిదిద్దుకున్నారు. ఆయన అప్పట్లో కవులందరివీ ఒక్కో కవిత తీసుకుని సంకలనంగా వేసేరు-- మచ్చు తునకలు అని కాబోలు. ఆ పుస్తకం బల్ల మీద పెట్టుకుని వేలూరి గారు భోజనాల బల్ల మీద సిద్ధంగా కూర్చున్నారు. ఆయన సైన్సదీ చాల చదువుకున్నారు, కాని ఆయనకి నిజంగా ఇష్టమైన శాస్త్రం సామాన్య శాస్త్రం కాదు, సాహిత్య శాస్త్రం. అరవైలనాటి ఆంధ్ర యూనివర్శిటీ, అబ్బూరి, తిలక్, శ్రీశ్రీ ఇవన్నీ ఆపకుండా మాట్లాడుతూనే ఉన్నారు. ఆ రోజు భోంచేస్తూ "అన్నం తినేటప్పుడు ఏ సమయంలో 'ఇంక చాలు!' అనుకుని లేవాలో అది... అది చాల కష్టం!" అని చెప్పేరు. ఆయనకి నిజంగా ఇష్టమైన భోజనం, 'ఇంక చాలు!' అని ఎలా ఎప్పుడనుకోవాలో తెలీకుండా భోంచేసే విందు సాహిత్యం. అంటే కాయితాల మీద పేజీల్లో, ఒకర్నొకరు కేకేసుకునీ, ్వ-వలలోనూ ఆబగా జుర్రుకునేది. అప్పటికింకా ఇంటర్నెట్, వెబ్ అని ఏంవీ లేవు. ఇంట్లో వేణుగోపాలరావుగారు ఒక్కరే ఉన్నారు. చెస్ లాంటి ఆటలు ఆడేవాళ్ళు, పేకాడేవాళ్ళు, చిన్నపిల్లలూ ఇంటికెవరొచ్చినా "రా! ఒకెత్తు వేద్దాం?!" అని సతాయిస్తారు కదా. వేలూరి వ్యవహారం అంతా అలాగే ఉండేది "రండి! కవిత్వం గురించీ, రైటర్స్ గురించీ మాట్లాడుకుందాం!" అని కవ్విస్తున్నట్టు, కాలు దువ్వుతున్నట్టూ. కవి తిలక్ గురించి చాలా చెప్పేరు. తిలక్ అంటే పారవశ్యంలా ఉండేది నాకు. అవన్నీ అడిగడిగి, నోరెళ్ళబెట్టుకుని విన్నాను. ఆయన ఎవర్నీ ఊరకే ఉండనిచ్చేవారు కాదు. సంభాషణ ఏ మాత్రం ఆగినా "ఊఁ ఇంకేంటండీ చెప్పండి..?" అని చర్చని ఎగసనదోసేవారు. అది వివాదం అయితే ఆయనకి మరింత ప్రీతి. పేరుమోసినవాళ్ళు, రకరకాల బులుపులు, ప్రలోభాలున్న మనుషుల్ని గురించి నిక్కచ్చిగా ఎత్తిపొడుస్తూ నవ్వించేవారు. అలాగే ఆయన గౌరవించే మనుషులు, వాళ్ళ వ్యాసంగాల గురించి విశేషంగా పొగుడుతూ చెప్పేవారు. సంభాషణ అంటే వాదం, ప్రతివాదమున్నూ. అటుంచి ఆయన ఒక బాణం వేస్తే, ఇట్నుంచి మనం ఒక ప్రతిబాణం వెయ్యాలి. చర్చ ఇలా "రగడ రగడ రగడం! కానీరా జగడ జగడ జగడం!!" లాగ రంజుగా రాజుకోవాలి. కాఫీలవీ రప్పిస్తూ, పదిమందిమీ నవ్వు మొహాలు పెట్టుకుని వింటూ, అంటూ తింటూ వినోదిస్తూ, సాహితీ ప్రపంచపు మనుషులు, పుస్తకాల నిజాల నిగ్గుతేల్చటం ఇది ఆయనకి ప్రియమైన విందు భోజనం. సైంటిస్ట్, మార్క్సిస్ట్, ఎన్నారై సాహితీ దిగ్గజం ఇలాంటి గుర్తింపులు ఎన్నున్నా ఆయన మౌలికంగా ఇలా అమర్త్య సేన్ గారు చెప్పినలాంటి ఫక్తు రసవాది, ఇంకా ప్రతివాది భయంకరుడు – **Argumentative Indian.** ఆ తరవాత 1998లోనేమో, టెక్సస్ లోనో ఎక్కడో తెలుగు సభల్లో ఆయనతో, నారాయణరావు గారితో కలిసి నడుస్తూ భోజనాల కోసం వెతుక్కున్నామని గుర్తొస్తోంది. ఆయనలో సాహిత్య కాంక్ష ఇంత ప్రబలంగా ఎందుకు వేళ్ళూనుకుందో అర్థం చేసుకోవాలంటే ఆయనకు చిన్నతాతగారైన వేలూరి శివరామ శాస్త్రి గారి చరిత్రని, ఆయన కుటుంబ నేపథ్యాన్నీ చదువుకుంటే బోధపడుతుందేమో. శివరామ శాస్త్రి గారు గొప్ప కవి, మహా పండితుడు. కవులకీ కవులకీ వాగ్యుద్ధాలు జరిగే సత్తెకాలపు రోజుల్లో ఆయన తమ గురువులు తిరుపతి వేంకట కవుల తరపున ఎగస్పార్టీ (కొప్పరపు) కవుల మీద 'బస్తీ మే సవాల్!' లాంటి కవిత్వ బాణాలు ప్రయోగించి రంగ ప్రవేశం చేసేరనీ, విస్తృతంగా శతావధానాలు చేసేరనీ చరిత్ర. వస్తుతః సాధువు, పరమ కారుణ్య మూర్తి అయిన శివరామశాస్త్రి గారినే రెచ్చగొట్టగలిగిన ఇలాంటి రసకందాయమైన సాహిత్య వాతావరణం, కుటుంబ నేపథ్యాల ప్రభావం ఒకవైపు, ఈ పాత వాగ్వైభవాల వాసనల్ని, పద్ధతుల్నీ చాదస్తమని గ్రహించుకుని, తమ సాంస్కృతిక వారసత్వం సమస్తాన్నీ 'బ్రాహ్మినిజం' అని తిరస్కరించి, అవమానిస్తూ వచ్చిన కొత్త కాలపు శాస్త్రీయ దృక్పథం, సామ్యవాదం, ఆధునిక విద్యల ప్రభావం ఇంకొకవైపు వేంకటేశ్వర రావు గారిని చెరొకవైపూ లాగుతూ ప్రభావితం చేసి ఉంటాయి. ఈ పెనుగులాటలో మార్క్స్ గెలిచాడు. వ్యక్తిత్వం అంటే మనం పెరిగి పెద్దయ్యేక కావల్సినవి నాలుగూ ఎంచుకొని బాహ్యంగా ప్రకటించుకోగలిగినది మాత్రమే కాదు. బాల్యం నుండి మనకంటూ ఏ వ్యక్తిత్వమూ ఇంకా ఏర్పడని రోజుల్లో మన అనుభవాలు, విన్నవి చూసినవీ అనుభవించినవీ ఇవన్నీ మన వ్యక్తిత్వాల్ని, ప్రవర్తననూ విశేషంగా, తప్పనిసరిగా ప్రభావితం చేస్తాయి. కృష్ణ కర్ణామృతం లోని శ్లోకం ఒకటి. యశోద చిన్ని కృష్ణుణ్ణి జోకొడుతూ రామకథ చెప్తుంది: "రామో నామ బభూవ, హుం, తదబలా సీతేతి, హుం" అని మొదలౌతుంది. ఆ కథ వింటూ ఊ కొడుతూ నిద్రపోతున్న వాడల్లా కృష్ణుడు-- సీతాపహరణం, రావణుడి ప్రసక్తి వచ్చే సరికి ఉలిక్కిపడి దిగ్గున లేచి 'లక్ష్మణా! నా విల్లెక్కడ? ఏదీ, ఏదీ తే?!' అని లేస్తాడు. లీలాశుకుడు నాలుగే పాదాల్లో ఇంత కథనూ చిత్రించిన పద్ధతి చాల మనోహరంగా ఉంటుంది. ఈ శ్లోకమంటే వేలూరి చెవి కోసుకునేవారు, ఇష్టంగా వర్ణించేవారు. 2010లో అనుకుంటాను. అట్లాంటాలో వాళ్ళింటికెళ్ళేను. ఏమీ మాట్లాడలేననీ పాట పాడతానని అనంటే సరే పాడండి అన్నారు. ప్రయాగ రంగదాసు కృతి రామ రామయనరాదా అనుండి, అది పాడేను. నవ్వుకుని ఉంటారు, 'ఇలా దేవుడి పాటలా పాడుకుంటున్నాడు!' అని. నాతో ఏమీ అనలేదు. తను పెంచుకుంటున్న మిరప మొక్కల్ని చూపించేరు. ఆయన, శాంతి గారు నేను వెళ్తుంటే మళ్ళీ రావాలి నాల్రోజులుండాలి అని పదే పదే చెప్పేరు.

# అంజన్న..భజన మందిర నిర్మాణం ఎప్పుడో..!!!

## - రెండేళ్లుగా పనుల్లో నిర్లక్ష్యం -పాలకుల చిత్తశుద్ధి కరువు


రెండేళ్లుగా పిల్లర్లకే పరిమితమైన నిర్మాణం ....

**రాయికల్-మీడియా టుడే-జూలై 25:** రాష్టంలో ఉన్న దేవాలయాలలో భజన మందిరాలు నిర్మించిడానికి తిరుమల తిరుపతి దేవాలయం నుంచి ఒకొక్క దేవాలయానికి రూ.10 లక్షల చొప్పున మంజురు అయినాయి. అందులో భాగంగా రాయికల్ పట్టణంలోని నాగారం వాడలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో భజన మందిరం నిర్మించడానికి రూ. 10 లక్షలు మంజూరు అయినాయి. నిధులు మంజూరై రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యం వల్ల భజన మందిరం నిర్మాణం పూర్తి కాలేదు. భజన మందిరం లేక భజన మండలి సభ్యులు దేవాలయం ఆవరణలోనే భజన చేస్తున్నారు. ఈ విషయంపై ఆలయ ఈఓ విక్రమ్ ను వివరణ కోరగా పాత కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని తొందరలోనే వేరే కాంట్రాక్టర్ కు పనులు అప్పగిస్తామని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి




**రాయికల్-మీడియా టుడే-జూలై 25:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి మండల అధ్యక్షులు ఆకుల మహేష్ అన్నారు. రాయికల్ పట్టణంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రంగం, కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై, మండలంలోని పలు రోడ్డు మరమ్మత్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకొనేవిధంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, జిల్లా కార్యదర్శులు ఏనుగు ముత్యం రెడ్డి, సురతాని భాగ్య, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నవేని వేణు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వట్టిమల్ల శ్రీనివాస్, ఏనుగు రవీందర్ రెడ్డి, సర్పంచులు వాకిటి గంగారెడ్డి, శ్రీరామ్ గౌడ్, బూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసలు ఊహించామా ఇంతమంది పాఠకులను !

2022 వరకూ తెలుగు సాహిత్య స్థితిగతులు బయట ప్రపంచం దృష్టిలో పెద్ద చడీచప్పుడు లేకుండా ఉండేవి. ఉన్న కొద్దిమంది రచయితలో వారిలో వారు సాహిత్యాన్ని గురించి, రచనలను గురించి చర్చించుకుంటూ ఉండేవారు. ఒకరు రాసింది ఇంకొకరు చదవరనీ, సాహిత్యం పట్ల యువతలో ఆసక్తి సన్నగిల్లిపోతోందనీ రకరకాలుగా మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ పరిస్థితిని మార్చడానికి తోచిన పద్ధతిలో కొంతమంది సాహిత్యవేత్తలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రయత్నాలు చేస్తూండేవి. నవలల పోటీలు నిర్వహించడం, ఉత్తమ కథలను ఎంపిక చేసి సంచికలు తీసుకురావడం వగైరా ప్రయత్నాలు అందులో భాగంగా ఉండేవి.

కానీ, ఇవేమీ ఆ కాస్త సాహిత్యలోకాన్నీ దాటుకుని పుస్తకాలు ముట్టుకోని జనాలపై ప్రభావం చూపించేవి కాదు. ఎవరైనా పుస్తకాలు చదవడానికి ఆసక్తి చూపించినా ఇళ్ళలో పెద్దవాళ్ళ నుంచి కాలేజీ లెక్చరర్ల వరకూ ప్రతీవారూ ఇంగ్లీష్ పుస్తకాలు చదవమని ప్రోత్సహించేవారు. ఇంగ్లీష్ పుస్తకాలు చదివితే కనీసం ఇంగ్లీష్ అయినా నేర్చుకోవచ్చు అని ఉచిత సలహాలు వచ్చేవి. ఇక క్రమేపీ డిజిటల్ కంటెంట్, అందులోనూ రీల్స్, షార్ట్స్ వంటివి ప్రాచుర్యం చెందుతూ ఉండడంతో అసలంటూ పుస్తకాలకే చోటు తగ్గిపోతున్న ప్రపంచంలో తెలుగు పుస్తకాలకు కాలం చెల్లిపోయినట్టే అందరూ భావించారు. మొత్తంగా, ఒక పుస్తకం 2000 నుంచి 4000 వేల కాపీలు విడుదలైన కొద్ది సంవత్సరాల్లో అమ్మగలిగితే అప్పట్లో గొప్ప విజయం సాధించినట్టే. బహుశా, కొద్ది మినహాయింపులు తప్ప పలు భారతీయ భాషల సాహిత్యవేత్తలు, పాఠకులు ఈ పరిస్థితిని రిలేట్ చేసుకోగలరు అనుకుంటాను. అయితే, 2024-25 సంవత్సరాల్లో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2023 వరకూ తెలుగులో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల కేటగిరీలో కొన్ని వేల కాపీలు అమ్ముడైన పుస్తకాలూ, ఆంగ్ల బెస్ట్ సెల్లర్ల తాలూకు అనువాదాలూ, కొన్ని దశాబ్దాల క్రితం నాటి క్లాసిక్స్ వంటివి ఉండడం పరిపాటి కాగా ఈ స్థితి 2024 నాటికి మారిపోయింది. ఐర్లాండ్‌లో స్థిరపడ్డ ఎన్నారై రవి మంత్రి రాసిన ఒక కొత్త ప్రేమకథాత్మక నవల-'అమ్మడైరీలో కొన్ని పేజీలు' 2024 సంవత్సరంలోనే కొన్ని నెలల వ్యవధిలో వేగం పుంజుకుని లక్ష కాపీలు అమ్ముడై సంచలనం సృష్టించింది. ఈ నవల ఇదే వేగాన్ని 2025లోనూ కొనసాగిస్తూ లక్షా డెబ్భై అయిదువేల కాపీలు అమ్ముడైంది. పైగా పుస్తకాలు పట్టుకోరన్న అభిప్రాయం ఉన్న యువతలోకి ఈ నవల చొచ్చుకుపోవడం చాలామంది సాహిత్యపరులకు ఆశ్చర్యకరంగా తోచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ నవల చదువుతున్నట్టు వీడియోలు చేయటం, చదివి రివ్యూలు పోస్ట్ చేయడం ఒక ట్రెండ్‌గా మారింది.

# కార్మికులకు ఉరితాళ్లు...

నరేంద్ర మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలు లేని సమయాన కనీసం కార్మిక సంఘాలతో ఏ మాత్రం చర్చ లేకుండానే 2020లో అప్రజాస్వామికంగా ఆమోదించింది. ప్రతిపక్షాల తోపాటు దేశంలోని అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ఇప్పటికే ఐదుసార్లు జరిగిన సార్వత్రిక సమ్మెల్లో పాల్గొని 50 కోట్ల మంది కార్మికులు నిరసన వ్యక్తం చేసినా ఎంతమాత్రం పట్టించుకోకుండా మోదీ సర్కార్ లేబర్ కోడ్‌లను ఆమోదించుకున్నది. 2026 ఏప్రిల్ ఒకటి నుంచి ఈ కోడ్‌లను అమల్లోకి తీసుకవస్తామని కేంద్రం 2025 నవంబర్ 26న ప్రకటించింది. దీనిని అత్యంత దుర్మార్గమైనదని కార్మిక సంఘాలు అభివర్ణిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ఆధీనంలో ఉన్న కార్మిక శాఖలో నాలుగు లేబర్ కోడ్‌లపై రాష్ట్ర అసెంబ్లీల అభిప్రాయాలను తీసుకోకుండానే ఏకపక్షంగా అమలు చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం కార్మిక వర్గం మెడకు ఉరితాళ్లు బిగించడమే అవుతున్నది. నిజానికి 29 కార్మిక చట్టాల్లో కార్మిక నష్టపరిహార చట్టం 1923, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ చట్టం 1926, స్టాండింగ్ ఆర్డర్ల చట్టం 1946, వేతనాల చెల్లింపు చట్టం 1936 మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం కాలంలోనివి. ఈ నాలుగు చట్టాలు తప్ప మిగిలిన 25 కార్మిక చట్టాలు 1947 తర్వాత రూపొందించినవే. అయితే, బ్రిటిష్ కాలపు నాటి వలస చట్టాలను మారుస్తున్నట్టు మోదీ ప్రభుత్వం చెప్పే మాటలు కార్మికులను మోసం చేసేందుకు చెప్పే అబద్ధాలు మాత్రమే. ప్రజాస్వామ్యబద్ధమైన స్ఫూర్తికి భిన్నంగా మోదీడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తీసుకరావడం, వాటి అమలుకు పూనుకోవడం కార్పొరేట్ ప్రయోజనాల కోసం 50 కోట్ల మంది కార్మికులకు ద్రోహం తలపెట్టే వైఖరి తప్ప మరొకటి కాదు. అయితే, నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఎంతో ప్రయోజనకరమని కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంటున్నది. కార్మికుల సంఘంలో ఉంటే వారిని యాజమాన్యాలు అదిలించి, బెదిరించి కార్మిక సంఘాలనే తమ నియంత్రణలోకి తీసుకురావడానికి తోడ్పడే విధంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. పర్మినెంట్ కార్మికులు లేకుండా పని గ్యారెంటీ లేకుండా చేసేందుకు కోడ్ చాప్టర్ 1 సెక్షన్ 2(0) ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ చట్టబద్ధం చేస్తుంది. అంటే ముందస్తు నోటీసు, నోటీస్ పే ఏమీ లేకుండానే తొలగించటం, పనిలో, గనిలో కార్ఖానాల్లో, పర్మినెంట్ కార్మికులను, సంఘాలను లేకుండా చేయటమే దీని ఉద్దేశం. ప్రస్తుత కార్మిక చట్టాల ప్రకారం 10 అధ్యాయం ప్రకారం 99 మంది కార్మికులు పనిచేసే సంస్థను మూసివేయాలంటే యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ 300 మంది కార్మికులు ఉన్న సంస్థలను మూసివేయడానికి ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని లేబర్ కోడ్‌లలో పేర్కొంటున్నది. అంటే యాజమాన్యాలు తమ ఇష్టారాజ్యంగా సంస్థలను లే ఆఫ్ చేయడం, రీట్రెంచ్ చేయడం, మూసివేయటం చేయవచ్చని ప్రభుత్వం హామీ ఇస్తున్నది. ఇందు వల్ల 74 శాతం మంది కార్మికులకు ప్రమాదం జరుగనున్నది. పారిశ్రామిక వివాదాల చట్టం సెక్షన్ 22 ప్రకారం పబ్లిక్ యుటిలిటీ సర్వీస్‌లో 14 రోజుల ముందు సమ్మె నోటీస్ ఇవ్వవచ్చు. సెక్షన్ 23 ప్రకారం ఇతర సంస్థల్లో 14 రోజుల ముందు సమ్మె నోటీసు ఇవ్వవచ్చు. కొన్ని సంస్థల్లో సమ్మె నోటీసు ముందస్తుగా ఇచ్చి సమ్మెలకు వెళ్తారు. యాజమాన్యం సమస్యలు పరిష్కరించకుండా మొండికేసిన సందర్భంలోనే అనివార్యంగా కార్మికులు పోరాటానికి వెళ్లటం సహజ హక్కుగా ఉన్నది. లేబర్ కోడ్‌లో సెక్షన్ 62(1) (ఖ)ప్రకారం సమ్మెకు, నోటీసుకు 60 రోజుల వరకు సమ్మె చేయకూడదని, కన్సిలేషన్ ముగిసిన ఏడు రోజుల్లోపు సమ్మె చేయకూడదని పేర్కొంటున్నది. సమ్మెకు ప్రోత్సహించినా, ఆర్థికంగా సహకరించినా కార్మికులను, కార్మిక నాయకులను బీఎన్ఎస్ చట్టం సెక్షన్ 11 ప్రకారం ఆర్గనైజ్డ్ క్రైమ్‌గా పరిగణించి నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపించి శిక్షలు వేయించటం, భారీ జరిమానాలు విధించడం చేసుకోవచ్చని లేబర్ కోడ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది. కచ్చితంగా ఇది దేశంలో ఉన్న సంఘటిత రంగ కార్మికులకు ఉరితాడు బిగించడం మాత్రమే. మోదీ ప్రభుత్వం దేశాన్ని వెనుకకు నడిపించే విధంగా, మనుధర్మ కాలం నాటికి మళ్లించే విధంగా నేడు 8 గంటల పని దినాన్ని రద్దు చేసి 12 నుంచి 15 గంటలు పనిచేయించాలని లేబర్ కోడ్‌లు పేర్కొంటున్నాయి. కంపెనీల 8.83% నుంచి 20% వరకు బోనస్ చెల్లించే అవకాశం ప్రస్తుత చట్టంలో ఉన్నది. కోడ్‌లో బోనస్ చెల్లించాల్సిన అవసరం లేదు. కంపెనీల బ్యాలెన్స్ షీట్‌ను కార్మిక సంఘాలకు కార్మికులకు చూపించాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నది. వేతనాల చెల్లింపు మోసాలకు పాల్పడిన యజమానులపై 10 రెట్లు పెనాల్టీ విధించి కార్మికులకు మేలు చేసే అవకాశం చట్టపరంగా ఉన్నది. కోడ్‌లో దానిని తొలగించారు. అంతే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు వేతనాల చెల్లింపును కాంట్రాక్టర్ విస్మరిస్తే దానికి ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా యాజమాన్యాలదే బాధ్యత అని చట్టంలో ఉన్నది. లేబర్ కోడ్‌లు దానిని రద్దు చేసి కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి వదిలివేయటం దుర్మార్గం. కార్మికులకు ఏ ఒక్క ప్రయోజనం కల్పించే అవకాశం నాలుగు లేబర్ కోడ్‌లలో లేదు. కార్మికులను కార్పొరేట్ సంస్థలు, యాజమాన్యాలకు కట్టుబానిసలుగా మార్చే ఉద్దేశంతోనే ఈ లేబర్ కోడ్‌లను మోదీడీ ప్రభుత్వం తీసుకువచ్చింది.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103